కడ *sub.* కడ|కడలు. An end: that is, the end of a street, or the end of any thing else. కడపట Item. ఆవీధి కడను వున్నాడు He lives at *the end* of that street. తోట కడ The *end* of the garden. చెట్టు కడ The *end* of the tree: that is, the top of the tree. కడసారి Item.

కడగడం *v. a.* కడుగుతూ|కడిగి. To wash; to rinse. ఆగిన్నె కడుగు *Wash* that cup.

కడమ *sub.* కడమ. (No plural.) A remainder; a residue. యీ రూపాయిలు యిస్తే కడమ యెన్ని రూపాయిలు బాకీవుంటున్నవి? If these rupees be given, how many rupees will be the residue? కడమవాండ్లు యెక్కడవున్నారు? Where are the *remaining* people? కడమసంగతులు మరిఒకఅప్పుడు చెప్పుతాను The *remaining* circumstances I shall explain to you at another time.

/ కడియం *sub.* కడియపు|కడియములు. A bracelet; a hand ring.

కడుపు *sub.* కడుపు|కడుపులు. The belly. కడుపుతోవుండడం To be *pregnant*. కడుపునొప్పి The belly-ache or stomach-ache. పొత్తి కడుపు The bottom of the *belly* or the *abdomen*.

కణత *sub.* కణత|కణతలు. The temple. కణతనొప్పి A pain in the *temples*.

కణుజు *sub.* కణుజు|కణుజులు. An elk; a deer; an antelope.

కణుపు *sub.* కణుపు|కణుపులు. A joint. వేలి కణుపులు Finger *joints*.

వెదురుకణుపులు Bamboo *joints.*

కతకడం *v. a.* కతుకుతూ।కతికి. To lap. కుక్క పాలు కతుకుతూవున్నది The dog is *lapping* up the milk.

కర్త *sub.* కర్త।కర్తలు. An heir. అతనిసొమ్ముకు యెవరూ కర్తలు లేరు There are no *heirs* to that man's property. అంతకూ కర్త దేవుడు God is the *heir* to every thing: that is, all things revert to God. గ్రంథకర్త An *author.* న్యాయకర్త or ధర్మకర్త A *dipenser* or *lord* of justice or security; a responsible person. కర్తగా వుండడం To be *responsible.*

కత్తి *sub.* కత్తి।కత్తులు. A knife or sword. కత్తితో కొయ్యడం To cut with a *knife.* కత్తితో నరకడం To cut with a *sword.* కత్తివర A *scabbard* or *sheath.* బాణాకత్తి A large *double-edged sword*, wielded with both hands.

కత్తెర *sub.* కత్తెర।కత్తెరలు. Scissors. *Scissors* for both singular & plural. కత్తెరతో కత్తిరించడం To cut with *scissors.*

కదపడం *v. a.* కదుపుతూ।కదిపి. To shake. vide కదల్చడం.

కదపా *sub.* కదపా।కదపాలు. A term used in revenue signifying a *counter-agreement.*

కదలడం *v. n.* కదులుతూ।కదిలి. To shake; to be agitated. ఒంటెపిట్ట మీద సవారీవెళ్లితే వొళ్లు కదులుతుంది The body is agitated with riding on a camel.

కదల్చడం *v. a.* కదులుస్తూ।కదిలించి. To shake; to move any thing from side to side. గాలికొట్టి ఓడను చాలా కదులుస్తూ వున్నది The violence of the wind *gives* the ship a considerable *motion.* భూచలనంయింటిని కదులిస్తూవున్నది The earthquake *shakes* the house.—It is applied in every sense. కదిలించడం Item.

కదురు *sub.* కదురు।కదుళ్లు. An *awl* or *pricker* or *punch* to bore holes with. నూలు వడికెడు కదురు.

కదుపు *sub.* కదుపు।కదుపులు. a herd or flock. vide మంద.

కథ *sub.* కథ।కథలు. A story; an episode. కథచెప్పడం To tell or relate a *story.*

కన్న *adv.* Than. అతను అక్కడికి వెళ్లడం కన్న నేను వెళ్లితే మంచిది It is better for me to go there *than* for him. vide కంటె. N. B. This adverb is used for the comparative degree.

కనడం *v. a.* కంటూ।కని. To perceive; to observe; figuratively it means to bring forth, as applied to the human and canine species. ఆదొంగలు యెక్కడికిపోయినారో ఆజాడకన్నావా? Have you *observed* any traces, to discover where those thieves have gone? ఆచిన్నది ముగ్గురు పిల్లలను కన్నది That young woman has *brought forth* three children. ఆకుక్క పదిపిల్లలను కన్నది That bitch *has produced* a litter of ten pups. కల కనడం To *dream*. కన్నతల్లి. An *own mother*.

కన్యపడుచు *sub.* కన్యపడుచు।కన్యపడుచులు. A young girl.

కన్నం *sub.* కన్నపు।కన్నములు. A hole. యెలుకలుచేసిన కన్నాలు Rat holes. దొంగలుచేసిన కన్నాలు *Holes* made by thieves. These are made in the walls of houses, the Indians sleeping uncommonly sound are seldom alarmed, and this practice of thieves making holes to get through, in order to steal, is therefore frequent in India, the walls being commonly of mud.

కనపరచడం *v. a.* కనపరుస్తూ।కనపరచి. To show; to make another observe. చూపడం.

కనికరం *sub.* కనికరపు।కనికరములు. Pity; compassion. అతనికి నాయందు కొంచమైనా కనికరం లేదు He has not the smallest *compassion* for me. కనికర పడడం To be *compassionate*; to have *pity*. కనికరంకల *Pitiful*. కనికరంలేని *Pitiless*. నా శ్రమచూచి చాలా కనికర పడుతూ వున్నాడు Seeing my difficulties, he showed me great *compassion*. దయ.

కనిపించడం *v. a.* కనిపిస్తూ।కనిపించి. To seem; to appear. నాకు అలాగు కనిపించినది It *seemed* so to me.

కనిపెట్టడం *v. a.* కనిపెట్టుతూ।కనిపెట్టి. To watch over; to take care of; to expect; to look for. యీబంట్రోతు యింట్లోవస్తువులు

కనిపెట్టివున్నాడు This peon is *watching over* the things in the house. ఆతను యీవేళ వస్తాడని కనిపెట్టివున్నాను I am *expecting* him to-day. N. B. Simply to watch, or to wake is a verb neuter.

కన్నీరు **sub.** కన్నీరు|కన్నీళ్లు. A tear. కన్నీళ్లు విడవడం To cry. కన్నీళ్లు విడుస్తూవున్నాడు He is *crying*. N. B. This is a contraction of కన్ను and నీరు.

కన్ను **sub.** కంటి|కండ్లు. The eye. కన్ను వెయ్యడం To *cast* the *eye* at a person or thing. వాలరు or వల కన్ను The *mesh* of a net. కంటి సౌజ్ఞ A blink or wink of the *eye*. కండ్లకలక Sore *eyes*. కంటి కొలికి The corner of the *eye*. కంటి బొమ్మ The *eye* brow. కంటి గుడ్డు The *eye* ball. కంటి రెప్ప The *eye* lid. కంటి పాప The pupil of the *eye*. కంటిరెప్ప వెంట్రుక The *eye* lash.

కనుక్కోవడం *v. a.* కనుక్కొంటూ|కనుక్కొని. To discover; to detect. వాడిదొంగతనమును కనుక్కొన్నాను I have *detected* his tricks. N. B. It is also used for the verb, to *bring forth*. కుమారుణ్ని కనుక్కొన్నది She has *brought forth* a son.

కనుమ **sub.** కనుమ|కనుమలు. A gap; a pass (through hills). చెరువులో నీళ్లు యెక్కువఅయినందుచాత రెండుమూడుదిక్కుల కనుమలు పడ్డవి The water having increased in the tank, has formed *gaps* in two or three places. ఫితూరీకోర్లు ఆకొండకనుమలోనుంచి వచ్చినారు The plunderers came through the *pass* in those hills. కనమ Item. కొండలసందు

కంకడం *v. a.* కంకుతూ|కంకి. To scold; to abuse. పెళ్లాము తన మొగుణ్ని కంకినది The wife scolded her husband.

కంకర **sub.** కంకర|కంకరలు. Gravel. యిది కంకరభూమి This is a gravelly soil.

కంకణం **sub.** కంకణపు|కంకణములు. A woman's hand-ring.

కంకి **sub.** కంకి|కంకులు. An ear or head of corn. జొన్నకంకి *Jowari* or *millet* ear. వెన్ను.

కంచె **sub.** కంచె|కంచెలు. A hedge. This word ought properly to

be written కంచె. కంచియ.

కంచం *sub.* కంచపు|కంచాలు. These are small flat plates turned up at the rim, either of brass or any richer metal, out of which the Indians eat their victuals.

కంచరి *sub.* కంచరి|కంచరులు. A brass-smith. vide కంసాలి.

కంచు *sub.* కంచు|కంచులు. The name of a mixed metal, probably what we term tutenag.

కంట్లం *sub.* కంట్లపు|కంట్లాలు. The name of the bags in which the Indians carry articles for a journey on bullocks.

కంటె *adv.* The comparative adverb *than.* ఆతోటకంటె యీతోట మంచిది *Than* that, this is a good garden: that is, this is a better garden *than* that. There is no other word for expressing the Comparative Degree in Telugu excepting కంటె and కన్న.

కంటె *sub.* కంటె|కంటెలు. The name of a neck ornament worn by women and also by young boys. కంటియ.

కంఠం *sub.* కంఠపు|కంఠములు. The throat. కుత్తుక. కంఠపాఠం చెయ్యడం To get by heart.

కండ *sub.* కండ|కండలు. A piece or part. కండ పెరుగుట To grow fleshy. vide ఖండం.

కండువా *sub.* కండువా|కండువాలు. The *upper cloth* which the Indians wear, loosely over them and sometimes tie round them.

కండె *sub.* కండె|కండెలు. Head or ear as applied to crops. మొక్కజొన్న కండె Head of maize. vide కంకి. నూలుకండె Ball of thread.

కంత *sub.* కంత|కంతలు. A hole. vide బొక్క.

కంతి *sub.* కంతి|కంతులు. The name of the wens which come in different parts of the face and body and sometimes grow to a very large size. గడ్డవలె బుట్టినట్టి వ్యాధి.

కందకం *sub.* కందకపు|కందకములు. A ditch. కోటకందకం The ditch

of a fort. అగడ్త. తోటకందకం A garden ditch.

కందడం *v. n.* కందుతూ।కంది. To be scorched, vide కములడం.

కందిరీగ *sub.* కందిరీగ।కందిరీగలు. A wasp-bee; a hornet.

కంప్లెయింటు *sub.* కంప్లెయింటు।కంప్లెయింట్లు. *Complaint*: a term in pleading. మొర: ఫిర్యాదు.

కపటం *sub.* కపటపు।కపటములు. Mental concealment. నాయందు కపటము చేసినాడు He made use of *concealment* towards me.

కప్పడం *v. a.* కప్పుతూ।కప్పి. To cover; to overspread. ఆ బట్ట ఆసామానుమీద కప్పు *Cover* those things with that cloth. ఆ సవారీకి బురకాకప్పి వుంచినందున లోపల యెవరు వున్నారో నేను చూడలేదు That dooly or doolie is *covered up* with *boorka,* so I could not observe who was inside.

కప్పుతాళం *sub.* కప్పుతాళపు।కప్పుతాళములు. A padlock.

కప్పు *sub.* కప్పు।కప్పులు. A covering. It is also applied to the black stuff with which the Indian women rub their teeth: some men also use it. ఇంటికి కప్పువెయ్యడం To *cover in* a house. మంచంమీద కప్పేనిమిత్తం పలంగుపోషు వకటి తీసుకురా Bring a *palampore* to put as a *covering* upon the bed.

కప్పుకోవడం *v. a.* కప్పుకుంటూ।కప్పుకుని. To cover. బట్టకప్పుకుని వచ్చినాను I *threw* my cloth *over* me and am come.

కర్పూరం *sub.* కర్పూరపు (No plural.) Camphor. రసకర్పూరం Calomel. కర్పూరపు వంకాయ The name of a vegetable, bearing a red head when ripe, used in soups. It is commonly called the *love-apple*: సీమబుడ్డ బూసరకాయ: టొమటో.

కర్బూజాపండు *sub.* కర్బూజాపంటి।కర్బూజాపండ్లు. A melon.

కబూలియ్యతు *sub.* కబూలియ్యతు।కబూలియ్యతులు. A counter-agreement, commonly called a *kabooliat,* vide కదపా.

కమతం *sub.* కమతపు।కమతాలు. This term is given to the cultivation entrusted to the care of any person.

క్రమం *sub.* క్రమపు।క్రమములు or క్రమాలు. Order; regularity. అతను క్రమంబొప్పన నడుచుకున్నాడు He conducted himself with

regularity. వరుస: విధము.

క్రమంగా *adv.* Regularly; agreeable to order. మహాక్రమంగా నడుచుకున్నాడు He conducted himself very *regularly.*

కమ్మడం *v. a.* కమ్మినాను | కమ్ము. To cover. చేతితో కమ్మడం To cover with the hand. మాట కమ్మడం To conceal the speech.

కమ్మరి *sub.* కమ్మరి|కమ్మరులు. A black-smith. vide కంసాలి.

కమలడం *v. n.* కమలినాను|కమలి. To burn up; to scorch. ఎండను పువ్వులు కమిలినవి The flowers are *burnt up* by the sun.

కమలాపండు *sub.* కమలాపంటి|కమలాపండ్లు. A sweet orange, better known by the name of *hill orange.* vide నారింజపండు.

కమ్మి *sub.* కమ్మి|కమ్ములు. A bar. ఇనప కమ్మి An iron bar. గడప కమ్మి The *threshold.* ముక్కు కమ్మి or ముక్కుమ్మి A *nose-joy:* an ornament worn by women and fixed thro' the left side of the nose. It is a large ring, nearly two inches in diameter, of gold, set with small pearls or gems.

కంప *sub.* కంప|కంపలు. Dry bushes; thorn.

కంసాలి *sub.* కంసాలి|కంసాలులు. A gold or silver smith. This is the general name of a particular caste called కంసాలి కులం or జాతి. They consist of five distinct trades, viz. కంసాలి|కంచరి|కమ్మరి|వడ్రంగి|కాసె i.e. the *gold* or *silver smith*; the *brass-smith;* the *black-smith*; the *carpenter,* and the *stone-cutter,* who can intermarry and eat victuals at each other's houses.

కర *sub.* కర|కరలు. A spot; a stain; a mark; a hedge or an embankment. నెత్తురు కరలు *Spots* of blood. సిరా కరలు Ink *blots.* మంటి కరలు *Stains* of mud or dirt. ఆ తోటచుట్టూ కరవేసినారు They have put a *hedge* round that garden. ఆ చేనులోనుంచి నీళ్లుపోకుండా కరవేసినారు They have fixed an *embankment,* to prevent the water from running out of that field.

కర్ర *sub.* కర్ర|కర్రలు. Wood. పట్టుడు కర్ర or చేతికర్ర A walking stick, usually called *bettum.* పొయిలో కర్ర *Fire wood* or a

fire-stick.

✓ కరకసా **sub.** కరకసాలు|కరకసాలు. This is a term used when a reference is made to disputes regarding boundary. నా తాలూకాకు వారి తాలూకాకు కరకసా పడ్డది A *dispute* has arisen between him and me about our *boundaries*.

కరక్కాయ **sub.** కరక్కాయ|కరక్కాయలు. The gall-nut of which ink is made and which the Indians use in certain medicines. It is also used by painters in cloths to produce a yellow colour aided by certain chemical preparations.

కరగడం **v. a.** కరుగుతాను|కరిగి. To melt. వెండి కరగడం To *melt* silver. N. B. The same for all metals. Figuratively నీ మనస్సు యింకా కరిగినదికాదు Your heart has not yet *melted*. వెన్న లేక నెయ్యి కరగడం Butter or ghee to *melt*.

కర్మం **sub.** కర్మము|కర్మాలు. A lot; a destiny. నా కర్మంచాత అట్లా అయినది It has been my *lot*, that it should so fall out.

కరవడం **v. a.** కరుస్తాను|కరిచి. To bite. పెద్దపులి మనిషిని కరిచినది A tiger has torn a man. కుక్క మనిషిని కరిచినది A dog has *bit* a man. గడ్డి కరిచి వచ్చినాడు He came *biting* a straw. N. B. It is a practice of people confessing themselves guilty to come with a straw in their mouths, to throw themselves down and pray for mercy.

కరారు **sub.** కరారు|కరార్లు. Agreement; condition; settlement. కరారు చెయ్యడం To *settle*; to *agree*. కరారు నామా An *agreement* paper or *promissory* note. కరారు పడడం To be *agreed*. ఆలాగున యీపని చెయ్యడానకు కరారుపడ్డాడు He has agreed to do this business in that manner.

కర్రు **sub.** కర్రి|కర్రులు. A plough-share.

కరుడు **sub.** కరుటి|కరుళ్లు. A wave. సముద్రపు కరుళ్లు The *waves* of the sea. This term is also applied to what we call the *surf*. పెంటి కరుడు The female *surf*. పోతు కరుడు The male *surf*. The outward or larger is called male; and the inner or

smaller, the female.

కరుణ *sub.* కరుణ|కరుణలు. Favour. vide కటాక్షం.

కరువు *sub.* కరువు|కరువులు. Famine. కరువు పెట్టడం *Famine* to arise. కరువులో చాలామంది చచ్చినారు Many people died in the *famine.* కరువు రావడం *Famine* to happen.

కల *sub.* కల|కలలు. A dream. నిన్నరాత్రి కలలో నిన్ను చూచినాను I saw you last night in a *dream.*

కల్ల *sub.* కల్ల|కల్లలు. A falsity. యీ మాటలలో నిజం కల్లలు రెండూ తెలిసినది కావు I do not know whether these words be true or *false.* నాతోటి అన్ని కల్లమాటలు చెప్పినాడు Every word he spoke to me was *false.*

కలకటరు *sub.* కలకటరు|కలకటర్లు. *Collector*, i. e. of the revenue.

కలగడం *v. n.* కలుగుతూ|కలిగి. To possess; to be able or can; to have power. Figuratively నీళ్లు కలిగినవి The water *is muddy.* పిల్ల కలిగినది The child *is born.* కండ్లు కలిగినవి The eyes *are sore.* In all these cases implying possession or the operation of power. Hence కద్దు *It is* or *yes.* కద్దు అని చెప్పినాను I said *yes.*

కలగాని *sub.* కలగాని|కలగానులు. A flat fish of that name.

కలత *sub.* కలత|కలతలు. Dispute; quarrel. కలత పడడం To *dispute*; to *quarrel.* మేము యిరువురము కలత పడ్డాము We two have *quarrelled* or we have *differed.*

కలప *sub.* కలప|కలపలు. House materials. ఆయిల్లు కట్టడానకు కలపకు యెంత ఖరీదు పట్టుతుంది? How much will the *materials* cost for building that house? ఇల్లు కట్టుట కుపయోగపడు ద్రవ్యము.

కలపక వుండడం *v. a.* కలపక వుంటూ|కలపక వుండి. Not to include; to exclude.

కలపడం *v. a.* కలుపుతూ|కలిపి. To mix; to include. పాలలో పంచదార కలపడం To *mix* sugar in the milk. ఆ లెక్కలో యీపద్దులు కలుపు *Include* these items in that account.

కల్పన *sub.* కల్పన|కల్పనలు. Invention; fable; story. గ్రంథ కల్పన

A written *story*. యీమాటలు నామీద కల్పనచేసినాడు or కల్పించినాడు He *invented* these *stories* against me.

కలము *sub.* కలము|కలములు. A gap. vide కనము.

కలం *sub.* కలపు|కలములు. A pen. కలంతో వ్రాయడం To draw or to write with a pen. కలం దాను An *ink stand*.

కలంకారి *sub.* కలంకారి|కలంకారీలు. Chintz painting. కలంకారి బట్టలు *Painted goods.* కలంకారి పని The business of *chintz painting* కలంకారి చెయ్యడం To *paint* clothes.

కల్లరొంటు *sub.* కల్లరొంటు|కల్లరొంట్లు. Client: a term used in the courts of judicature.

కలవరించడం *v. n.* కలవరిస్తూ|కలవరించి. To speak in sleep; to dream aloud.

కలాలి *sub.* కలాలి. (No plural.) A revenue term, signifying a *arrack farm.* కలాలు ఖానా Item.

కలిపించడం *v. a.* కలిపిస్తూ|కలిపించి. To invent; to fabricate. నామీద లేనిపోని మాటలు కలిపించినాడు He has *fabricated* idle stories against me. This word is sometimes written కల్పించడం.

కలియడం *v. n.* కలస్తూ|కలిసి. To join; to unite. అతను నా పగవాండ్లతో కలిసియున్నాడు He is *joined* with my enemies.

కలియబడడం *v. a.* కలియబడుతూ|కలియబడి. To close with another. అతను వాడితో కలియబడి మహా కొట్టినాడు He *closed* with him and beat him severely.

కల్లు *sub.* కల్లు. (No plural.) A juice or liquor called *kalloo* by the Telugu people, drawn from certain trees. Europeans call this liquor *toddy.* తాటికల్లు Palmyra *kalloo* or *toddy.* ఈతకల్లు Date *toddy* or *kalloo.* కొబ్బరికల్లు Coconut *kalloo* or *toddy.* This liquor is very much used by most ranks of Indians and generally preferred in a fermented state, after it has been some time drawn. కల్లు గియ్యడం To draw the *kalloo.* బండికల్లు The *wheel* of a carriage. సన్నికల్లు The *stone*

on which chillies and such things are bruised and ground small. ఉప్పుకల్లు *Crystal* of salt.

కలుపు *sub.* కలుపు|కలుపులు. Weed; the name given for the different preparations of milk. తోట కలుపు The *weeds* of a garden. చేను కలుపు The *weeds* of a field. కలుపు తియ్యడం To *weed*. నా తాలూకాలోనుంచి రెండు కావళ్ళకలుపు నా యింటి ప్రయోజనం నిమిత్తం వచ్చినది Two *cowedies* of *different kinds of milk* have come from my district for the use of my house.

కలుసుకోవడం *v. a.* కలుసుకుంటూ|కలుసుకుని. To meet; to associate. నేను అతణ్ని కలుసుకున్నాను I have *met* him.

కవ్వము *sub.* కవ్వపు|కవ్వములు. The stick with which butter is churned; a churning staff.

కవలవాండ్లు *sub.* కవలవాండ్లు Twins; only used in the plural number. కవలవాండ్లు పుట్టడం To be born *twins*. అమడలు.

కవిలె *sub.* కవిలె|కవిలెలు. This is the name given to the *slips* of *cadjan* or *palmyra leaves*, on which the *Curnums* of villages write their accounts. Hence the word కవిలె is commonly understood for the *accounts* themselves. కవిలె లెక్క The *caavela* or cadjan *accounts*. కరణాల కవిలె కట్టలు The bundles of the Curnums *cadjan accounts*. These are always kept in the village, to regulate the claims arising out of the concerns of revenue. లెక్క పుస్తకము.

కష్టం *sub.* కష్టపు|కష్టములు. Trouble; vexation; fatigue. ఉద్యోగం లేక, చాలా కష్టమును అనుభవిస్తూవున్నాను Being out of employ I suffer very great *hardship*. యీపని చెయ్యడం మహాకష్టం This business is very *laborious*. కాయకష్టం Bodily *labour*. కష్టపడడం To endure *labour* or to undergo *fatigue*.

కషాయం *sub.* కషాయపు|కషాయములు. The name of a decoction of spices, roots and herbs, used by the Indians in fevers. కషాయం కాచడం To decoct. ఔషధ రసం: శేషనది.

కసరు *sub.* కసరు|కసర్లు. A gale or storm. గాలి కసరు A *gale* of wind. వర్షపు కసరు A *storm* of rain. కసరు పడడం or కసరు కోపడం To be *enraged* or to *storm*. కోపము: వానగాలి.

కసవు *sub.* కసవు|కసవులు. Rubbish; sweeping. ఆయింట్లో కసవు అవతల పారవెయ్యి Throw the *rubbish* of that house outside.

కసాయీ *sub.* కసాయీ|కసాయీలు. A butcher. vide కటికవాడు.

కసుబా *sub.* కసుబా|కసుబాలు. Capital; chief city; head station. కసుబావూరు Item. ఆ పరగణా కసుబా యెక్కడ? Where is the *head station* of that *purgunnah* or province.

కస్తూరి *sub.* కస్తూరి. (No plural.) Musk. మృగ మదము. కస్తూరి పసుపు A species of *scented turmeric*, generally mixed up with the powdered sandalwood, with which the Indians rub their bodies.

కళ *sub.* కళ|కళలు. Brightness. చంద్రకళ The moon's brightness.

కళ్ళం *sub.* కళ్ళపు|కళ్ళములు. Thrashing floor or ground, made by the custom of India, in the open field. నా చేను నూర్చడానకు మనపొలంలో కళ్ళమును బాగుచెయ్యి Prepare the *thrashing floor* in my field for the purpose of thrashing my produce. కళ్ళం చెయ్యడం To *thrash*. వడ్లను నూర్చేడితావు.

కళాయీ *sub.* కళాయీ|కళాయీలు. Plating, either of silver, tin or other metal. అద్దమును, గిన్నెను, తప్పేలాను కళాయీ చేసినాడు He *put quick-silver* on the looking glass and *plated* the cup and the brass pot.

కళ్ళెం *sub.* కళ్ళెపు|కళ్ళెములు or కళ్ళెలు. A bridle. గుఱ్ఱానకు కళ్ళెమును పెట్టు *Bridle* the horse. గుఱ్ఱమునోట దగిలించేదు యినుప గొలుసు.

కా

కాక *sub.* కాక. (No plural.) Heat, of the sun or of the weather. యీవేళ కాక విస్తరించినది The *heat* is much increased

to-day. వేడిమి: జ్వరము: తాపము.

కాకపోవడం *v. a.* కాకపోతూ। కాకపోయి. Not to be done or accomplished. అతనితో నేను చెప్పినపని కాకపోయినది The business which I required of him *has not been done.* From this verb is supposed to arise the common expression in Telugu of కాదు which is frequently used, as if it meant simply *no* or *not*. అక్కడికి వెళ్ళు అని అంటే కాదు అని అంటాడు When I told him he ought to go there, he said *no*, he would *not*.

కాకి *sub.* కాకి। కాకులు. A crow. మాలకాకి A raven. వాయసము.

కాగడం *v. a.* కాగుతూ। కాగి. To grow hot; to boil. వాడివళ్లు జ్వరం చాత నిరంతరం కాగుతూవుంటున్నది His body *burns* without any intermission from fever. నీళ్ళు కాగినవి The water has *boiled*.

కాగిదం *sub.* కాగిదపు। కాగిదములు. Paper. కాగిదాలు అంటించడం To paste *papers*. కాగిదములు గోడకు అంటించడం To paste or put up *papers* against the wall. కాకితం: వ్రాయు పత్రము.

కాగు *sub.* కాగు। కాగులు. A large earthen or iron vessel. In this, the Indians boil water for bathing. కాగు also means *heat*. కాగు పట్టడం To *heat* or *grow warm*.

కాచడం *v. a.* కాస్తూ। కాచి. To warm; to afford heat; to protect; to defend; to produce fruit. ఆనీళ్ళు కాచు *Warm* that water. యెండ మహా వడిగా కాస్తూవున్నది The *heat* is very strong. వెన్నెల మహా సొగసుగా కాస్తూవున్నది The *moonlight* is delightfully *clear*. శత్రువుల వుపద్రవం లేకుండా అతన్ని మేము కాచినాము I *protected* him from the molestation of his enemies. యీ పర్యాయముకు అతని తప్పు కాచు *Forgive him* his fault, this time. యీ సంవత్సరం ఆచెట్టు చాలా కాయలు కాచినది That tree has *produced* a great deal of fruit this year. గొల్లవాడు పశువులను కాస్తూవున్నాడు The herdsman is *tending* the cattle.

కాచివుండడం *v. n.* కాచివుంటూ। కాచివుండి. To wait in expectation

or in attendance. నేను చాలాసేపటినుంచి మీ నిమిత్తం కాచి వున్నాను I have been a long time *waiting* in *expectation* of you.

కాచు **sub.** కాచు. (No plural.) This is a sort of sediment arising from the boiling of the betel nut, which, being dried, is used with the betel nut in its natural state.

కాచెయ్యడం *v. a.* కాచేస్తూ। కాచేసి. To finish. ఆపని త్వరగా కాచెయ్యి ***Finish*** that business quickly.

కాటకం **sub.** కాటకపు। కాటకములు. Famine. vide కరువు.

కాటా **sub.** కాటా। కాటాలు. Scales for large weights. పెద్ద త్రాసు.

కాటు **sub.** కాటు। కాట్లు. A bite. కుక్క కాటు A dog's *bite.* పాము కాటు The *bite* of a snake. కాటుపోవడం To be *burnt,* applied to milk or victuals. కాటువాసన A *burnt taste* in victuals. కాటుపెట్టడం This verb is applied to the custom of *notching* trees with a hatchet, generally to try their age, or for some other purpose. ఈచెట్టు ముదురుదో లేతదో కాటుపెట్టిచూడు *Cut a notch* into this tree, to see of what age it may be.

కాటుక **sub.** కాటుక. (No plural.)The mildew or blight in grain; the black mixture made of soot and grease, which women in India rub on the edges of their eye lids. చేని కాటుక *Mildew* in grain. కండ్ల కాటుక The *black mixture* for the eyes.

కాడ **sub.** కాడ। కాడలు. A stalk; a slender stem of plant. తోటకూర కాడ The *stalk* of vegetable.

కాడి **sub.** కాడి। కాండ్లు. A yoke. దున్నెద్దులమీదవేసే కాడి The *yoke* put on bullocks for the plough.

కాడు **sub.** కాటి। కాడ్లు. A burial place. వల్లకాడు *Cemetery.*

కాదనడం *v. n.* కాదంటూ। కాదని. To make denial; to refuse; to reject. ఈపని చెయ్యమని చెప్పితే వాడల్లా కాదన్నాడు I told him to do this business, but he *refused.*

కాదు *adv.* Not; no. అది నావల్ల కాదు I cannot do it. అవునా, కాదా? Yes or no?

కాని *adv.* Although; but; however. అతనితో యీమాటలుమాత్రమే చెప్పినాను కాని మరి వేరుమాటలు చెప్పలేదు I *only* spoke to him these words, and *no more.* నేను పోక కాని అది జరగదు *Unless* I go it cannot be done. కాని Also means a *valuation* of moneys, four of which go to an anna. ముక్కాని Three *kanees* or *three quarters* of an anna. This word also means *bad, base, worthless.*

కాంతి *sub.* కాంతి।కాంతులు. Brightness; brilliancy. కాంతిగల *bright*; *brilliant.* యీ వజ్రం మహా కాంతి కలిగివున్నది This diamond possesses uncommon *brilliancy.* యితని ముఖం మహా కాంతి కలిగివున్నది This person has got a very *clear* countenance. కాంతి కలగడం or కలిగి వుండడం To possess *brilliancy.*

కాపు *sub.* కాపు।కాపులు. A village man or cultivator. In another sense, a justification and also a watching. అతణ్ని చేనివద్ద కాపు వుంచినాను I have employed him *to watch* the crop. అతనికి మేము కాపుచేసినాము I have *afforded* him my *protection.* నీ కాపుయేమో నీవే విచారించుకోవలసినది It is your business to consider of your own *justification.* కాపాడడం To *watch*; to *take care.* కాపు వుండడం Item. పెద్దకాపు A *head inhabitant* or *cultivator.* కాపు కరణాలు The *inhabitants* and curnums. N. B. This word is also applied to the meaning of *heat* and *fruitfullness.* ఆ పాలుకాపు తక్కువ అయినది That milk is not sufficiently *warm.* యీ సంవత్సరం మా మిడితోటలు కాపు కలదా? Have the mango gardens *produced sufficiently* this year.

కాపురం *sub.* కాపురం।కాపురాలు. Residence. కాపురస్థలం Place of *residence.* నివాసం: సంసారం.

కాబట్టి *adv.* Therefore; consequently. కాబట్టి అలాగుచేయ

Therefore act in that manner. యీ వేళ వర్షం వచ్చినది కాబట్టి రేపటిదినం బాగా వుండవచ్చును There has been rain to day, *consequently* to-morrow my be a fine day.

కాబోలును *adv.* Perhaps; probably. ఆరాజు అక్కడికి వచ్చినాడు కాబోలును That Rajah *probably* has arrived there. అతను అలాగు చేసినాడు కాబోలును *Perhaps* he might have done so.

కాం *adj.* A revenue term implying *private* or *own*. కాం లెక్క Private accounts, which are generally kept by curnums of villages, in *private*, besides the set of accounts usually referred to in public.

కాయ *sub.* కాయ|కాయలు. A nut; any fruit or vegetable in an unripe state. కొబ్బరికాయ The *coconut*. యీ చెట్టున అన్ని కాయలేకాని పండ్లులేవు This tree has produced *fruit*, but has not yet got ripe fruit. తలకాయ The head. కూరకాయలు *Vegetables*. This is applied only to such vegetables as produce a head like fruit. Figuratively చంప కాయ A slap of the face. మొట్టికాయ A knock on the head with the fist. This word is used in many senses, as a possessive couplative. పిల్లకాయ A boy.

కాయకం *sub.* కాయకపు|కాయకములు. Profession; business. నా కులం కాయకం యేమంటే కలంకారిపని My *profession* is to make up painted goods.

కాయడం *v. a.* కాస్తూ|కాచి. To warm; to heat. vide కాచడం.

కాయం *sub.* కాయం|కాయములు. This word is taken from the Persian and means a *fixed residence* or *appointed place*. కాయం చెయ్యడం To *confirm*; to *establish*; to *constitute*.

కారడం *v. n.* కారుతూ|కారి. To flow; to run out. గాయంలోనుంచి రక్తం కారుతూవున్నది The blood is *flowing* frem the wound. కూజాకు చిల్లిపడి నీళ్ళు కారుతూవున్నవి The juglet has got a crack and the water is *running from* it.

కారణం *sub.* కారణపు|కారణములు. Cause; reason; purpose. మీరు

యే కారణంచాత యిక్కడికి వచ్చినారు? What is the *reason* of your coming here? యీ కుట్రలకు యితనే కారణం He is the *cause* of these intrigues.

కార్యం *sub.* కార్యపు|కార్యములు. Purport; business. నా కార్యం యింకా అయినదికాదు My *business* is not yet accomplished. మీరు వచ్చిన కార్యం యేమి? Tell me the *purport* of your coming.

కారు *sub.* కారు|కారులు. Pincers; tongs. కంసాలికి నిప్పులోనుంచి మూస తియ్యడానకు కారువున్నది The silver-smith has his *tongs* to take the crucible off the fire.

కారుడ్యం *sub.* కారుడ్యపు|కారుడ్యాలు. Ridicule; facetiousness. కారుడ్యం ఆడడం To ridicule; laugh at or play upon.

కారు యింగువ *sub.* కారు యింగువ. (No plural.) Asafoetida.

కాల్చడం *v. a.* కాలుస్తూ|కాల్చి. To burn. ఫితూరిఖోర్లు యిండ్లు కాల్చినారు The plunderers have *set fire to* the houses.

కాలడం *v. n.* కాలుతూ|కాలి. To burn; to be on fire. యిండ్లు కాలుతూవున్నవి The houses are *burning*.

కాలం *sub.* కాలపు|కాలాలు or కాలములు. Season; time of the year. వర్షా కాలం Rainy *season*. యెండా కాలం Hot *season*.

కాలు *sub.* కాలి|కాళ్ళు. A leg; a claw. పిట్ట కాలు A bird's *claw* or *foot*. కాళ్ళు నొక్కడం To *shampoo*: an Eastern custom of pressing the limbs with the hands to revive the circulation of the blood. మీగాలు The *upper part* of the foot.

కాలువ *sub.* కాలువ|కాలవలు. A water channel; a canal.

కావడం *v. n.* అవుతూ|అయి. To accomplish; to fulfil; to finish; to be; to be done. ఆపని కావడానకు చాలాదినములు పట్టుతున్నవి It has take up a great many days before that business can be *finished*. కావచ్చును It may be *accomplished*. ఆపని అయినది. That business is *done*. యీ పని అయినతరవాత తిరిగి వస్తాను I will come again, after this business is *done*.

కావలసివుండడం *v. a.* కావలసివుంటూ|కావలసివుండి. To want; to

require. vide కావలియడం.

కావలి *sub.* కావలి|కావళ్ళు. A watch; a protection. vide కాపు.

కావలియడం *v. a.* కావలుస్తా|కావలిసి. To want; to require. నీకు యెంత కావలసుంది? How much do you *want?*

కావడి *sub.* కావడి|కావళ్ళు. A *cowedy.* A light flat stick placed on the shoulders of coolies, with ropes hanging from each end, in which baggage is carried. కూలివాండ్లు సామాను నిమిత్తం తమ కావళ్లు తెచ్చినారు The coolies have brought their *cowedies* for the baggage.

కాష్ఠం *sub.* కాష్ఠపు|కాష్ఠములు. The Sanskrit name for wood: by the Telugus, is commonly applied to the wood used for burning dead bodies. అవూరి నాయుడు పోయినాడు గనక అతన్ని కాష్ఠంకట్టి తీసుకునిపోయినారు The head man of that village being dead, the *funeral pile* is prepared for him and they have taken him away.

కాస్త *adj.* A little; not much. కాస్త నిప్పుయియ్యి Give me a *little* fire. అక్కడ కాస్త పనివున్నది I have *a little* business there. This word is frequently called కూస్త.

కాసంత *adj.* A little. కూసంత Item. vide కాస్త.

కాసివాడు *sub.* కాసివాని|కాసివాండ్లు. A stone-cutter; a brick-layer. The stone-cutter will often do both works; but the brick-layer cannot cut in stone. కాసిపని *Brick-layer's* or *stone-cutter's* work. This word ought properly to be written కాశివాడు.

కాసు *sub.* కాసు|కాసులు. A cash; an imaginary coin, eight of which, according to Telugus reckoning, go to one dub.

కి

కిటికి *sub.* కిటికీ|కిటికీలు. A window.

కిటుకు *sub.* కిటుకు|కిటుకులు. An artifice. అతను చేసిన కిటుకు నాతెలి

విడిలో వచ్చినదికాదు You have not obtained a proper knowledge of his *artifice*.

కిన్నెర *sub*. కిన్నెర। కిన్నెరలు. This is an instrument with cat-gut strings, played on with a bow, is of the dimensions of a dancing master's kit, but louder in its tone, from having a projecting belly to expand the sound. It is played upon by Moor people only.

కింద *adv*. Below; under. బల్ల కింద *Below* the table. నాకింద యితను వున్నాడు This man acts *under* me. కిందా మీదా *One over the other*; *tops* and *bottoms*. ఝట్టీలు పట్లు పట్టుకుని కిందామీదా పడ్డారు The wrestlers having taken their grips tumbled down *one over the other*.

కిందట *adv*. Formerly. కిందట అతను యిక్కడినుంచి వూరికి వెళ్ళియుండెను He has gone away from hence *formerly* to another village.

కిఫాయతు *sub*. కిఫాయతు। కిఫాయతులు. Benefit; advantage: profit. యీబేరంలో మనకు చాలా కిఫాయతు వచ్చినది I have got a very handsome *profit* in this bargain.

కిమ్మతు *sub*. కిమ్మతు। కిమ్మతులు. Price; valuation. ఆ గుర్రపు కిమ్మతు యెంత? What is the *price* of that horse?

కిరణం *sub*. కిరణపు। కిరణములు: కిరణాలు. Ray. సూర్య కిరణాలు The *rays* of the sun.

కిరీటం *sub*. కిరీటపు। కిరీటములు. A crown. రాజ కిరీటం The *crown* of a king.

కిస్తీ *sub*. కిస్తీ। కిస్తీలు. A revenue term called *kist* and means an instalment.

కీ

కీడు *sub*. కీడు। కీళ్ళు. An evil; a misfortune. అతనికి చాలా కీడు సంభవించినది A great *misfortune* has befallen him.

కీర్తన *sub.* కీర్తన|కీర్తనలు. A song. దేముడిమీద కీర్తన పాడుతూవున్నారు They are singing *a song* made upon the deity.

కీర్తి *sub.* కీర్తి|కీర్తులు. Renown; reputation. అతనికీర్తి ప్రపంచం అంతటా విస్తరించినది His *reputation* has spread over the whole world.

కీలు *sub.* కీలు|కీళ్ళు. A joint; pitch, commonly called *dammar* in India. చేతి కీళ్ళు The *joints* of the hand. కాలి కీళ్ళు The *joints* of the leg. పెట్టె కీళ్ళు The *hinges* of a box. వాడ కీలు Ship *tar* or *pitch*.

కు

కు *pre.* To. This preposition changes to కి when connected with a word which has the termination in *ee*. నాకు యివ్వు Give it *to* me. అతనికి యివ్వవలెను Let it be given *to him*. వీరికి *To these*. వారికి *To those*.

కుక్క *sub.* కుక్క|కుక్కలు. A dog. ఆడకుక్క A bitch.

కుక్కగొడుగు *sub.* కుక్కగొడుగు|కుక్కగొడుగులు. A mushroom. యీ వర్షముకు కుక్కగొడుగులు చాలా మొలిచినవి This fall of rain has produced a great quantity of *mushrooms*. vide పుట్టకొక్కు.

కుక్కడం *v. a.* కుక్కుతూ|కుక్కి. To fill up or make full. పెట్టెలో బట్టలు కుక్కడం To fill a trunk with clothes.

కుచ్చు *sub.* కుచ్చు|కుచ్చులు. A tassel. పాలకీ కుచ్చులు Palanquin tassels.

కుట్ర *sub.* కుట్ర|కుట్రలు. An intrigue.

కుట్టడం *v. a.* కుట్టుతూ|కుట్టి. To sew; to sting. తేలు కుట్టడం To be *stung* by a scorpion. పాము కుట్టడం To be *stung* by a snake. జెర్రి కుట్టడం To be *stung* by a centipede. బట్టలు కుట్టడం To *sew* clothes.

కుట్టు *sub.* కుట్టు|కుట్లు. A sewing; a needlework. యీ అంగరకా కుట్టు

బాగా వున్నదికాదు The *needlework* in this jacket is not well done. కడుపు కుట్టు A *pain* in the belly.

కుటుంబం *sub.* కుటుంబపు|కుటుంబములు. Family. మా కుటుంబం యిక్కడ వున్నది కాని మా అన్నగారి కుటుంబం మరివకవూళ్లో వున్నది My *family* is here, but my brother's *family* is in another village.

కుడి *adj.* Right. కుడిపక్క *Right* side. కుడిచెయ్యి *Right* hand.

కుడుచుకోవడం *v. a.* కుడుచుకుంటూ|కుడుచుకుని. To suck. చిన్నవాడు పాలు కుడుచుకుంటూవున్నాడు The child is *sucking* milk.

కుదపడం *v. a.* కుదుపుతూ|కుదిపి. To shake. బోయీలు చాలా కుదుపుతూవున్నారు The palanquin boys *shake* very much.

కుదరడం *v. n.* కుదురుతూ|కుదిరి. To recover from sickness; to be restored; to be settled or arranged. తమ అనుగ్రహంచాత మా పని కుదిరినది By your favour my business has been *settled.* నావళ్ళు కుదిరినది My health is *restored.*

కుదర్చడం *v. a.* కుదురుస్తూ|కుదిర్చి. To cure. వైద్యుడు నావళ్ళు కుదిర్చినాడు The doctor has *cured* me.

కుదుపు *sub.* కుదుపు|కుదుపులు. A shaking. యీవేళ గాడీలో కూర్చుండడంచాత నాకు చాలా కుదుపు తగిలినది I got a good *shaking,* riding in a hackery to-day.

కుదువ *sub.* కుదువ|కుదువలు. Mortgage. కుదువపెట్టడం To *mortgage;* to *pawn.* అతను యిల్లు కుదువపెట్టి బదులు పుచ్చుకున్నాడు He procured a loan by *mortgaging* his house. అతను నగలు కుదువ పెట్టినాడు He *pawned* his jewels.

కునికిపాటు *sub.* కునికిపాటు|కునికిపాట్లు. Drowsiness; sleepiness. అతను కూర్చుండి కొంతసేపు కునికిపాట్లుపడి తరువాత తన గదిలోకి పరుండ పోయినాడు After sitting down and *dozing* for some time, he retired to his room to sleep.

కునుకు *sub.* కునుకు|కునుకులు. Sleepiness. అతనికి కునుకు పట్టినది He fell *asleep.* It means a *slight sleep.*

కుంకుడుకాయ *sub.* కుంకుడుకాయ|కుంకుడుకాయలు. The soap-nut,

produced from a tree, the growth of India. This nut forms a strong lather when mixed with water, and is used in this state by the Indians to wash their hair. It is also used in India for washing horses, or other animals with. కుంకుడుగింజలోని పలుకు The inside of the *kunkurookaya* nut seeds.

కుంకుడు చెట్టు *sub.* కుంకుడు చెట్టు|కుంకుడుచెట్లు. Soap-nut tree.

కుంగడం *v. n.* కుంగుతూ|కుంగి. To sink; to depress. పునాదిలో ఘట్టి బలంలేదు గనక ఆ యింటి స్తంభం కుంగినది The foundation not being sufficiently firm, the pillar of that house has *sunk*. ఆ మనిషి వుద్యోగంలేక కుంగి వున్నాడు That man is *depressed* for want of employment.

కుంచడం *v. a.* కుంచుతూ|కుంచి. To reduce; to decrease. జీతం కుంచడం To *reduce* wages. దస్తు కుంచడం To *diminish* the revenue.

కుంచం *sub.* కుంచపు|కుంచములు. A measure equal to eight seers or sixteen pounds.

కుంట *sub.* కుంట|కుంటలు. A small tank or pond; the name of a land measure. సరస్సు: పల్లము: చెఱువు.

కుంటడం *v. n.* కుంటుతూ|కుంటి. To limp; to walk lamely.

కుంటి *adj.* Lame; limping. కుంటివాడు or మనిషి A *lame* man; one who limps. కుంటితనం *Lameness*. కుంటి మాటలు ఆడడం To speak *lame* or *trifling* words.

కుండ *sub.* కుండ|కుండలు. A pot; an earthen vessel.

కుండు *sub.* కుండు|కుండ్లు. A cistern. కోటలోవున్న మనుష్యులకు మంచి నీళ్ళ నిమిత్తం బందరు దార్లో కుండ్లు కట్టించినారు They have constructed *cisterns* of good water on the road side, for the use of the people in the Fort.

కుంద *sub.* కుంద|కుందలు. A pillar. ఆ యింటికుందలు మహాపెద్దవి The *pillars* of that house are very large. N. B. This word is only current in the higher parts of the Circars.

కుంటకం *sub.* కుంటకపు|కుంటకములు. Impediment; hindrance.

కుప్ప *sub.* కుప్ప|కుప్పలు. A heap. జొన్నకుప్ప A *heap* of maize. మంటికుప్ప A *heap* of dirt. రాళ్ళకుప్ప A *heap* of stones. కుప్ప వెయ్యడం To *heap*; to *pile up.*

కుమ్మడం *v. a.* కుమ్ముతూ|కుమ్మి. To butt like a ram; to toss or strike with the horns like a bull.

కుమ్మరి *sub.* కుమ్మరి|కుమ్మర్లు. A pot-maker or potter. కుమ్మరి వాడు Item. కుమ్మరి కులం *pot-maker* caste.

కుమ్మరించడం *v. a.* కుమ్మరిస్తూ|కుమ్మరించి. To empty; to discharge. సంచీలో రూపాయీలు అన్నీ బల్లమీద కుమ్మరించు *Empty* all those rupees from the bag upon the table.

కుమార్తె *sub.* కుమార్తె|కుమార్తెలు. A daughter.

కుమారుడు *sub.* కుమారుడి|కుమారుళ్ళు. A son.

కుంపటి *sub.* కుంపటి|కుంపట్లు. A chafing-dish. చలి కాచుకునే నిమిత్తం కుంపటి తీసుకురా Bring the *chafing-dish* to warm us against the cold. కుంపటిలో నిప్పులు తీసుకురా Fill the *chafing-dish* with fire and bring it here.

కుంబీ *sub.* కుంబీ|కుంబీలు. Bleaching. కుంబీ చెయ్యడం To bleach. ఆబట్ట కుంబీ బాగాలేదు That cloth is not well *bleached*.

కుయ్యడం *v. n.* కూస్తూ|కూసి. To bark or bray; to call and sing. కుక్క కూస్తూవున్నది The dog *barks*. గాడిద కూస్తూవున్నది The ass *brays*. పిట్ట కూస్తూవున్నది The bird *sings* or *whistles*. కోడిపుంజు కూస్తూవున్నది The cock *crows*.

కురచ *adj*. Short; diminutive. కురచ మనిషి A *short* man. కురచ దూలం A *short* beam. కురచ చెయ్యడం To *diminish*; to *shorten*. కురచగా In a *short* manner. అతను వారందరికన్న మహా కురచగా వుంటాడు He is by far the *shortest* of them all.

కుర్ర *adj*. Infantile; youthful. కుర్రడు or కుర్రవాడు Infant or a very young boy. కుర్రది Female infant.

కురవడం *v. n.* కురుస్తూ|కురిసి. To rain. వాన కురవడం Item. Figuratively it is used as follows. ఆ బంట్రోతు వరహాల నిమిత్తం వచ్చి

నవ్వుడు నిప్వలు కురిపిస్తాడు That peon *is* in a *great hurry* when he comes to demand money.

కురిచి *sub.* కురిచి।కురిచీలు. A chair.

కురుపు *sub.* కురుపు।కురుపులు. A boil. నెత్తురు కురుపులు or శగ కురుపులు Small *boils*, produced by the heat or bad state of the blood.

కురూపం *sub.* కురూపపు।కురూపములు. Ugliness. ఆ మనిషియొక్క కురూపం యంత అని చెప్పను? How can I well describe the *ugliness* of that man?

కులకడం *v. n.* కులుకుతూ।కులికి. To rejoice; to gladden. వుద్యోగం దొరికినందుచాత మహా కులుకుతూవున్నాడు He rejoices extremely because he has got an employ.

కులం *sub.* కులపు।కులములు. Caste. నీ కులం యేమి? What is your *caste*? This word is applied both to the four principal tribes or *castes* of Hindus, as well as to each particular profession. The four principal castes are the *Brahmins* called బ్రాంహ్మణ కులం. The *Kshatriyas* రాచ కులం. The *Vaisyas* కోమటి కులం. The *Sudras* శూద్ర కులం. The inferior castes are those of professions, such as మంగల కులం The barber *caste*; చాకల కులం The washerman *caste*, &c.

కులస్థుడు *sub.* కులస్థుని।కులస్థులు. A person of the same caste with yourself, for the male gender. నా కులస్థులు అంతా యిక్కడి నుంచి వెళ్ళిపోయినారు My own *caste people* have all left the place. కులస్థురాలు Of the same caste, for a woman.

కులస్థురాలు *sub.* కులస్థురాలి।కులస్థురాండ్లు. One of the same caste, as relating to women. The word కులస్థులు is common to both sexes, as being in the plural.

కుసుంబా *sub.* కుసుంబా।కుసుంబాలు. A tree or shrub, the flower of which produces a beautiful red die.

కుళ్ళగించడం *v. a.* కుళ్ళగించుతూ।కుళ్ళగించి. To dig, as applied to a garden.

కుళ్ళడం *v. n.* కుళ్ళుతూ।కుళ్ళి. To decay; to grow rotten. అరటి

పండ్లు కుళ్ళిపోయినవి The plantains are *rotten*.

కుళాయా *sub.* కుళాయా|కుళాయాలు. A cap, worn by the Indians. vide టోపి.

కుళ్ళు *adj.* Rotten. కుళ్ళు నీళ్ళు. *Putrefied* water. కుళ్ళు పండ్లు *Decayed* fruit.

కూ

కూక *sub.* కూక|కూకలు. A noise. కూకలుపెట్టడం or వెయ్యడం To make a *noise*. అక్కడ కూకలుపెట్టకు Do not make a *noise* there!

కూజా *sub.* కూజా|కూజాలు. A jar; the name of the earthen ware commonly called *jugglet*, in which water is kept for drinking.

కూడడం *v. a.* కూడుతూ|కూడి. To assemble; to join together; to sum up figures. గుంపు కూడినది There *assembled* a crowd. కోర్టు కూడినది The court is *assembled* or *met*. అంకెలు కూడడం To *reckon up* figures.

కూడని *adj*. Bad; base; worthless.

కూడా *pre.* With; accompanying. అతనితో కూడావచ్చినాను I came *along with* him.

కూడు *sub.* కూటి|కూళ్ళు. Victuals. This term is generally used by common people. The more polished term is అన్నం.

కూత *sub.* కూత|కూతలు. A barking; a braying; the call of a bird. పిట్టకూత The *whistling* or *singing* of a bird. పెట్టకూత A hen's *cackling*. vide కుయ్యడం.

కూర *sub.* కూర|కూరలు. Garden greens. తోటకూర *Spinage* or *spinach* or *small greens*. పెరుకూర్ర A *long* kind of *greens*.

కూరగాయ. *sub.* కూరగాయ|కూరగాయలు. Vegetables of all descriptions go by this name.

కూరడం *v. a.* కూరుతూ|కూరి. To load; to fill. ఆ తుపాకి కూరి తీసు

కొనిరా *Load* that firelock and bring. ఆ గోతులలో మన్నూ రాళ్లున్నూ కూరు *Fill* those holes with earth and stones.

కూర్చడం *v. a.* కూర్చుతూ|కూర్చి. To compose; to join; to combine. అతను ఆ గ్రంథంలో మాటలు బాగా కూర్చినాడు His words are well *arranged* in that composition. దర్జీ దుప్పట్లు కూర్చినాడు The tailor has *joined* the clothes.

కూర్చుండడం *v. n.* కూర్చుంటూ|కూర్చుండి. To sit. అక్కడ కూర్చుండు *Sit down* there.

కూలడం *v. n.* కూలుతూ|కూలి. To fall down; to overturn. Used with కింద. Such as గోడ కిందకూలినది The wall *fell down.* బండి కూలినది The carriage was overturned. కూలచడం To cause to fall.

కూలి *sub.* కూలి. (No plural.) Hire or labcur. నీవు వాడికి యెంత కూలియిచ్చినావు? How much did you give him for his *coolie* or *hire.* కూలివాడు A *labouring man,* usually called a *coolie.* తోట తవ్వేటందుకు కూలివాండ్లు వచ్చినారా? Have the *coolies* come to dig in the garden? కూలిపని *Work* for *hire.*

కూసం *sub.* కూసపు|కూసాలు. The name of the *cast skin* of a snake. It also means a *dress* worn by very young children. కూసం విడవడం To *cast* the *skin,* as a snake. పాము కూసం A *snake's skin.* ఆ చిన్నదానికి కూసం తొడిగించు Put on that *infant's dress.* కుబుసము : కుసుము.

కె

కెంపు *sub.* కెంపు|కెంపులు. A ruby.

కెలకడం *v. a.* కెలుకుతూ|కెలికి. To turn or twist; to mix up or stir. వెన్నపూసలో వేలు పెట్టి కెలికినాడు He put his finger in the butter and *stirred* it up. అతను అన్నమాటలు కెలికినాడు He *turned and twisted* the words that were spoken by him.

కే

కేక *sub.* కేక। కేకలు. Noise. vide కూత; కూక.

కేవు *sub.* కేవు। కేవులు. Freight. నీవాడ కేవుయెంత? What is the *freight* of your ship?

కై

కైతప్పు *sub.* కైతప్పు। కైతప్పులు. A mistake in writing. నావల్ల కైతప్పువచ్చినది I have made a *mistake* in writing, that is, I have written *wrong*.

కైదు *sub.* కైదు। కైదులు. Prison; confinement. అతణ్ని కైదులో వెయ్యడమైనది He has been put in *confinement*. కైదు చెయ్యడం To *confine*; to *imprison*.

కైలు *sub.* కైలు। కైళ్లు. A revenue term, signifying the *measurement* of the crops, before a division of it is ordered. కైలుకొవడం To make a *kyle* or form a *measurement*. ఆకుప్ప కైలుకొలేదు That heap has not been *measured*. కైలుచెయ్యడం To *measure* grain.

కైవారం *sub.* కైవారపు। కైవారములు. Circumference. ఆ స్తంభపు కైవారంకొలిచితే Bring me the *measurement* of that *pillar*.

కొ

కొట్టడం *v. a.* కొట్టుతూ। కొట్టి. To flog; to beat. అతణ్ని యితడు కొట్టినాడు This man has *beat* the other one. మేజిస్ట్రేటువారు దొంగలను కొట్టించినారు The magistrate has caused the thieves to be *flogged*. దార్లుకొట్టడం To *rob* on the *highways*.

కొట్టివెయ్యడం *v. a.* కొట్టివేస్తూ। కొట్టివేసి. To exclude; to dismiss; to strike out. ఆ జాబితాలోనుంచి అతనిపేరు కొట్టివెయ్యి *Strike* his name *out* of that list. కోర్టువారు అతని వ్యాజ్యం కొట్టివేసినారు

The court has *dismissed* his suit.

కొట్టు *sub.* కొట్టు|కొట్లు. A beating; a flogging; a godown. బియ్యపుకొట్లు Rice *godowns.* సామాను కొట్లో వేసినారు They have put the baggage in the *godown.*

కోఠి *sub.* కోఠి|కోఠీలు. A soucar's place of business, synonymous with *banking house* or *bank.* ఆ సాహుకారు యెక్కడ కోఠి వేసినాడు? Where has that soucar or sowkar fixed his *place* of *business?*

కొడవలి *sub.* కొడవలి|కొడవండ్లు. A sickle. మహాసూలు కోతకు కొడవండ్లు తెచ్చినారు They have brought the *sickles* for cutting the crops.

కొడి *sub.* కొడి|కొళ్ళు. A flame; a flag. అగ్ని హోత్రపు కొడి The *flame* of fire. దీపపు కొడి The *flame* of a lamp. మైనపువత్తి కొడి The *flame* of a candle. కుంపిణీవారి కొడి వేశిన నాటనుంచి మేము వారి ప్రాపకంలో వుండి వున్నాము We have lived under the Company's protection, ever since their *flag* was raised.

కొడుకు *sub.* కొడుకు|కొడుకులు. A son. vide కుమారుడు.

కొణుజు *sub.* కొణుజు|కొణుజులు. A tick. పశువు తొడుగు.

కొత్త *adj.* New. కొత్తసామాను *New* things.

కొతకడం *v. n.* కొతుకుతూ|కొతికి To evade or prevaricate in speech. మాటలుఅన్ని చెప్పక కొతుకుతాడు He *prevaricates* and would not tell all.

కొద్ది *adj.* Little; small; few. కొద్దిపని A *small* business. కొద్ది మంది *Few* people. కొద్దిచెయ్యడం To *diminish*; to *curtail.* నా జీతం కొద్దిచేసినారు They have *curtailed* my allowances. ఈశ్వరుడు వారిపని కొద్దిచేసినాడు Providence has *brought* them into this *low state.* కొద్దిపరచడం Item.

కొదువ *sub.* కొదువ. (No plural.) A remainder; a residue. vide కడమ.

కొన *sub.* కొన|కొనలు. An end. vide కడ.

కొనడం *v. a.* కొంటూ|కొని. To purchase. It is used in all

senses.

కొన్ని *adj*. Some. కొన్ని వస్తువులు *Some* articles. కొన్ని పశువులు *Some* cattle. This word is applied only to things or animals.

కొర్న *adj*. Waste. కొర్న భూమి లేక యరనుభూమి Waste land.

కొంగ ***sub***. కొంగ|కొంగలు. A crane. It is the general name of birds of this species.

కొంగు ***sub***. కొంగు|కొంగులు. Hem or border of a garment or piece of cloth. పైటకొంగు End of a woman's cloth, thrown over the shoulder.

కొంచుపోవడం *v. a.* కొంచుపోతూ|కొంచుపోయి. To carry away; to remove. ఆ వస్తువు అక్కడనుంచి కొంచుపో *Carry* that thing *away* from that place.

కొంచం *adj*. Little or few. కొంచం మంది Few people. vide కొద్ది.

కొంటె ***sub***. కొంటె|కొంటెలు. Depravity; impudence; is generally applied to young people. కొంటెవాడు A *wicked roguish* fellow. కొంటెతనం *Depravity*; *wickedness.*

కొండ ***sub***. కొండ|కొండలు. A hill; a rock. కొండ కనుమ or వాక A *pass* or *narrow road* between two hills. కొండ చిలువ The *rock* snake.

కొండముచ్చు *sub*. కొండముచ్చు|కొండముచ్చులు. The *large, black faced* monkey.

కొండనాలికె *sub*. కొండనాలికె|కొండనాలికెలు. The palate of the mouth.

కొండి ***sub***. కొండి|కొండ్లు. A sting. తేలుకొండి The *sting* of a scorpion. చీమకొండి The *bite* of an ant, that is, the ***sting***. దోమకొండి A mosquito *bite*, literally ***sting***.

కొండెం ***sub***. కొండెపు|కొండెములు False complaint. నేను నాపనిలో జాగ్రతగా వుండలేదని నామీద అతను కొండెములు చెప్పినాడు He made ***false statements*** against me, of not being careful in my business.

కొంత *adv*. Some or few. కొంతమంది A few people. కొంత పయికం

Some money.

కొందరు *adj.* Some or some people. కొందరు మనుష్యులు Item. This word is entirely applied to people.

కొప్పు *sub.* కొప్పు|కొప్పులు. The hair knot, fixed in the manner observed by the women in India.

కొబ్బరి *sub.* కొబ్బరి. (No plural.) This is the name given to the white substance *inside* of the *coconut.* They make an oil from this stuff, which is consequently called కొబ్బరి నూనె *Coconut oil.* కొబ్బరిపిండి *Coconut* meal or flour, which means the *refuse* of the stuff left in the mill, after expressing the oil from it, which is given to fatten bullocks. కొబ్బరిచెట్టు A *coconut* tree. కొబ్బరికాయ The *coconut* fruit. కొబ్బరిమట్ట or ఆకు *Coconut* leaf. కొబ్బరికల్లు *Coconut* toddy. This toddy is not commonly drawn or used to the northward, where the palmyra toddy is the prevailing liquor.

కొమ్మ *sub.* కొమ్మ|కొమ్మలు. A branch. చెట్టుకొమ్మ The *branch* of a tree.

కొమ్ము *sub.* కొమ్ము|కొమ్ములు. A horn. ఎద్దుకొమ్ము A bullock's *horn.* కొమ్ముబూర A blowing *horn.* This word also means the *mark* to the consonant, which makes it sound like *oo*, called *Kommoo.*

కొయ్య *sub.* కొయ్య|కొయ్యలు. Wood; a ship's mast. ఓడ కొయ్య Item. రెండు కొయ్యలఓడ A *two masted* vessel. N. B. *Wood* is the real meaning but, by custom, it is applied to *masts* of a ship.

కొయ్యడం *v. a.* కోసూ|కోసి. To cut; to amputate; to pluck; to gather. పండ్లు కొయ్యడం To *gather* fruit. పువ్వులు కొయ్యడం To *pluck* or *gather* flowers. ముక్కు కొయ్యడం To *cut off* a nose. N.B. This was the practice amongst the Zemindars for the punishment of thieves, before the Judicial system

was established.

కొరకడం *v. a.* కొరుకుతూ।కొరికి. To gnaw. పిట్ట జామపండు కొరికినది A bird has been *gnawing* at the guava fruit.

కొరకంచు *sub.* కొరకంచు।కొరకంచులు. A fire brand.

కొరకు *pre.* For; on account of. vide కోసం.

కొరడుపారడం *v. n.* కొరడుపారుతూ।కొరడుపారి. To be benumbed or to deaden. అతను నీళ్ళలో శానాశేపు నిలుచున్నందున వళ్లు కొరడు పారినది Having been a long time in the water, his body has become *numbed*.

కొరివి *sub.* కొరివి।కొరువులు. A fire brand. vide కొరకంచు.

కొల *sub.* కొల।కొలలు. *Measurement.* ఆ ధాన్యపుకొల మర్యాదప్రకారం లేదు The *measurement* of that grain is not agreeable to standard. యిక్కడ కొలలు అన్నీ పిచ్చికొలలు The *measures* at this place are all false *measures.* It also applies to land.

కొల్ల *sub.* కొల్ల।కొల్లలు. Dissipation; booty. యీసొమ్ము నాకు కొల్లగా వచ్చినదికాదు I did not get this property as a *booty.*

కొలపడం *v. a.* కొలుపుతూ।కొలిపి. This verb is applied to the prompting of the men to the dancing girls at a nautch, to assist them in the words of the song, which generally accompanies the dancing. మేలుకొలపడం To *wake* a person *from sleep.* వుసుకొలపడం To *set* a dog *upon* one.

కొల్లపెట్టడం *v.a.* కొల్లపెట్టుతూ।కొల్లపెట్టి. To dissipate; to squander; to make away with. వూరిరైతులు మహాన్యాలు బొత్తిగా కొల్లపెట్టినారు The village people have completely *made away* with the produce. అతను యింట్లో సొమ్ముఅంతా కొల్లపెట్టినాడు He has *squandered away* the whole of his estate.

కొలవడం *v. a.* కొలుస్తూ।కొలిచి. To measure; to serve; to worship. ధాన్యం కొలవడం To *measure* grain. బట్ట కొలవడం To *measure* cloth. భూమి కొలవడం To *measure* ground. దొరను కొలవడం To serve the master. దేవుని కొలవడం To worship God.

కొలిమి *sub.* కొలిమి|కొలుములు. A forge. కమ్మరవాడు కొలిమి పెట్టలేదు The blacksmith has not *set up* his *forge*.

కొలువు *sub.* కొలువు|కొలువులు. Service; servitude. vide నవుకరి.

కొవ్వడం *v. n.* కొవ్వుతూ|కొవ్వి. To strengthen and get fat. Figuratively, to swell out with pride or riches.

కొవ్వు *sub.* కొవ్వు. (No plural.) Grease; fat. పందికొవ్వు Hog's *lard*.

కొస *sub.* కొస|కొసలు. End. vide కొన.

కొసరడం *v. a.* కొసురుతూ|కొసిరి. To demand over. అతను బాజార్లో కూర కొన్నప్పుడు చాలా కొసిరినాడు కాని యేమిన్ని యివ్వలేదు Buying greens in the bazaar, he tried hard to *get* something *over*, but nothing was given.

కో

కోక *sub.* కోక|కోకలు. A name given to the clothes worn as the usual dress by the women in India. vide చీర.

కోట *sub.* కోట|కోటలు. A fort. ఆ పట్నంలో కోట కట్టించినారు They have built a *fort* at that town.

కోర్టు *sub.* కోర్టు|కోర్టులు. The court; any court of justice.

కోడలు *sub.* కోడలు|కోడండ్లు. A daughter-in-law; pl. Daughters-in-law.

కోడి *sub.* కోడి|కోళ్లు. A fowl. కోడికూత The *crow* of a *cock*. కోడిపిల్ల A *chicken*. కోడిజుట్టు A *cock's* comb. పిల్లలకోడి A brood *hen*. సీమకోడి A European *fowl*; the name usually given to a *turkey*. కోడిఅర A *cock's* spur or heel.

తురక *sub.* తురక। తురకలు. A Mussulman; the genearl term by which the Mussulman caste is known in India. Literally speaking, *Turk* is the name given to them by the Telugus. తురక కులం The *Mussulman* caste. తురకవాడు A *moor* man. తురకది A *moor* woman.

తురంజీ పండు *sub.* తురంజీ పంటి। తురంజీ పండ్లు. A citron.

తులవ *sub.* తులవ। తులవలు. Impudence; depravity. తులవ మనిషి A loose character.

తులసి చెట్టు *sub.* తులసి చెట్టు। తులసి చెట్లు. The *toolsy plant* or the sacred basil, well known in India. The leaf is considered a great sweetener of the blood, when infused in hot water and taken in the manner of tea. The stalk of this plant is made into *beads*, to form the *rosary*, which the long marked Brahmins use. vide పూస.

తుళ్ళడం *v. a.* తుళ్ళుతూ। తుళ్ళి. To be elated: to show pride. అతనికిప్పుడు భాగ్యంచేత చాలా తుళ్ళుతూవున్నాడు He gives himself *great airs*, on account of his riches. అతను సంతోషం చేత తుళ్ళుతూవున్నాడు He is *elated* with joy.

తూ

తూచడం *v. a.* తూస్తూ। తూచి. To weigh.

తూనిక *sub.* తూనిక। తూనికలు. A weight; also the thing weighed against it. ఆ కోమటి తూనికెలో దగా వున్నది That banian has false *weights*. ఆ కోమటి తూచే తూనికె సరిపడ వున్నదికాదు That

banian has not given full *weight.*

తూపించడం *v. a.* తూపిస్తూ। తూపించి. To cause to weigh.

తూము *sub.* తూము। తూములు. A measurement generally called a *toom* twenty of which go to one *candy.* The *toom* differs in different places being sometimes 20 seers and sometimes only 8 seers, but it makes always 20 *tooms* to the *candy.* తూము is also a *drain.* లోపలి పందిటిలో నీళ్లు తూముగుండా వెలికి పారుతున్నవి The water from the *pandal* within, runs outside through a *drain.* నలుతుం *Four tooms*: a customary way of speaking, instead of saying నాలుగు తూములు. The word తూము also means a *large stone sluice* for which vide మరుము.

తూర్పు *sub.* తూర్పు. (No plural.) The east. ఆ వాడ తూర్పునుంచి వస్తుంది That ship is coming from the *eastward.*

తూలడం *v. n.* తూలుతూ। తూలి. To stagger; to reel, as a man in liquor. వాడు కల్లుతాగి తూలుతూ పోతూ వున్నాడు That man has been drinking toddy and goes *reeling* along.

తె

తెడ్డు *sub.* తెడ్డు। తెడ్లు. A wooden ladle; a paddle to row with.

తెనుగు *adj.* Telugu. తెనుగు విద్య or మాట The *Telugu* language. నీకు తెనుగు వస్తున్నదా? Do you understand *Telugu?* తెనుగువాడు A Telugu man. తెనుగది A Telugu woman.

తెంచడం *v. a.* తెంచుతూ। తెంచి. To break. It is only applicable to rope, string or thread. తాడు తెంచడం To *break* a rope.

తెప్ప *sub.* తెప్ప। తెప్పలు. Commonly called a *cattamaran,* constructed of one or two long pieces of light wood and used by fishermen, when they go out to catch fish with the hook. తెప్ప is also the name for *small pieces of wood* on which the Indians sometimes swim across rivers,

when rivers are suddenly swollen by rains.

తెప్పించడం *v. a.* తెప్పిస్తూ। తెప్పించి. To cause to bring.

తెప్పించబడడం *v. a.* తెప్పించబడుతూ। తెప్పించబడి. To cause to be brought.

తెప్పించుకోవడం *v. a.* తెప్పించుకుంటూ। తెప్పించుకుని. To dispose oneself to bring: that is, yourself to bring. ఆ వెనక తెప్పించుకుంటాను I *shall bring* it, by and by.

తెప్పున *adv.* Quickly.

తెమడ *sub.* తెమడ। తెమడలు. Phlegm. అతనికి పైత్యంచేత చాలా తెమడ వస్తూవున్నది The bile causes a great quantity of *phlegm,* to come from him.

తెర *sub.* తెర। తెరలు. A bed curtain that is hung down before the women's apartments, in the houses of the Indians. దోమ తెర A mosquito curtain. రోగపు తెరలు The returns of a sickness. వాన తెరలు The return of rain.

తెరవడం *v. a.* తెరుస్తూ। తెరిచి. To open, as applied to the mouth and eyes. కళ్ళు, నోరూ తెరవడం To *open* the eyes and mouth. N. B. In all other cases the verb తియ్యడం is used. Such as తలుపు తియ్యి *Open* the door.

తెరిచిన *adj.* Open. N. B. This word is used in all senses. తెరిచిన నోరు An *open* mouth. తెరిచిన తలుపు An *open* door. తెరిచిన పెట్టె An *open* box.

తెరిపి *sub.* తెరిపి। తెరువులు. A cessation: a suspension; figuratively, a disclosure. అతని పని అంతా తెరిపికింద వచ్చినది The whole of his business is brought to a stand. ఆ సంగతులు వారికి తెరిపి చెయ్యి Make a *disclosure* of those circumstances to them. తెరిపి కావడం To *cease;* to *leave off.* వాన యింకా తెరిపి అయినది కాదు The rain has not yet *ceased.*

తెరువు *sub.* తెరువు। తెరువులు. A way: a road; a manner; a means. హైదరాబాదు వెళ్ళే తెరువులో దొంగలు వారిని కొట్టినారు Thieves over-powered them on *the way* to Hyderabad.

వాడికి బ్రతుకు తెరువు యేమీ లేదు He has no *means* of support: that is, no *way* of livelihood.

తెలకపిండి *sub.* తెలకపిండి. (No plural.) The grounds or sediment of the oil plant, after the oil has been expressed from it.

తెలగా *sub.* తెలగా। తెలగాలు. A Telugu: that is, a *man* of the *Telugu caste.* తెలగావాడు Item. తెలగది A *Telugu* woman. తెలగాకులం The *Telugu* caste.

తెల్లవారగట్ల *sub.* తెల్లవారగట్ల। తెల్లవారగట్లలు. Day break. తెల్లవారి Item.

తెలిగించడం *v. a.* తెలిగిస్తూ। తెలిగించి. To render into Telugu. ఆ మాట తెలిగించి చెప్పు Speak that word in the *Telugu.*

తెలియడం *v. n.* తెలుస్తూ। తెలిసి. To understand. అనేక వర్తమానములు నాకు తెలిసినవి I *understand* many particulars. అతను చెడ్డవాడున్నూ, లంచం తింటాడనీ నాకు తెలిసినది I *know* him to be a bad man, and one who takes bribes. అతను చేసిన పని నాకు బాగా తెలిసినది కాదు I do not rightly *comprehend,* what that man has been about.

తెలియ చెయ్యడం *v. a.* తెలియచేస్తూ। తెలియచేసి. To inform; to tell; to make known. రాజు తాము యిక్కడికివస్తామని తెలియచేసినారు The Rajah has *informed* me, that he was coming here. ఆ మాటలు అతనికి తెలియచేసినావా? *Have* you *made* those circumstances *known* to him?

తెలివి *sub.* తెలివి। తెలివులు. Understanding; intellects. అతని మాటలు విచారిస్తే మంచి తెలివి వున్నట్టుగా అగపడ్డది If you judge by his language, he appears to be a man of good *intellects.*

తెలివిమాలిన తనం *sub.* తెలివిమాలిన తనం। తెలివిమాలిన తనములు. Stupidity. అతను తెలివిమాలిన తనంచేత వుద్యోగం పోగొట్టుకున్నాడు Owing to his *stupidity*, he is left without employ.

తెలుకులవాడు *sub.* తెలుకులవాడి। తెలుకులవాళ్ళు. An oil man.

తెలుపు *sub.* తెలుపు। తెలుపులు. Whiteness.

తెలుసుకోవడం *v. a.* తెలుసుకుంటూ। తెలుసుకొని. To learn or be informed. అక్కడికి వెళ్లి ఆ సంగతి యేలాగంటిదో అతన్ని తెలుసుకో Go to him and procure *information* of that circumstance.

తే

తేగ *sub.* తేగ। తేగలు. The sprout from the palmyra nut, when first put in the ground.

తేట *sub.* తేట। తేటలు. Clearness; pureness. తేట నీళ్ళు *Clear* water. మజ్జిగ తేట is a term given to the water that swims on the top of butter-milk. తేట ముఖం A *clear, handsome* countenance.

* తేన్చడం *v. a.* తేనుస్తూ। తేన్చి. To eruct, deemed so extremely vulgar amongst Europeans, is practised by all ranks of Indians without considering it and far from meaning it to be uncivil or disrespectful. They deem it rather the reverse.

తేనుపు *sub.* తేనుపు। తేనుపులు. The act of eructing; an *eructation.*

తేనె *sub.* తేనె। తేనెలు. Honey. తేనె పట్టు or తుట్టె A *honey comb* తేనెటీగ A *bee.*

తేబడడం *v. p.* తేబడుతూ। తేబడి. To be brought.

తేలడం *v. a.* తేలుతూ। తేలి. To float; to right; to adjust. పడవ యేటిమీద తేలుతున్నది The boat is *afloat* upon the river. ఆ పని బాగా తేలినది That business has got *righted* or *adjusted.* ఆ మనిషి చెరువులో మునిగి తరువాత తేలినాడు That man dived to the bottom of the tank and is up and *afloat* again. లెక్క మొత్తం తేలడం To *sum up* the total of an account.

తేలిక *adj.* Light; not heavy; easy; in another sense, *vulgar* or *low.* ఆ కర్ర మహా తేలిక That wood is *very light.* తేలిక పని An *easy* business: that is, *not difficult.* It also means a *low transaction.* తేలిక మనిషి A *mean* character.

తేలిక మాటలు *Mean, low* words.

తేలి *sub.* తేలి। తేలిలు. An oil man; the *oil rent*. తేలి గుత్త An oil farm.

తేలు *sub.* తేలు। తేళ్లు. A scorpion. తేలు కుట్టడం To *sting*, as a *scorpion*.

తేవడం *v. a.* తెస్తూ। తెచ్చి. To bring; to fetch. తోటమాలి విస్తరించి పండ్లూ, కూరలూ తెచ్చినాడు. The gardener *has brought* a vast quantity of fruit and vegetables. నా టోపీ తే *Bring* my cap.

తై

తైనాతు *adv.* A revenue term, signifying *attached to* and *acting with*. నా తైనాతున నూరుమంది శిపాయీలు వున్నారు I have got a hundred sepoys *along with me*.

తైలం *sub.* తైలపు। తైలములు. Oil. It is properly, the Sanskrit name for oil and when it is used in Telugu it is considered to mean medicine because medicines are usually mixed up with oil, for outward application in India.

తొ

తొక్క *sub.* తొక్క। తొక్కలు. The skin or peal of fruit.

తొక్కడం *v. a.* తొక్కుతూ। తొక్కి. To step upon or into any thing. నీకాలికి మన్ను వున్నదిగనక ఆ తివాశీ తొక్కకు Your feet being dirty, dōn't *step upon* that carpet. ఆ మిరియపు నారు అతను తొక్కినాడు గనక చచ్చిపోయినది He has *trampled* down that chilly plant and it has died in consequence. గుర్రం తొక్కడం To *step out*, as a horse. మనిషి తొక్కడం To *step*, as a man. The verb తొక్కడం is used for the *beating* or *pounding* of the jonnaloo, of oil seeds, and of a small

grain called *sedzaloo* (సజ్జలు) and certain fruits.

తొగరు *sub.* తొగరు। తొగర్లు. A red die; one of the various shades produced from the chay root. Turbans and thread for making borders are died with it.

తొట్టి *sub.* తొట్టి। తొట్లు. A tray, sometimes formed of clay, sometimes of wood, out of which the cattle when they come home and enter the house, get their water or mashes prepared for them.

తొట్ల *sub.* తొట్ల। తొట్లలు. A cradle for children, commonly swung by hooks from the roofs of houses in India.

తొడ *sub.* తొడ। తొడలు. The thigh.

తొడగడం *v. a.* తొడుగుతాను। తొడిగి. To dress; to put on clothes. అతను తెల్ల బట్టలు తొడుక్కున్నాడు He is *putting* on clean *clothes.*

తొడిమె *sub.* తొడిమె। తొడిమెలు. A stalk. జామపండి తొడిమె మహా కొద్ది The guava fruit has a very short *stalk.*

తొన *sub.* తొన। తొనలు. The clove or division in particular fruits. ఆ పనసపండి తొనలలో నాకు కొన్ని యియ్యి Give me some of the *cloves* of that jack fruit.

తొంగడం *v. n.* తొంగుతాను। తొంగి. Peeping; prying.

తొంగుండడం *v. n.* తొంగుంటాను। తొంగుండి. To lay down; to recline. పరుండడం Item.

తొండ *sub.* తొండ। తొండలు. A blood-sucker; a species of reptiles of the lizard kind, very common in India.

తొండం *sub.* తొండపు। తొండములు. The trunk of an elephant. ఏనుగ తొండం Item.

తొందర *sub.* తొందర। తొందరలు. Disturbance; trouble; vexation. నేను యీ పనిచేత మహా తొందరలో వున్నాను, నాతో మాట్లాడకు This business gives me great *trouble,* do not speak to me!

తొమ్మన్నూరు *adj.* Nine hundred.

తొమ్మిది *adj.* Nine. తొమ్మిది నూర్లు *Nine* hundred.

తొంబై *adj.* Ninety. తొంబైవది. The *ninetieth.*

తొయ్యడం *v. a.* తోస్తూ। తోసి. To propel; to push; to shove. బోయీలు పాలకీ బొంగు పట్టుకుని తోసినారు The boys held the palanquin by the bamboo and *pushed* it on. అతణ్ని మెడ పట్టుకుని అవతలికి తోసినారు They laid hold of him by the cuff of the neck and *pushed* him out.

తొరట *sub.* తొరట। తొరట్లు. A cavity; a hollow. చెట్టు తొరట The *hollow* of a tree. పండ్ల తొరట The *hollow* in fruit: that is when eaten into by birds or insects. This word is not applicable in any other sense.

తొలకరి *sub.* తొలకరి। తొలకర్లు. The spring.

తొలగడం *v. a.* తొలగుతూ। తొలగి. To step aside; to get out of the way; to abstain.

తొలవడం *v. a.* తొలుస్తూ। తొలిచి. To clean or rinse; to bore. బొక్క తొలవడం To bore a hole. Figuratively ఉద్యోగం నిమిత్తం తొలవడం To bore or pester for an employment.

తొలి *sub.* తొలి। తొలులు. A perforation or hole through any thing. వడ్లవాడు కర్రకు తొలి చేసినాడు The carpenter has *bored* a *hole* in the wood. తొలి Means the *first* or a *prior*. తొలినాడు The *first* day. తొలిమాట The *first* word.

తో

తో *pre.* With; to; unto. అతను నాతో కూడా వచ్చినాడు He came *along with* me. అతనితో మాట్లాడు Speak *to* him. అది నానా మందితో వెళ్తుంది She goes *to* a variety of people. దానితో వెళ్ళినాడు He went *to* her: that is, he had connexion *with* her. వారు నూరుమందితో మాట్లాడుతూ వున్నారుగాని వకరితో కాదు They were not speaking to one, but to one hundred.

తోక *sub.* తోక। తోకలు. A tail. ఆ పెద్దపులితోక మహా పొడుగు That tiger has a very long *tail*. తోకచుక్క A *comet*.

తోకచుక్క *sub.* తోకచుక్క। తోకచుక్కలు. A comet; literally,

the *tail* of a *star*: as we (Englishmen) would say, a *tailed star*.

తోచడం *v. a.* తోస్తూ, తోచి. To think; to conjecture; to conceive. అతను రేపటి రోజున వస్తాడని తోస్తున్నది I *think* he will come to-morrow. అతను చెడ్డవాడని నాకు తోచదు I *don't conceive* him to be a bad man.

తోట *sub.* తోట, తోటలు. A garden. మామిడి తోట A mango *garden*. అరటి తోట A plantain *garden*. తోటకూర *Garden* vegetable. తోటమాలి A *gardener*.

తోటా *sub.* తోటా, తోటాలు. A squib or cracker; a *cartridge*. ఆ పిల్లకాయలు పెద్దవీధిలో చాలా తోటాలు కాలుస్తూ వున్నారు Those children are letting off a great number of *crackers* in the high street. ఆ లడాయిలో శిపాయీలకు తోటాలు చాలకపోయినవి In that battle, the troops became short of *cartridges*.

తోడడం *v. a.* తోడుతూ, తోడి. To draw up or wind. నీళ్లు తోడడం To *draw* water. నూలు తోడడం To *wind* thread.

తోడు *sub.* తోడు, తోళ్లు. A companion; an associate. రాత్రి అయితే తోడులేనిది యింటికి వెళ్ళడానకు జడుస్తాడు If at night time he had no *companion* on the way, he would be afraid to go home. నేను వెళ్లిన దిక్కుకల్లా రామస్వామి నాకు తోడు వస్తాడు Wherever I go, Ramaswamy comes along with me as my *companion*.

తోడుకోవడం *v. n.* తోడుకుంటూ, తోడుకుని. To curdle. పాలు తోడుకోవడానకు కొంచెం చల్ల వెయ్యి Put some butter-milk into the milk to make it *curdle*.

తోడేలు *sub.* తోడేటి, తోడేళ్లు. A wolf.

తోపు *sub.* తోపు, తోపులు. A grove, usually called *tope* in India. The name of a *purple die*, produced from the *chaya root* or *shaya-root*. తోపు also means *a push* with the hand, against anybody or thing. చింత తోపు A tamarind *tope*. తాటి తోపు A palmyra *tope*. తోపు చాయ A *purple*

turban. నన్ను వక తోపు తోసినాడు He gave me a *push*.

తోమడం *v. a.* తోముతూ। తోమి. To rub down. వొళ్లు తోమడం To *rub* the body with the *hand*. గుఱ్ఱాన్ని తోమడం To *hand-rub* a horse, as is practised in India. బల్ల తోమడం To *rub* the table. N. B. It is frequently used for beating a person. వాణ్ని తోము *Beat* that fellow.

తోరమల్లి చెక్క *sub.* తోరమల్లి చెక్క। తోరమల్లి చెక్కలు. A false diamond.

తోలడం *v. a.* తోలుతూ। తోలి. To drive; to drive away. పశువులను పొలంలోకి మేతకు తోలినారు They have *driven* the cattle to the field to graze. చేనుమీద పిట్టలను తోలండి *Drive away* the birds from the grain.

తోలివెయ్యడం *v. a.* తోలివేస్తూ। తోలివేసి. To drive away. ఆ మనిషిని మా యింటిలోనుంచి తోలివెయ్యి *Drive* that man *away* from my house.

తోలు *sub.* తోలు। తోళ్లు. Leather.

తోవ *sub.* తోవ। తోవలు. Road; way. ఆవూరికి తోవ నాకు చూపించు Show me the *road* to that village.

తోసివెయ్యడం *v. a.* తోసివేస్తూ। తోసివేసి. To turn or push out. vide తొయ్యడం.

ద

దక్కడం *v. n.* దక్కుతూ। దక్కి. To secure; to appropriate to one's use; to save. వాడు సంపాదించుకున్న సొమ్ము అంతా వానికి దక్కినది He has *saved* the whole of what he has *acquired*. వాడు తిన్నది యేమో వానికి దక్కినది: కొదవది అంతా తీసుకొని పోయినారు All that he had dissipated was *appropriated* to himself: the rest they took from him.

దగా *sub.* దగా। దగాలు. Deceit; trick; dishonesty; chicanery. నా సొమ్ములో శానా దగా చేసినాడు He has played a number

of *tricks* with my money. అతను మహా దగా మనిషి He is a man full of *tricks*: that is, a very slippery fellow.

దగ్గర *adv.* Near; with. నాదగ్గర లేదు It is not *with* me: that is I have *not* got *it*. నాదగ్గర నిలుచో Stand *near* me.

దగ్గు *sub.* దగ్గు। దగ్గులు. A cough. నాకు దగ్గు పట్టినది I have got a *cough*.

దట్టం *sub.* దట్టపు। దట్టములు. Thickness. ఆ బట్టలో పోగు దట్టం బాగా వున్నది There is great *closeness* of thread in that cloth. దట్టపు అడివి A *thick* jungle.

దత్తత *sub.* దత్తత। దత్తతలు. An adoption.

దత్తుడు *sub.* దత్తుడి। దత్తులు. One adopted. దత్తున్ని చేసుకోవడం To adopt. చిన్నవాణ్ని దత్తున్ని చేసుకోవడానకు నానా కుట్రలు చేస్తూ కాకుండా పట్టివున్నారు They have intrigued so very much *in adopting that child* that they have prevented it from taking effect.

దద్దరడం *v. n.* దద్దరుతూ। దద్దరి. To feel alarmed; to startle; to be confounded. అతను కానిపని చేస్తూవుండగా పెద్దమనుష్యులు వస్తే దద్దరినాడు Being about something wrong, the appearance of his superiors *confounded* him.

దంచడం *v. a.* దంచుతూ। దంచి. To pound or bruise; to beat. They *bruise* or *pound* the paddy grain in large wooden mortars, with heavy sticks four feet long, one end being armed with an iron ring, to make it into rice. Chunam is also mixed and beat up with the same kind of sticks, when made into a consistence for use. సున్నం దంచడం To *beat up* chunam. వడ్లు దంచడం To *beat* paddy into rice. ఆ మనిషిని మహా దంచినారు They have *bruised* that man exceedingly.

దంట *adj.* A pair; couple; twins. దంట పళ్లు Fruit in *pairs*. దంట పిల్లలు *Twins*. దంట పడడం To *league*; to *combine*; to be *coupled*; to *join*. ఫితూరీఖోర్లతో దంట పడివున్నాడు He is in *league* with the plunderers: that is, *coupled* with them.

దండ *sub.* దండ। దండలు. A garland. పుష్పాల దండ A *garland* of flowers. దండ చెయ్యి The *round part* of the arm.

దండన *sub.* దండన। దండనలు. Punishment; chastisement.

దండం *sub.* దండపు। దండాలు. A salutation, commonly called a *dundum*, which is made to the idol by all Hindoos who approach it. It is done by placing the palms of the hands one against the other, and raising them to the forehead. This salutation is exacted by Brahmins from all inferior castes, as an obeisance or submission to caste and is practised by one brahmin to the other, in the way of common salutation.

దండించడం *v. a.* దండిస్తూ। దండించి. To chastise.

దండు *sub.* దండు। దండ్లు. A camp; a force. హైదరాబాదులో విస్తరించి దండు కూడినది A very large *force* has been assembled at Hyderabad. ఆ శిపాయీలు దండుకు వెళ్లుతున్నారు Those sepoys are going *to camp*.

దండుగ *sub.* దండుగ। దండుగలు. A fine; forfeiture; seizure. అతను తప్పు చెయ్యకపోయినా అతనిదాపున దండుగ పుచ్చుకున్నారు They levied a *fine* upon him, though he committed no fault. దండుగ తగలడం To be *oppressed*.

దంతం *sub.* దంతపు। దంతములు. A tooth; commonly applied to the *large teeth* at the back of the jaw. దంతం is called *ivory*. దంతపు నొప్పి The *tooth ache*. బాజారులో దంతం విస్తరించి ఖరీదు చేసినారు They have bought up a large quantity of *ivory* in the bazaar.

దఫా *sub.* దఫా। దఫాలు. A time; an interval. నేను వకదఫా, రెండు దఫాలు ఆ యింటికి వెళ్లివుంటిని I have gone *once* or *twice* to that house.

దబ్బనం *sub.* దబ్బనపు। దబ్బనములు. A packing needle.

దబ్బపండు *sub.* దబ్బపంటి। దబ్బపళ్లు. The fruit usually called the *dubbakaya*. It is about double the size of a large orange

and sour to the taste. The Indians make pickle of it. దబ్బకాయ is the name of it when it is *unripe*.

దబాయించడం *v. a.* దబాయిస్తూ, దబాయించి. To threaten. మమ్మున దోచుకుంటామని దబాయించినాడు He *threatened* to plunder me. ఫితూరీ దబాయించడానకు వక కుంపిణీ శిపాయీలను పంపించినారు They sent a company of sepoys to *suppress* the troubles.

దబ్బున *adv.* Quickly; hastily.

దమ్మిడీ *sub.* దమ్మిడీ, దమ్మిడీలు. A quarter of a dub; five cash.

దంపడం *v. a.* దంపుతూ, దంపి. To beat or bruise. vide దంచడం.

దంపతులు *sub.* దంపతుల. (No singular.) A man and wife; bride and bridegroom, commonly termed a *couple*. యీవేళ మాయింటికి వారు దంపతులు యిద్దరూ వచ్చినారు That *couple* came both to my house to-day.

దంపు *sub.* దంపు, దంపులు. A beating; a bruising. వడ్లదంపు నిమిత్తం కూలివాళ్లను తీసుకుని రా Bring the coolies for the *beating* of the paddy.

దయ *sub.* దయ, దయలు. Favour; affection; kindness. దొరగారి దయ నామీద లేదు I have lost the gentleman's *favour*. దయ చెయ్యడం To *favour*; to *oblige*; to *concede*. మా మనవి దయ చేసినాడు He has *granted* my *request*.

దయ్యం *sub.* దయ్యపు, దయ్యాలు. A demon; an evil spirit. ఆ మనిషిని దయ్యం పట్టినందున దాన్ని వదలకొట్టడానకు చెప్పుదెబ్బలు కొట్టినారు The *evil spirit* having laid hold of that man, they beat him with slippers in order to expel it.

దరఖాస్తు *sub.* దరఖాస్తు, దరఖాస్తులు. A revenue term, signifying a *proposal* or *offer* for a rent or farm. దరఖాస్తు చెయ్యడం To make *proposals*.

దర్శనం *sub.* దర్శనపు, దర్శనములు. The *presence*: that is to say, *audience* or *visit*. అతను తమ దర్శనానకు రావడానకు కోరుతున్నాడు He is desirous of being admitted into your *presence*: that is to make a *visit*. దర్శనం చెయ్యడం To obtain *audience* or

to *visit.*

దర్బారి *adj.* A revenue term, signifying *of* or *belonging to durbar.* దర్బారి ఖర్చు *Durbar* expenses. By this is meant, the particular *expense* of a *cutcherry.*

దరిజీ *sub.* దరిజీ। దరిజీలు. A tailor.

దరిద్రుడు *sub.* దరిద్రుడి। దరిద్రులు. A man in extreme want. అన్న వస్త్రాలకు లేక ఒక దరిద్రుడు నా వద్దికి వచ్చినాడు A *poor wretch,* wanting both victuals and clothes, came to me.

దరోబస్తు *adv.* A revenue term, signifying *entirely* or *without exception.* తాలూకా దరోబస్తు లెక్కలు The *whole* of the accounts of the district.

దలాలి *sub.* దలాలి। దలాలిలు. Brokerage or the office of a broker. దలాలి చెయ్యడం To act as *broker.* దలాలి మాటలు *Deceitful* words.

దలాలు *sub.* దలాలు। దలాళ్ళు. A broker; an agent. This name is given to a description of people, found in the bazaars of large towns, ready to assist buyers and sellers, in settling the price of purchases made there. వస్తువులు ఖరీదు చేసి యిప్పించడ ముకు యిప్పుడు బాజారులో శానామంది దలాళ్ళు వున్నారు There are a great many *dallaals* or *agents* just now in the bazaar, to settle the price of the articles purchased there. యీ సరు కుల ఖరీదు కట్టడానకు ఒక దలాలును పంపించు Send a *dallaal* or *broker* to settle the price of these articles.

దవ్వ *sub.* దవ్వ। దవ్వలు. Pith; the soft part of wood. యీ తాటి చెట్టులో అంతా దవ్వ కాని చేవ లేదు This palmyra tree is full of *pith* and has no proper substance.

దవడ *sub.* దవడ। దవడలు. The jaw. దవడ నొప్పి A pain in the *jaw.*

దవాలి *sub.* దవాలి। దవాలిలు. A belt. తోలు దవాలి A leathern *belt.* పట్టు దవాలి A silk *belt.*

దశ *sub.* దశ। దశలు. A period of ten years; *good fortune.* ఆ రాజు యెన్ని దశలు భాగ్యము అనుభవించినాడు? How many

dashes or *periods* of *ten years* has that Rajah enjoyed his *fortune?* గ్రహ దశ The *period* or *revolution* of the planets.

దస్తకు *sub.* దస్తకు। దస్తకులు. A revenue term, signifying an *order* or *pass.*

దస్ఖత్ *sub.* దస్ఖత్। దస్ఖత్‌లు. Signature; sign manual. దస్ఖత్ చెయ్యడం To *sign.*

దస్త్రం *sub.* దస్త్రపు। దస్త్రములు. A revenue term, signifying the *public document* of a district or of an office. కచేరి దస్త్రాలు The *records* of the *cutcherry.*

దస్తా *sub.* దస్తా। దస్తాలు. A quire, containing twenty-five sheets of paper. అంబుల దస్తా A *bundle* of arrows, perhaps called so, because *twenty-five* of them go to a *bundle.*

దస్తావేజు *sub.* దస్తావేజు। దస్తావేజులు. A revenue term, signifying a *document.*

దస్తు *sub.* దస్తు। దస్తులు. A revenue term, signifying the *collections.*

దస్తూరు *sub.* దస్తూరు। దస్తూర్లు. Custom; manner. దస్తూరు ప్రకారం Agreeable to *custom.*

దహనం *sub.* దహనపు। దహనములు. This word is applied to the burning of a corpse, according to the funeral rites of the Hindoos. యీవేళ మా బంధువుడు ఒకడు చనిపోయినాడు గనక దహనంచేసే నిమిత్తం వెళ్ళుతాను A relation of mine having died to-day, I go to see the *body burnt.*

దళసరి *adj.* Thick; opaque. దళసరి కాగిదం *Thick* paper.

దక్షిణం *sub.* దక్షిణపు. (No plural.) The south. నేను దక్షిణాది వెళ్ళుతున్నాను I am going to the *southward.*

దా

దాఁకొనడం *v. n.* దాఁకొంటూ। దాఁకొని. To meet; to approach; to encounter. రెండు దండ్లూ పోట్లాడడానకు దాఁకొన్నవి The two

armies have *met* for battle. దసరా పండుగ దాకొంటూ వున్నది The time of the Dassara feast is *approaching*.

దాఖలు *sub.* దాఖలు. (No plural.) A revenue term, signifying the *delivery* of money or other thing. దాఖలు చెయ్యడం To *deliver*. దాఖలు కావడం To be *delivered*; to *arrive*. యీ వూరికి నిన్న దాఖలు అయినాను I *arrived* in this town yesterday.

దాగడం *v. n.* దాగుతూ। దాగి. To abscond; to disappear. దొంగలు కైదులోనుంచి పారిపోయి యెక్కడనో దాగినారు The thieves having escaped from confinement are *concealing* themselves somewhere.

దాగలి *sub.* దాగలి। దాగళ్ళు. An anvil.

దాచడం *v. a.* దాస్తూ। దాచి. To conceal; to secret; to hide; to take care of. దొంగలు తీసుకునిపోయిన వస్తువులు తమదగ్గిర లేవనిచెప్పి యెక్కడనో దాచినారు The thieves having *hid* the goods, that they had taken somewhere, denied that they had got them. యీ వస్తువు నీ పెట్టెలో జాగ్రతగా దాచు Take this thing and *take care* of it in your box.

దాటడం *v. a.* దాటుతూ। దాటి. To jump; to vault; to *cross a river*. కృష్ణ దాటడం To *cross* the river Kistnah or Krishna. గోడ దాటడం To *jump* over or *clear* a wall.

దాటించడం *v. a.* దాటిస్తూ। దాటించి. To cause one to cross a river.

దాటు *sub.* దాటు। దాట్లు. A jump.

దాణా *sub.* దాణా। దాణాలు. This is usually called *gram* and is given to horses in India instead of *corn*. It is a species of pulse.

దాత *sub.* దాత। దాతలు. A charitable, liberal person. అతను మహా దాత। వచ్చినవారికి అన్నం పెట్టుతున్నాడు। వస్త్రాలు యిస్తున్నాడు। పెళ్ళిండ్లు చేయిస్తున్నాడు He is a very *charitable* man; whoever comes to him, he gives victuals and clothes to them and gets them married.

దానం *sub.* దానవు। దానములు. Charity; gift. యీ వేళ రాజా పది ఆవు

ఆవు దానం చేశినాడు This day the Rajah *gave* away ten cows in *charity*. దాన పట్టా A *written grant*, sometimes engraved on copper, making over a *charitable gift*. దానం చెయ్యడం To be *charitable*.

దాపు *adv*. Near; along with. నా దాపున అతను కొంత సొమ్ము బదులు పుచ్చుకున్నాడు He borrowed some money *from me*: that is, *from* money that was *with me*. అతని దాపుకు నిన్న వెళ్లివుంటిని I went and stayed near him yesterday.

దాయాది *sub*. దాయాది। దాయాదులు. A relation. మా దాయాదులు అంతా పోగు అయి మా మిరాసీ ఆక్రమించుకున్నారు My *relations* having combined against me, have defrauded me of my patrimony. The proper word is దాయాదుడు.

దాయి *sub*. దాతి। దాతులు. An anvil. vide దాగలి.

దాయా *sub*. దాయా। దాయాలు. A wet-nurse, generally called *ammah*.

దారి *sub*. దారి। దార్లు. A road; figuratively, conduct and ability. ఆ వూరికి దారి యేది? Which is the *road* to that village? వాడి దారి బాగుండనందుచేత వాణ్ని కైదులో వేసినారు His *conduct* not being proper, he has got himself put in prison. దార్లు కొట్టడం To rob on the *high-way*.

దారుణం *sub*. దారుణపు। దారుణములు. Fear: atrocity; cruelty; oppression. ఫితూరీవాండ్లు యిండ్లు తగలబెట్టడం, మనుష్యులను చంపడం మొదలయిన దారుణాలు చాలా చేస్తూవున్నారు The plunderers are burning houses, killing people and committing various other acts of *cruelty*. దారుణపు మనిషి A *cruel* man.

దాల్చిని *sub*. దాల్చిని। దాల్చినిలు. Cinnamon.

ద్వాపరం *sub*. ద్వాపరపు। ద్వాపరములు. A particular name given to one of the *Hindoo ages* also called ద్వాపరయుగం.

ద్వారం *sub*. ద్వారపు। ద్వారములు. A door way; a gateway. ద్వార బంధం The *top part* of a *door* frame. In India there is seldom any thing more in the houses of the Indians than

the top frame and the threshold, the rest being wall.

దావా *sub.* దావా। దావాలు. A claim; a cause of complaint. దావా చెయ్యడం To prefer a complaint.

దాసన పువ్వు *sub.* దాసన పువ్వు। దాసన పువ్వులు. The red flower: that is commonly called the *shoe flower*.

దాసీ *sub.* దాసీ। దాసీలు. A female slave.

దాసిరావడం *v. n.* దాసివస్తూ। దాసివచ్చి. To come near; to approach. ఆ దండు దాసి వస్తూవున్నది That force is *approaching* nearer. దా దాసి రావడం Item.

దాహం *sub.* దాహపు। దాహాలు. Thirst; drought; figuratively, drink. దాహం కావడం To be *thirsty*. నేను గుఱ్ఱంమీద సవారీ అయి రావడంచేత నాకు చాలా దాహం అయినది Having returned from my ride, I feel myself extremely *thirsty*. నాకు కాస్త దాహం యిప్పించు Give me something to *drink*.

దాళింబ పండు *sub.* దాళింబ పంటి। దాళింబ పళ్లు. The pomegranate. దానిమ్మ పండు Item.

ది

దిక్కు *sub.* దిక్కు। దిక్కులు. A quarter or direction; protection. ప్రపంచపు నాలుగు దిక్కులు The four *quarters* of the world. అతణ్ని పోషించడానకు యెవరూ దిక్కులేరు There are none to whom he can refer for *protection*. దిక్కుమాలినవాడు A *helpless* man, who has no where to go to.

దిగడం *v. n.* దిగుతూ। దిగి. To alight. గుఱ్ఱంమీదనుంచి దిగడం To *alight* from a horse. వాడమీదనుంచి దిగడం To *land* from a ship. పాలకీలోనుంచి దిగడం To *get out* of a palanquin.

దిగ దియ్యడం *v. n.* దిగ దీస్తూ। దిగ దీశి. To decrease; to grow less; to get down.

దిగబడడం *v. n.* దిగబడుతూ। దిగబడి. To remain; to be left behind. కడుపు దిగబడడం To miscarry or have an abortion.

దిగుమతి *sub.* దిగుమతి। దిగుమతిలు. Disembarking; landing. ఆ సామాను దిగుమతి యింకా కాలేదు The *landing* of those things has not as yet been effected. దిగుమతి వస్తువులు Goods for *importation.* దిగుమతి చెయ్యడం To *land*; to *import.*

దిగువ *adv.* Down; below. దిగువకు రావడం To come down; to descend.

దిగులు *sub.* దిగులు। దిగుళ్ళు. Cowardice; fear; alarm. పోట్లాడేటప్పుడు దిగులుచేత పారిపోయినాడు He ran away in the middle of the battle, from *cowardice.* దిగులు పడడం To be *frightened*; to *take alarm.* పెద్ద పామును చూచి దిగులుపడ్డాడు He got *frightened,* at seeing a large snake. దిగులు పెట్టడం To *impose fear*; to *frighten*; to *terrify.* అతనిమీద ఫిరియాదు చేస్తానని అతనికి చాలా దిగులు పెట్టినాడు He *terrified* him greatly, by threatening to complain of him.

దిట్ట *adj.* Clever; stout; able. అతను చదువులో మహా దిట్ట He is very *able* in studies. అతను పోట్లాటకు మహా దిట్ట He is a *stout* man in battle. దిట్టతనం *Cleverness*; *ability.* దిట్ట పర్చడం To *perfect*; to *make proper.*

దిడ్డి *sub.* దిడ్డి। దిడ్లు. A back door or passage. దిడ్డి వాకిలి A *back passage.* దిడ్డి తలుపు A *back door.* ఆ తోటకు నాల్గు దిడ్లు వున్నవి There are four *small doors* to that garden.

దిద్దడం *v. a.* దిద్దుతూ। దిద్ది. To correct; to erase; to rectify; to adorn. నకలులో తప్పులు దిద్దడం To *correct* mistakes in a copy. ఆ చక్కని చిన్నదానిని ఆటకు వెళ్ళడానకు దిద్దుతూ వున్నారు They are *adorning* that pretty little girl, to prepare her for the nautch.

దినం *sub.* దినవు। దినములు. A day; time. నేను అనేక దినములు ఆ వూళ్లో వుండి వుంటిని I had been for a long *time* resident in that village. ఈ దినం మంచి దినం కాదు This *day* is not a good *day*: that is, it does not possess a good omen.

దించడం *v. a.* దించుతూ। దించి. To set down; to take down.

పాలకీ దించడం To *set down* the palanquin. వస్తువును దించడం To *take down* any thing.

దిలాసా *sub.* దిలాసా। దిలాసాలు. Comfort; encouragement. యీ పని చెయ్యడానకు నాకు యేమీ దిలాసా లేదు The performance of this task deprives me of all *comfort*. దిలాసా చెయ్యడం To *comfort* or *encourage*. దిలాసా యివ్వడం To *give comfort*.

ద్విభాషి *sub.* ద్విభాషి। ద్విభాషులు. An interpreter; a dubash. This word has usually been called దొబాషి the term given to a numerous class of Indians who, sometimes rising from poverty, but generally educated for the office with the greatest care, have for a long period back flourished as the avowed agents, the advisers, and chief resort of gentlemen in office or in authority. But the title and occupation of these people, tho' not entirely extinct, is getting daily out of vogue. ద్విభాషితనం The office of *dubash*.

దివాలా *sub.* దివాలా। దివాలాలు. Bankruptcy. దివాలాకోరు A *bankrupt*. దివాలా తియ్యడం To *become bankrupt* or to *declare* oneself *bankrupt*. అతను యిచ్చిన బదుళ్లు తిరిగీ వసూలు కానందున దివాలా తీసినాడు His debts not coming in, he has declared himself *bankrupt*.

దివిటీ *sub.* దివిటీ। దివిటీలు. A flambeau or torch such as is used at feasts, commonly called a *mashall*. They are made up of old rags, having a stick through the centre and an iron ring to compress the end, being fed with oil when lighted. Travellers use them for the journey at night. vide మషాలు.

దివ్వె *sub.* దివ్వె। దివ్వెలు. A lamp. vide దీపం.

దిసమొల *sub.* దిసమొల। దిసమొలలు. Nakedness; bareness. దిస మొల వాడు A *naked* man. దిస మొల ది A *naked* woman.

దీ

దీనత *sub.* దీనత। దీనతలు. Wretchedness; miserableness.

దీనుడు *sub.* దీనుడి। దీనులు. A poor, wretched object.

దీపం *sub.* దీపపు। దీపాలు. Light. దీపావళి పండుగ గనక విస్తారంగా దీపాలు పెట్టినారు It being the *Deepavaly* feast, they have crowded the place with *lamps.* ఆ యింట్లో యింకా దీపం వెలిగించలేదు They have not yet lit the *lamp* in that house. దీపం పెద్దచెయ్యడం To *put out* a *light.*

దీప్తి *sub.* దీప్తి। దీప్తులు. A light; brightness; a glare. సూర్యదీప్తి or సూర్యుని దీప్తి The *light* of the sun. చంద్ర దీప్తి or చంద్రుని దీప్తి The *light* of the moon. దీపపు దీప్తి. The *light* of a lamp. వజ్రాల దీప్తి The *brilliancy* of diamonds.

దీవించడం *v. a.* దీవిస్తా। దీవించి. To bless. నేను బాగుండేటట్టుగా నన్ను తమరు దీవించండి *Give* me your *blessing,* that I may prosper.

దీవెన *sub.* దీవెన। దీవెనలు. A blessing. పెద్దలయొక్క దీవెన మేలుకు హేతువు అవుతున్నది The *blessings* of our superiors may be called the source of our prosperity.

దు

దుకాణం *sub.* దుకాణపు। దుకాణాలు. A shop. కోమట్లు దుకాణాలు వేసినారు The banians have set up their *shops.* దుకాణదారుడు A *shop-keeper.*

దుక్కి *sub.* దుక్కి। దుక్కులు. A ploughing. మా పొలంలో వకదుక్కి దున్నినాము I have gone one *ploughing* over my field. దుక్కి వర్షం One *fall* of *rain*: that is, sufficient properly to soak a ploughed field.

దుఃఖం *sub.* దుఃఖపు। దుఃఖములు. Unhappiness; affliction. సుఖ దుఃఖములు అందరికీ వుంటవి We are all subject to happy and

unhappy hours. దుఃఖపడడం To *become afflicted.*

దుడుకు *adj.* Mischievous; wicked. మహాదుడుకు చిన్నవాడు A very *wicked* boy.

దున్నడం *v. a.* దున్నుతూ, దున్ని. To plough.

దుప్పటి *sub.* దుప్పటి, దుప్పట్లు. The name of the cloth, sometimes of muslin, which the Indians throw loosely over them, and often tie round their bodies. పక్క దుప్పటి A *cloth* for *sleeping* on or a *sheet.*

దుప్పి *sub.* దుప్పి, దుప్పులు. A spotted deer. దుప్పి పిల్ల A *young deer* or *fawn.*

దుబ్బు *sub.* దుబ్బు, దుబ్బులు. A tuft or bunch. గడ్డి దుబ్బులు A *tuft* of grass. తోటకూర దుబ్బు A *bunch* of greens. దుబ్బుతల or వెంట్రుకలు A *tufty head* of hair.

దుమ్ము *sub.* దుమ్ము, దుమ్ములు. The bone at the joint; dust.

దుమ్ముల గొండి *sub.* దుమ్ముల గొండి, దుమ్ముల గొండ్లు. The hyena.

దుంప *sub.* దుంప, దుంపలు. Vegetables; roots. పెండలపు దుంప The *yam.* చిలగడపు దుంప The *sweet-potato.* బంగాళా దుంపలు The name given to the *Europe potato* because they have usually been brought from Bengal.

దుయ్యడం *v. a.* దూస్తూ, దూసి. To bare; to strip: to make naked. This word is applied principally to the stripping a branch of its leaves, by drawing it through the hand, so that the leaves are forced off. So, of any other article, in this way. కత్తి దుయ్యడం To *draw* a sword. వర దుయ్యడం Item.

దురద *sub.* దురద, దురదలు. An itching. పయిత్యంచేత దద్దుర్లు లేచి వొళ్ళంతా దురద పట్టినది The bile has produced *lumps* upon the whole of my body, which cause a great *itching.* దురద పెట్టడం or పెట్టడం To *itch.*

దురదృష్టం *sub.* దురదృష్టము, దురదృష్టాలు. Misfortune.

దుర్న్యయం *sub.* దుర్న్యయము, దుర్న్యయాలు. Wickedness; depravity.

యీదేశంలో చాలా దుర్నయాలు జరుగుతూ వున్నవి A great many *depravities* are practised in this country.

దుర్మార్గం *sub.* దుర్మార్గపు। దుర్మార్గాలు. Wickedness; bad way. వాడు దుర్మార్గం యింకా వదిలినాడు కాడు He has not yet forsaken his *wickedness.* దుర్మార్గుడు A *vicious* man.

దురాయీ *sub.* దురాయీ। దురాయీలు. *Doorye*: a term of speech, implying the *protection* or *power* of some superior *authority*, invoked in a man's behalf. అతను నాయింటికి వచ్చి చాలా హంగామా చేస్తే కుంపిణీ దురాయీ పెట్టి నానుగాని మన్నాయించినాడు కాడు He came to my house and committed great disturbances and tho' I called out the Company's *doorye*, he would not mind me.

దురాశ *sub.* దురాశ। దురాశలు. Avarice; covetousness.

•దులపడం *v. a.* దులుపుతూ।దులిపి. To shake off; to divest. తివాశిమీది దుమ్ము దులపడం To *shake* the dust *off* a carpet. చెట్టుకాయలు దులపడం To *shake* a tree for the fruit.

దువ్వడం *v. a.* దువ్వుతూ। దువ్వి. To comb. తల దువ్వడం To *comb* the hair or adjust it. పేలు దువ్వడం To *comb* the head, to free it from vermin or lice.

దువ్వెన *sub.* దువ్వెన। దువ్వెనలు. A comb.

దుస్తు *sub.* దుస్తు। దుస్తులు. A suit. దుస్తు బట్టలు A *suit* of clothes.

దూ

దూట *sub.* దూట। దూటలు. The interior substance of the plantain tree, which being soft and considered of a cooling and also of a diuretic nature, is frequently dressed up in curries by the Indians.

దూడ *sub.* దూడ। దూడలు. A calf. పెయ్య దూడ A cow *colf* or female. కోడె దూడ A bull *calf* or male.

దూది *sub.* దూది (No plural.) Cotton. దూది తోకడం or దూదేకడం

To clean *cotton.* దూదేకులవాడు A cotton *cleaner.*

దూరడం *v. a.* దూరుతూ। దూరి. To get through or into. దొంగ కన్నంలో దూరినాడు The thief has got *through* the hole. మేము నీపని చెయ్యలేకపోయినామని మమ్మును దూరవద్దు You must not *attack* or *reproach* me for not having succeeded in your business.

దూరం *sub.* దూరపు। దూరములు. Distance. యీ వూరికీ ఆ వూరికీ యెంత దూరం? What is the *distance* between this village and that? దూరపు బంధువులు *Distant* relations: that is, *not near* of kin. దూరపు వూరు A *distant* village. దూరంగా *Distantly* or *distant.* దూరంగా వుండడం To stay at a *distance.*

దూలం *sub.* దూలపు। దూలములు. A beam. యింటి దూలం The *beam* of a house.

దె

*దెప్పడం *v. a.* దెప్పుతూ। దెప్పి. To rate; to chide hastily and vehemently. వీధిలో యిద్దరు పోట్లాడుతూ వుండి వాళ్లు చేసిన పనులు వకర్ని వకరు దెప్పినారు Two people while quarrelling in the street, the one *rated* the other.

దెబ్బ *sub.* దెబ్బ। దెబ్బలు. A blow; a stroke with a stick or hand. ఆ బందివాణ్ణి బెత్తంతో ముప్పై దెబ్బలు కొట్టినారు They gave that prisoner thirty *strokes* of a *rattan.* దెబ్బలు తినడం or తగలడం To *receive blows* or to *get beat.* దెబ్బలు కొట్టడం To *give strokes* or *blows.*

దే

*దేకడం *v. n.* దేకుతూ। దేకి. To creep or move slowly and feebly.

దేంద్రవాడు *sub.* దేంద్రవాని। దేంద్రవాళ్ళు. A particular description of the weaver caste of Indians.

దేవత *sub.* దేవత। దేవతలు. A deity: the general name given to the multiplicity of the *beings* worshipped by the Hindoos, whose names and pre-eminence are regulated and understood by those who follow Shasters.

దేవాంగుడు *sub.* దేవాంగుని। దేవాంగులు. A weaver. vide దేండ్రవాడు.

దేవాలయం *sub.* దేవాలయపు। దేవాలయములు. A pagoda or place of worship of the Hindoos.

దేవుడు *sub.* దేవుడి। దేవుళ్ళు. God; the supreme being.

*దేవులాడడం *v. a.* దేవులాడుతూ। దేవులాడి. To search; to dive. చీకట్లో దేవులాడడం To *search* in the dark. నీళ్ళలో దేవులాడడం To *dive* and *search* in the water.

దేశం *sub.* దేశపు। దేశములు. A country or district. తూర్పుదేశం The Northern *country* (Northern Circars). బందరు దేశం The *district* of Masulipatam.

దేశస్థుడు *sub.* దేశస్థుడి। దేశస్థులు. The native of a country. తూర్పు దేశస్థుడు A *native* of the Eastward country.

దేహం *sub.* దేహపు। దేహములు. The body. నా దేహంలో బాగులేదు My *body* is out of order.

దో

దొడ్డ *adj.* Good; excellent; proper; fine. మహా దొడ్డ దొర A most *excellent* master. దొడ్డ సొమ్ము A *rare* or *excellent* property.

దొడ్డి *sub.* దొడ్డి। దొడ్లు. A backyard to a house, usually termed *compound* in India. It comprises the ground for kitchen and out-offices. దొడ్డి means also a *carpenter's square.* దొడ్డి కాళ్ళు is a term given to men with *square legs*: what is in English termed *bow-legged.* The *frame* of a window or door when *newly put* in is also called దొడ్డి. A turner's lathe is also named దొడ్డి.

దోన *sub.* దోన। దోనలు. A waterfall; a cascade.

దొన్నె *sub.* దొన్నె। దొన్నెలు. A cup made with leaves. దొన్నె కట్టడం To make a cup.

దొంగ *sub.* దొంగ। దొంగలు. A thief. దొంగిలడం To *steal*; to *embezzle*. తానేదార్లు సర్కారు దస్తులోనుంచి విస్తారం సొమ్ము దొంగిలినారు The *tanadars embezzled* a great deal of the Circar's money under their charge.

దొప్ప *sub.* దొప్ప। దొప్పలు. Leaves made into a cup. vide దొన్నె.

దొర *sub.* దొర। దొరలు. A master; a lord; a superior. యీ యింటి or యీ యింటికి దొర యెవరు? Who is the *master* of this house? పెద్ద దొర has usually been the name given to the *head authority* of any place, such as a *chief* formerly was. పిన్న దొర or చిన్నదొర is the name given to the *second* in *power*.

దొరకడం *v. a.* దొరుకుతూ। దొరికి. To obtain; to procure; to get. ఆ వర్తకంలో విస్తారం లాభం దొరికినది I *have got* considerable profit by that merchandise.

దొరికించుకోవడం *v. a.* దొరికించుకుంటూ। దొరికించుకుని. To apprehend; to secure. దొంగలను దొరికించుకోగలందుకు పదిమంది బంట్రోతులను పంపించినాము I have sent ten peons, in order to *apprehend* the thieves.

దో

దోచుకోవడం *v. a.* దోచుకుంటూ। దోచుకుని. To plunder; to rob. కొందరు సంసార్లను తోవలో దొంగలు దోచుకున్నారు The thieves have *plundered* some family people on the road.

దోనె *sub.* దోనె। దోనెలు. A *doney.* The name of the small vessels employed for the coasting trade by the merchants of India. దోనె is the name of *boats* of various dimensions, used for crossing rivers. దోనె means, further, a *weaver's beam.* దోనె is also a *wooden spout.* నీళ్ల పాత్ర దోనె A *water spout.* In this last sense the word is Sanskrit.

దోపడం *sub.* దోపుతూ। దోపి. To thrust in; to insert. ఆ యింటికి యెక్కడెక్కడ పోయిన దిక్కున గడ్డి దోపు *Thrust* some straw *into* the different places of that house, where it is wanted.

దోపు *sub.* దోపు। దోపులు. Robbery; plundering. vide దోపుడు.

దోపుడు *sub.* దోపిడి। దోపుళ్ళు. Robbery; theft. దోపిడి సామాను *Stolen property.* దోపుడు గాడు A *plunderer.*

దోమ *sub.* దోమ। దోమలు. A mosquito; the gnat of Europe, but much bigger. దోమ తెర *Mosquito* curtain.

దోశిలి *sub.* దోశిలి। దోశిళ్ళు. A technical term meaning as much as *two handfuls.* ఆ మనిషి అడుక్కోవడానకు వస్తే దోశిటి నిండా బియ్యం పెట్టినాము That man having come to beg, I gave him a *doshily* full of rice. It is applied to the practice of giving certain *handfuls* of grain, at the gathering of the crops, to Brahmins and others entitled to the privilege. దోశిటి దప్పికి Handful of drink. This expression proceeds from the practice of the poorer Indians, to hold the hands up to the mouth, into which water is poured for drinking.

దోషం *sub.* దోషపు। దోషములు. A sin. చీమను చంపడం బహు దోషం To kill an ant is a great *sin.* దోషం చెయ్యడం To *commit sin.*

దోషి *sub.* దోషి। దోషులు. A sinner.

దోసకాయ *sub.* దోసకాయ। దోసకాయలు. A cucumber.

దౌ

దౌడు *sub.* దౌడు। దౌళ్ళు. A sudden attack or surprise. ఫితూరి ళ్లోర్లు వూళ్ళమీదికి దౌడువచ్చి తగలపెట్టినారు The plunderers made a *sudden attack* on the villages and set fire to them.

దౌలతు *sub.* దౌలతు। దౌలతులు. Riches; prosperity.

ధ

ధనం *sub.* ధనపు। ధనములు. Species; money.

ధనియాలు *sub.* ధనియాలు. (No singular.) Coriander seeds.

ధర *sub.* ధర। ధరలు. Price; rate. యీ వస్తువుల ధర బాజారులో యేలాగున వున్నది? What is the *price* of these articles in the bazaar?

ధర్మం *sub.* ధర్మపు। ధర్మములు. Charity; liberality; generosity. రాజా నూరు వరహాలు ధర్మం చేసినాడు The Rajah made a gift of one hundred pagodas in *charity.* జడ్జీవారు ఆ పని ధర్మం చొప్పున తీర్చినారు The Judge has settled that matter according to justice. ధర్మకర్త *Off-spring* or *dispenser* of *charity* and *justice.* ధర్మశాస్త్రం The *Dharma shaster* of the Hindoos, which is referred to by our Indian Courts of Law in all doubtful cases of caste or religion, regarding the Hindoos.

ధరావతు *sub.* ధరావతు। ధరావతులు. A deposit. అతను రెండు కిస్తీల పైకం కుంపిణీ ఖజానాలో ధరావతు వుంచినాడు He made a *deposit* of two *kists* in the Company's treasury.

ధరి *sub.* ధరి। ధర్లు. The side of a river or of the sea. యేటి ధరి A *river side.* సముద్రపు ధరి The *sea side* or the *shore.* This word ought properly to be written దరి.

ధరించడం *v. a.* ధరిస్తూ। ధరించి. To bedeck; to adorn. నగలు ధరించడం To *bedeck* with jewels. పువ్వులు ధరించడం To *adorn* with flowers.

ధరించుకోవడం *v. a.* ధరించుకుంటూ। ధరించుకుని. To adorn or ornament oneself.

ధ్వని *sub.* ధ్వని। ధ్వనులు. Sound; report. మనిషి ధ్వని The human *voice.* ఫిరంగీ ధ్వని The *report* of a gun. బాజారు ధ్వని The *noise* in a market, chiefly the *confused voices* of people

there. ధ్వని చెయ్యడం To make a *noise* or a *report.* ప్రతిధ్వని An *echo.*

ధా

ధాతువు *sub.* ధాతువు। ధాతువులు. The pulse. అతని ధాతువు వడిగా నడుస్తూ వున్నది గనక జ్వరం వచ్చినట్టు తోచినది His *pulse* beats very quick ; I think he has got a fever. ధాతువు కొట్టుకోవడం। ఆడడం or నడవడం The *pulse* to beat. ధాతువు చూడడం To feel the pulse. ధాతువు మహా కొట్టుకున్నది The *pulse* beats uncommonly quick. This word is also written, but erroneously దాతువు.

ధాన్యం *sub.* ధాన్యపు। ధాన్యములు. Grain in general : principally paddy. కందులు, మినుములు, వులవలు మొదలైన ధాన్యాలు తెచ్చినాను I have brought red gram, black gram, horse gram and various other kinds of *grain.*

ధారం *sub.* ధారపు। ధారములు. Sewing-thread, such as tailor's make use of. ధారపు బంతి A ball of *thread.* Properly దారం.

ధి

ధిక్కరించడం *v. a.* ధిక్కరిస్తూ। ధిక్కరించి. To retort; to gain-say ; to contradict. బంట్రోతును బందరు వెళ్ళుమంటే నన్ను ధిక్కరించినాడు I told the peon to go to Bunder, to which he gave a *retorting* reply.

ధు

ధుముకడం *v. a.* ధుముకుతూ। ధుముకి. To jump or spring. Properly దుముకడం.

ధుముకు *sub.* ధుముకు। ధుముకులు. A jump or spring with both feet on the ground. Properly దుముకు.

ధూ

ధూళి *sub.* ధూళి। ధూళులు. Dust. యింట్లో ధూళి The *dust* in the house. రోడ్లో ధూళి The *dust* in the road.

ధై

ధైర్యం *sub.* ధైర్యపు। ధైర్యములు. Boldness; venturesomeness; daring. పెద్దపులి దగ్గరకు వచ్చినప్పటికీ అతనికి మహా ధైర్యం వున్నది గనక పారిపోలేదు Altho' a royal tiger came near him, being very *courageous* and *bold*, he did not run away from him (tiger). ధైర్యంగా *Courageously*.

న

నక్క *sub.* నక్క। నక్కలు. The jackal. కొంక నక్క The name given by the Indians to a small animal of the shape of our English fox, but much smaller, and of the same colour as the jackal: that is, the *fox* of India. ***Konkah Nackah*** is more generally applied to the *Fox*.

నక్కడం *v. n.* నక్కుతూ। నక్కి. To hide; to be concealed. ఆ దొంగ గోడకింద నక్కినాడు That thief *hid* himself close under the wall.

నకలు *sub.* నకలు। నకళ్లు. A copy. నకలు వ్రాయడం To *copy*. నకలు వ్రాయించడం To get *copied*. నకలు వ్రాయించుకోవడం To cause to be *copied*.

నక్షి *sub.* నక్షి। నక్షీలు. *Nakshee*: a term adopted from the Persian and made use of by goldsmiths, to express the ***ornamental*** and ***minuter parts*** of their work. It is also applied to ***showy work*** in painting, done by the Moochy people. నక్షీ చెక్కడం To make *fine* or *finical work*. నక్షీ

వ్రాయడం To draw a picture in *miniature, with exactness.*

నక్కు *sub.* నక్కు। నక్కులు. A lump or mass of iron. యినప నక్కు Item. తాటి చెట్టుకు నక్కులు పెట్టడం This phrase is used for *notches* made in palmyra trees by carpenters, to prove their fitness for being cut.

నగ *sub.* నగ। నగలు. A jewel or gold ornament, usually called *joys* by Europeans in India. Also, the *double loads* on bullocks, when they are skins of oil, of grease, or of cotton. The *long-gown* worn by Dubashes is also called so. నగలు చెయ్యగలందులకు నూరు వరహాలు కంసాలివాడికి యివ్వడమైనది I have given one hundred pagodas to the goldsmith, to make up into *joys.* యీవేళ తూర్పునుంచి పది నేతి నగలు వచ్చినవి Ten *loads* of ghee arrived this day from the Eastward.

నగదు *sub.* నగదు। నగదులు. Ready money. కిస్తీకిందను సగం నగదు, సగం హుండీలూ తెచ్చినారు They brought half in *ready money* and half in bills, on account of their *kists*.

నజరు *sub.* నజరు। నజర్లు. A present, usually termed *Nuzzur*. నజరు యివ్వడం To make a present.

నటాయిలు *sub.* నటాయిలు। నటాయిళ్ళు. An amble or ambling. నటాయిలు తొక్కడం To amble. నటాయిలు తొక్కించడం To cause to amble.

నడ *sub.* నడ। నడలు. A *nadda*: a small kind of boat used on rivers, generally to receive and land cargoes from large vessels.

నడక *sub.* నడక। నడకలు. A walk. ఆ గుర్రపునడక బాగా వున్నది That horse has a good *walk*.

నడత *sub.* నడత। నడతలు. Conduct. నడితి Item. vide నడవడి.

నడపడం *v. a.* నడుపుతూ। నడిపి. To continue; to preserve. కుంపినీవారు మా మొకాసాలు తిన్నగా నడుపుతూ వున్నారు The Company *continue* my *mokassas* without any interruption.

నడుము *pre.* Betwixt; between. మా యిద్దరి నడుము యేమి వ్యాజ్యం

వున్నది? What cause or dispute is between you two? ఆ దోవ నడుమ Midway on that road.

నడవ *sub.* నడవ। నడవలు. A passage in a house or from house to house.

నడవడం *v. a.* నడుస్తూ। నడిచి. To walk; to proceed. యీవేళ ఆ వూరినుంచి నేను నడిచి వచ్చినాను I *walked* from that town to this place, to-day. ధాతువు నడవడం To beat, as the pulse. తిన్నగా నడవడం To behave properly. వ్యతిరేకంగా నడవడం To *act* with disobedience. యీ మొఖాసా నలభై సంవత్సరముల నుంచి నా కింద నడుస్తూ వున్నది This mokassa has been *going on* under me, for this forty years past.

నడవడి *sub.* నడవడి। నడవళ్లు. Conduct; behaviour.

నడ్డి *adj.* Bent; crooked. నడ్డి ముక్కు A dented nose: that is, a *flat* nose. నడ్డి నడుము *Hollow* backed.

నడికట్టు *sub.* నడికట్టు। నడికట్లు. A waist-band.

నడిపించడం *v. a.* నడిపిస్తూ। నడిపించి. To cause one to walk; to continue; to preserve. ఆ చిన్నవాడు యేడాదివాడు అయినప్పటికిన్ని నడిపించుకుని వచ్చినారు They have *made* that child *walk*, although he is only one year old. అతను నిర్ణయించిన జీతం మాకు నడిపిస్తూవున్నాడు He has *continued* me the allowance, which he appointed for me.

నడిపించుకోవడం *v. a.* నడిపించుకుంటూ। నడిపించుకుని. To cause another to persevere in or undertake a thing.

నడుము *sub.* నడుము। నడుములు. The waist or the middle. నడుము నొప్పి A pain in the *reins*, sometimes termed the *lumbago*. నా యిల్లు వీధినడుము వున్నది My house is in the *middle* of the street.

నత్త *sub.* నత్త। నత్తలు. The small shell-fish called *muscles*.

నత్తి *sub.* నత్తి। నత్తులు. Stammering or hesitation in speech. అతనికి మాట్లాడేటప్పుడు నత్తి వస్తుంది That man has a *stammering* in his speech.

నది **sub.** నది। నదులు. A river. నది దాటడం To cross a river.

నన్నూరు *adj.* Four hundred. రెండు నన్నూర్లు యెనమన్నూరు Twice ***four hundred*** makes eight hundred.

నంజు **sub.** నంజు। నంజులు. The term given by the Indians to ***the pains*** which commonly succeed a severe illness and which is considered by them as a disorder in itself.

నంజుడు **sub.** నంజుడు। నంజుళ్ళు. Meat of any kind.

నంబరు **sub.** నంబరు। నంబర్లు. A number.

నపుంసకత్వం **sub.** నపుంసకత్వపు। నపుంసకత్వములు. Impotency.

నపుంసకుడు **sub.** నపుంసకుడి। నపుంసకులు. An impotent man.

నఫా **sub.** నఫా। నఫాలు. Profit; gain; advantage. యీ పనిలో అతనికి చాలా నఫా వచ్చినది He has got a great deal of *profit* in this business. Pronounced *nuffaa.*

నమ్మకు **sub.** నమ్మకు। నమ్మకులు. Salt. నమ్మకు మహాళ్ళు The *salt* pans. నమ్మకు పురోఖ్తు The sale of *salt.*

నమ్మడం *v. n.* నమ్ముతూ। నమ్మి. To trust; to confide; to rely on. అతను న్యాయం చేస్తాడని చాలా నమ్మినాను He being noted for his justice, I *entirely relied* on him.

నమలడం *v. a.* నములుతూ। నమిలి. To chew; to masticate; to gnaw. తమలపాకులు నమలడం To *chew* betel. పొగాకు నమలడం To chew tobacco.

నమస్కారం **sub.** నమస్కారపు। నమస్కారాలు. This is an expression used by one Brahmin to another, on meeting together, when they at the same time make the *dundum.* This is seldom practised by the other castes, unless by ***Raatsavaars*** or ***Kshatriyas*** who are reckoned the next caste to the Brahmins.

నమ్మిక **sub.** నమ్మిక। నమ్మికలు. Confidence; dependence. నమ్మిక అయిన *Trust-worthy*; *faithful.*

నమ్మించడం *v. a.* నమ్మిస్తూ। నమ్మించి. To cause confidence or give assurance.

నయము *sub.* నయపు। నయములు. A state of improvement in health; any *proper state* of *things.* అతనికి యీనాటికి వరకు ఆ సంకటం నయం కాలేదు He is not to this time in *a good state of health* from his sickness. బజారులో ధాన్యపు ధర కాస్త నయంగా వున్నది Grain has got rather a *proper price* again: that is, *cheap.*

నరకడం *v. a.* నరుకుతూ। నరికి. To wound; to cut with a weapon. ఆ మనిషి తల నరికినారు They *cut off* that man's head. ఆ తోటలో నలుభై తాటిచెట్లు నరికినారు They have *felled* forty palmyra trees in that garden. కొమ్మలు నరకడం To *cut off* branches.

నరకం *sub.* నరకపు। నరకాలు. The place of future punishment: that is, *hell.* పాపాత్ములు నరకానకు పోతారు Those who have committed sins will go *to hell.*

నర *sub.* నరపు। నరములు or నరాలు. A vein.

నరుకు *sub.* నరుకు। నరుకులు. A cut; a wound. నరుకులు తగలడం To *receive wounds.*

నల్ల *adj.* Black. నల్లకుక్క A *black* dog. నల్లమందు *Opium.* నల్లవాడు also నల్లనివాడు A *black-man*: an *Indian.* నల్ల జీలకర్ర *Black* cumin seeds.

నలక *sub.* నలక। నలకలు. Dust or any small particle. కంట్లో నలక Dust or dirt in the eye.

నలగడం *v. n.* నలుగుతూ। నలిగి. To become crushed or bruised. వాడి కాలు బండికిందపడి నలిగినది His leg got under the wheel and was crushed. పుష్పాలు నలగడం Flowers to *wither.*

నలచడం *v. a.* నలుస్తూ। నలిచి. To rub; to squeeze. vide నలపడం.

నలచదరం *v. a.* నలచదరపు। నలచదరములు. A square. ఆ బల్ల నలచదరం కాదు That board is not *square.* నలచదరపు మేజా బల్లలు *Square* tables.

నలపడం *v. a.* నలుపుతూ। నలిపి. To squeeze; to compress; to rub. నిమ్మకాయలు నలిపి రసం తియ్యి *Squeeze* the juice out of

limes. వంటికి పిండి నలుస్తున్నాడు He is *rubbing* his body with powder. N.B. The Indians are accustomed first to rub oil over their bodies, to remove which, they use flour made of a small grain called *pessaloo* or *green gram* and also rice flour, mixed in warm water. చెవులు నలపడం To *pull* the ears.

నలభై *adj.* Forty. నలభై గుఱ్ఱాలు. *Forty* horses. నలభై మంది *Forty* people. నలభైయోది The *Fortieth*. Properly నలుభై.

నల్లమందు *sub.* నల్లమందు। నల్లమందులు. Opium. నల్లమందు తినేవాడు A man addicted to taking *opium*. నల్లమందు పుచ్చుకోవడం To use *opium*.

నలవడం *v. a.* నలుస్తూ। నలిచి. To squeeze. vide నలపడం.

నల్లి *sub.* నల్లి। నల్లులు. A bug. నల్లి కుట్టడం A bug to bite.

నల్లికళ్లపాము *sub.* నల్లికళ్ళపాము। నల్లికళ్ళపాములు. The name of a small reptile of the lizard kind, thin and slightly made, with a red tail, very harmless in its nature.

నలుగురు *sub.* నలుగురి. (No plural.) Four people. నలుగురు వచ్చి మమ్మును దోచుకున్నారు *Four fellows* came and plundered me. నలుగురు మనుషులు యీ వూరికి సంత నిమిత్తం వచ్చినారు *Four people* came to this town, on account of the fair.

నలుతుము *sub.* నలుతుము। నలుతుములు. నాలుగు తూములు. This word is a contraction of *four tooms*. అయిదు నలుతుములు పుట్టెడు Five *nalltooms* make one *candy*.

నలుపు *sub.* నలుపు। నలుపులు. Black; blackness. యెంత వుతికినా ఆ బట్ట నలుపు వదలలేదు No washing seems able to take the *blackness out* of that cloth.

నలుసు *sub.* నలుసు। నలుసులు. Dust or dirt. vide నలక.

నవ్వడం *v. n.* నవ్వుతూ। నవ్వి. To laugh.

నవాతు *sub.* నవాతు। నవాతులు. White loaf-sugar.

నవాసాగరం *sub.* నవాసాగరపు। నవాసాగరములు. Sal-ammoniac.

నవ్వు *sub.* నవ్వు। నవ్వులు. A laughter or a laugh. అతను యీ

మాటలు అన్నందున విస్తారం నవ్వువచ్చినది When he spoke these words, it occasioned great *laughter*.

నశించడం *v. n.* నశిస్తూ। నశించి. To go to ruin or be destroyed. అతని కుటుంబం అంతా నశించినది The whole of his family has *gone* to *destruction*.

నష్టం *sub.* నష్టపు। నష్టములు. Loss; detriment. యీ సంవత్సరం పంట తక్కువ అయినందున నాకు చాలా నష్టం వచ్చినది The crops having failed this year, it has *caused* me great *loss*. నష్టం కావడం To lose; to expire. యీ సంవత్సరం వారి యింట్లో పదిమంది నష్టమైనారు Ten people have *died* in their house this year. నష్టమును పొందడం To *suffer loss*.

నక్షత్రం *sub.* నక్షత్రపు। నక్షత్రాలు. A star. యీవేళ ఆకాశంమీద నక్షత్రాలు బాగా అగపడడంలేదు Just now, the sky does not show the *stars* clearly.

నా

నా *pro.* Nominative singular of the personal pronoun *My*. నాది Mine.

నాకడం *v. a.* నాకుతూ। నాకి. To lick up. ఔషధములో తేనె పోసుకుని నాకుతూ వున్నాడు He has mixed honey in the physic and is *licking it up*. కుక్క విస్తరి నాకుతున్నది The dog is *licking* the *vistery*, that is, the *leaves sewn together*, on which Indians eat their victuals.

నాగలి *sub.* నాగటి। నాగండ్లు. A plough. నాగటి కర్రు A *plough share*. నాగటి చాలు The *furrow* made by a *plough*. ఆ నాగలి బాగా దిగుతుంది That *plough* holds well in the ground.

నాగవాసం *sub.* నాగవాసపు। నాగవాసములు. The staple for a hasp. నాగవాసానికి గొళ్ళెం తగిలించి తాళంవెయ్యి Fix the hasp on the *staple* and lock the padlock upon it.

నాచు *sub.* నాచు। నాచులు. The weed of lakes. The sugar

refiners in India, after having boiled the coarse sugar and cooled it in pots, apply this weed to the surface, to draw off the watery particles and to whiten the sugar.

నాటడం *v. a.* నాటుతూ, నాటి. To transplant.

నాట్యం *sub.* నాట్యపు, నాట్యములు. A *nautch*: that is, the *dance* of the women called *dancing girls*, according to the fashion of the people of Asia. నాట్యం చెయ్యడం To *nautch*. నాట్యం చెయ్యడానకు బోగంవాళ్లు వచ్చినారు The dancing girls are come for the purpose of *nautching*.

నాటు *sub.* నాటు, నాటులు. This word is applied to any *town* or *out place* from which things come in for a principal town. Hence, it is generally applied to *weaving towns*, because the cloth is commonly sent in from the country to the *cusbah* town.

నాటుకోవడం *v. n.* నాటుకొంటూ, నాటుకొని. To flourish, after being transplanted. ఆ మొక్కలు నాటుకొన్నవి Those young plants *flourish*.

నాడి *sub.* నాడి, నాళ్లు. The pulse; a vein. నాడి ఆడుతూ వున్నది The *pulse* beats. నాడిమీద నరుకు తగిలి దిప్పరించి రక్తం కారుతూ వున్నది One of the *veins* has received a cut and the blood flows from it in abundance.

నాడు *adv.* Belonging to; referring to. N. B. This word is used in several senses, all drawing their meaning from this explanation of the word. Such as చిన్ననాడు *During* child-hood. ఆ నాడు At *that time*. రెండో నాడు or మరునాడు The *day after*. నాడు చెప్పితిని I told on *that day*: that is, *referring* to some *particular day*. తూర్పునాడు *Eastward*. వేగి నాడు *Belonging* to the *Vaigy* sect of Brahmins of which there are five or six other descriptions. నాడు మొదలుకొని నేటి పర్యంతం From the beginning of *that period* to the present day. పుట్టిన నాడు

A *birth day.*

నాడెము *sub.* నాడెపు। నాడెములు. Sorting; trying of money. నాణెము Item. బట్టల నాడెము A *sorting* of cloth. బంగారపు నాడెం A *trying* or *judging* of gold. నాడెం చూడడం To *sort* cloth; to *prove* money. *Sorting* is done by feeling the cloth, by examining the threads and texture, and judging in this way of its quality. *Proving* money is done by the *sight* and also by *rubbing* it on the stone used for that purpose called పరకంటి రాయి.

నానడం *v. n.* నానుతూ। నాని. To soak; to steep. అట్టులు పాలలో నానినవి The rice cakes have been *steeped* in milk. ఆ బట్ట రాత్రినుంచీ నీళ్ళలో నానుతూ వున్నది That cloth has been *soaking* in water ever since last night.

నానపడం *v. a.* నానుపుతూ। నానిపి. To bleach.

నానా *adv.* Every way; different ways. నానా విధాలా Item. మమ్మున నానా విధాలా కత్తిరా, హింగామా చేసినాడు He gave me trouble and vexation *in all* manner of ways.

నామకరణం *sub.* నామకరణపు। నామకరణములు. Baptism. అతని కుమారుడి నామకరణం యీ రోజున అయినది His son has been this day *christened.* N. B. Christening among the Hindoos is performed in the house of the parents. The father writes the name of the child with a gold ring, in consecrated rice, previous to which, the child and its parents must go thro' their religious ablutions. After the ceremony of naming the child, the day is spent in rejoicings.

న్యాయం *sub.* న్యాయపు। న్యాయములు. Justice; logic. న్యాయం జరిగించడం or చెయ్యడం To *distribute* or to *do justice.* ఆ శాస్త్రుల్లు కాశిలో పది సంవత్సరములు న్యాయం చదువుకుని వచ్చినాడు That pundit is returned from Cassee or Kasi or Benares, where he has been ten years *studying logic.* న్యాయశాస్త్రం The *art* of *logic.* న్యాయకర్త *Maker* or lord of *justice.*

న్యాయస్థుడు A *just, upright* man.
నాయన *sub.* నాయన। నాయనలు. A father. vide అబ్బ.
నాయుడు *sub.* నాయుని। నాయుళ్లు. Name given to the head inhabitant of a village.
నార *sub.* నార। నారలు. Hemp. It is made from plants and from the branches of various trees in India when used for the coarser purposes. తాటినార Palmyra *hemp.* కొబ్బరి నార Coconut *hemp.* మొగలినార *Kildaira* or Screw pine *hemp.* సాగనార *Hemp* of the aloe leaf. జనపనార The *hemp* of the *jannam* or *jute* or *sunn* plant. This plant is very plentiful in India and yields an abundant produce of excellent *hemp.* గోగునార The *hemp* of the *gogoo* plant.
నారింజపండు *sub.* నారింజపంటి। నారింజపండ్లు. The orange. నారింజ చెట్టు The *orange tree.* నారింజ తోలు or నారింజ పంటి తోలు *Orange peel* or *skin.* నారింజ తొనలు *Pulp* of *oranges,* which is commonly in cloves. నారింజ విత్తులు *Orange pips.* N. B. The same terms are applicable to all fruits of a similar description.
నారు *sub.* నారు। నారులు. The name given to young vegetables and other productions, when fit to be transplanted. ఆ తోటలో విస్తరించి మిరియపునారు పోసినారు They put down a great number of *young* chilly *plants,* in that garden.
నాల *sub.* నాల। నాళ్లు. A horse shoe. గుర్రపు నాళ్ళు Item. నాళ్ళు కట్టడం To put on *shoes* or to *shoe horses.* నాలబందు A *horse-shoer* or *farrier.*
నాలకీ *sub.* నాలకీ। నాలకీలు. This is a description of state palanquins, supposed to have been anciently used only by kings. At present, some Rajahs have them, to add to their splendour on public occasions. They have eight feet, and a sort of canopy like a parasol on the top, there being a cross stick fixed in front and behind, by which they

are carried, instead of a bamboo arched over the whole, as in common palanquins.

నాలిక *sub.* నాలిక। నాలికలు. The tongue. అతను రెండు నాలికల వాడు He is a double *tongued* fellow or a man of *double speech.* మొద్దునాలిక A thick tongue. పలచని నాలిక A glib tongue. N. B. The proper word is నాలుక.

నాలుగు *adj.* Four. నాలుగు వందలు *Four* hundred. నాలుగు వరహాలు *Four* pagodas. నాలుగోది The *fourth.*

నాశనం *sub.* నాశనం। నాశనములు. Destruction; ruin. నాశనం చెయ్యడం To *destroy.*

ని

నికటం *sub.* నికటపు। నికటములు. Force; compulsion. అతని నికటంవల్ల నాకు శ్రమ వచ్చినది He has used measures of *compulsion,* by which I am brought into trouble. నికట పెట్టడం To compel; to use *force.* నికటం చెయ్యడం Item. అతను బంట్రోతులను వప్పగించి చాలా నికటపెట్టినాడు He has placed peons over me and been guilty of great *violence.* నిర్బంధం Item.

నిక్కడం *v.n.* నిక్కుతూ। నిక్కి. To walk erect; to strut; to stretch the head out.

నిచ్చెన *sub.* నిచ్చెన। నిచ్చెనలు. A ladder.

నిజం *sub.* నిజపు। నిజములు. Truth; veracity. నీవు చెప్పినమాట నిజం What you have said is *truth.* అతను నిజం కల మనిషి He is a man of *veracity.* నిజమైన True. నిజమైన మాటలు *True* words.

నిట్టూర్పు *sub.* నిట్టూర్పు। నిట్టూర్పులు. Hard breathing; sobbing. అతను మహా లావుమనిషి గనక లేవలేక నిట్టూర్పులు విడుస్తూ వున్నాడు Being a heavy over-grown man, he can hardly get up and his *breathing* is very *hard* and *difficult.*

నిడివి *sub.* నిడివి। నిడువులు. Length. ఆ స్థలం నిడివి యెంత? పొడుగు

యెంత? What is the *length* and breadth of that place? నిడివిగల *Long*: in opposition to broad.

నిత్యం *adv.* Every day; perpetually. యీ ప్రపంచం నిత్యం కాదు This world is not *for ever*. నేను నిత్యం వస్తాను I will come *every day*.

నిద్ర **sub.** నిద్ర। నిద్రలు. Sleep. రాత్రి నాకు బొత్తుగా నిద్రలేదు I got no **sleep** whatever last night. నిద్ర పోవడం To *go* to **sleep**. పిల్ల నిద్ర పోయినది The child *has gone* to **sleep**. ఆ పిల్లను నిద్ర పొయ్యేటట్టు చెయ్యి Make that child to *go to* **sleep** or *put* the child *to* **sleep**. నిద్ర మబ్బు or నిద్ర మత్తు *Drowsiness*; inclination to sleep. నిద్ర లేపడం To wake a person from sleep. నిద్ర లేవడం Yourself to wake.

నిద్రించడం *v. n.* నిద్రిస్తూ। నిద్రించి. To sleep; to repose. దొర నిద్రిస్తూ వున్నాడు, యింకా లేవలేదు The gentleman has not got up, but is still *sleeping*.

నిన్న *adv.* Yesterday. నిన్న ఆయనను చూచినాను I saw him *yesterday*.

నిండా **sub.** నిండా. (No plural.) Fullness; state of complete measurement. ఆ కూజాలో నిండా నీళ్ళు వున్నవి That *guglet* is *full* of water. అతనికి నిండా కోపం వచ్చినది He got *full of anger*.

నిండుగా *adv.* Full; complete. అతను అన్ని విధాలా నిండుగా వున్నాడు He is *complete* in all respects: that is, in point of quality, family, &c. &c.

నింద **sub.** నింద। నిందలు. Accusation; blame. అతనికి నేరం లేనిదే నింద వచ్చినది He has got *blame* without having committed any fault.

నిందించడం *v. a.* నిందిస్తూ। నిందించి. To blame; to accuse. అతని శత్రువుడి యింటికి నేను తరుచు వెళ్ళినానని నన్ను నిందించినాడు He has *accused* me of frequenting the house of his enemy.

నిప్పు **sub.** నిప్పు। నిప్పులు. Fire: that is, coal or wood lighted for

use. నిప్పు రాజవెయ్యడం To *kindle* a *fire*. అన్నం వండేనిమిత్తం త్వరగా నిప్పు రాజవెయ్యి Make haste to *light* the *fire*, for dressing the victuals. చుట్ట కాలుచుకునేటందుకు నిప్పు తీసుకుని రా Bring some *fire* to *light* the cheroot.

నిబద్ధి *sub.* నిబద్ధి। నిబద్ధులు. Truth. vide నిజం.

నిభాయించడం *v. a.* నిభాయిస్తూ। నిభాయించి. To suffer; to endure. యీ వూళ్ళో అన్నవస్త్రాలు లేకపోతే నేను నిభాయించలేను Without clothes or victuals, I can no longer *endure* my situation in this village.

నిమకళా *sub.* నిమకళా। నిమకళాలు. Remainder. vide నిలువ.

నిమ్మపండు *sub.* నిమ్మపంటి। నిమ్మపళ్లు. A lime.

నిమూనా *sub.* నిమూనా। నిమూనాలు. A model or sample. This, in India, we term *muster*. మరి వకనగ చెయ్యడానకు వకనగ కంసాలికి నిమూనా యిచ్చినాను I gave a *joy* to the gold smith, as a *model* or *muster* by which to make another.

నిమిత్తం *sub.* నిమిత్తపు। నిమిత్తాలు. Necessity; need; want; purpose; exigence. నీవు యెందునిమిత్తంచేత యిక్కడికి వచ్చినావు? What *exigence* has brought you here? యిది నిమిత్తమై వచ్చినాను This is the *purpose* for which I am come. నీకు యిక్కడ నిమిత్తం లేదు There is no *necessity* for you here. రూపాయీల నిమిత్తం నేను నెల్లూరు వెళ్లినాను I went to Nellore for the *purpose* of getting rupees.

నిముషం *sub.* నిముషపు। నిముషములు. A part of the Telugu hour. It makes 97,200 *nimishums* or *twinklings*. అక్కడికి వెళ్ళి నిముషంలో మళ్ళీ రా Go there and come back in a *twinkling*.

నింపడం *v. a.* నింపుతూ। నింపి. To fill or make full. ఆ కుండలో నీళ్లు నింపు *Fill* that pot with water. నా పెట్టె వరహాలతో నింపినారు They *filled* my chest with pagodas.

నియమించడం *v. a.* నియమిస్తూ। నియమించి. To direct; to require; to appoint. అతణ్ని ఆవూరికి వెళ్ళమని నియమించినాను I have *appointed* him to go to that village. ఆ చిన్నదాన్ని పెండ్లి ఆడ

వశివని నియమించి వుంచినాను I have *appointed* that girl, to be taken care of, in order to be married to me.

నిరఖునామా *sub.* నిరఖునామా। నిరఖునామాలు. A price current. It is usually called the *nerick*. యీ వస్తువు ఖరీదు నిరఖునామాలో యేలాగున వ్రాసినారు? What price have they put down in the *nerick* or *price current* for the value of this article?

నిరంతరం *v. a.* Daily or every day. నేను నిరంతరం తోటకు వస్తున్నాను I come to the garden *every day*.

నిర్ణయం *sub.* నిర్ణయపు। నిర్ణయములు. Agreement; settlement; stipulation. అటువంటి నిర్ణయం నాకు సమ్మతిలేదు Such kind of *agreement*, I do not consent to. రెగ్యులేషనులో వున్న నిర్ణయముల ప్రకారం యీపని జరిగించవలెను This business must be done, agreeable to the *rules* laid down in the regulations. నిర్ణయం చెయ్యడం To *make* a *stipulation*. నిర్ణయంగా *Conformably*; *exactly*: that is, *agreeable* to *stipulation* or *appointment*. నిర్ణయంగా చెప్పు Tell *exactly*.

నిర్ణయించడం *v. a.* నిర్ణయిస్తూ। నిర్ణయించి. To stipulate; to settle; to appoint; to agree to. రేపు పది ఘంటలకు వస్తామని నిర్ణయించినారు They *appointed* and *agreed* to be here to-morrow at ten o'clock. కోర్టుకు ప్రతి సంవత్సరం దసరాపండుగకు ముప్పై దినములు శెలవు యిచ్చేటట్టు నిర్ణయించినారు They have *appointed* thirty days in every year, on account of the *Dassara* feast, for a vacation to the courts.

నిర్మలం *sub.* నిర్మలపు। నిర్మలాలు. Clearness; pureness. నిర్మలపు వస్తువులు పంపించు Send me the things *pure*. నిర్మలమైన స్త్రీ A woman of *purity*. ఆ నీళ్ళ నిర్మలం అనేకమంది చెప్పుకుంటారు Numbers speak of the *clearness* of that water. నిర్మలంగా *Clearly*; *brightly*; *perceptibly*.

నిరుడు *sub.* నిరుటి. (No plural.) Last year; the year before this. నిరుటి సంవత్సరం మా వూరు విస్తారం పండినది My village produced very abundantly *last year*. నిరుటి లెక్కలు Last

year's accounts. అతను యీ వూళ్లోకి నిరుడు వచ్చినాడు He came *last year* into this village.

నిర్మూలం *sub.* నిర్మూలపు। నిర్మూలములు. Extirpation; destruction. ఆ వూరు తగలబడడంచేత బొత్తిగా నిర్మూలం అయినది That village is involved in complete *destruction* from fire.

నిరోగం *sub.* నిరోగపు। నిరోగములు. Health. యీ వూరు వచ్చిన తరువాత అతనికి నిరోగం అయినది After he arrived in this town, he recovered his *health*.

నిలపడం *v. a.* నిలుపుతూ। నిలిపి. To stop; to arrest; to fix; to desist. ఆ గుర్రాన్ని నిలుపు *Stop* that horse. ఆమాట చెప్పిన తరువాత నేను వ్రాయడం నిలిపినాను After making use of that speech, I *stopped* writing: that is, *desisted* from writing. యీవేళ పీర్లను నిలిపినారు To-day they have *fixed up* their *peerloo* or *images*.

నిలవడం *v. n.* నిలుస్తూ। నిలిచి. To stay; to remain. యీ వూళ్లో నిలుస్తాను I shall stay in this town.

నిలుచుండడం *v. n.* నిలుచుంటూ। నిలుచుండి. To stand up.

నిలువ *sub.* నిలువ। నిలువలు. The remainder; a balance of account. నా లెక్క సంబంధం నీవద్ద యెన్ని రూపాయీలు నిలువ వున్నవి? What *balance* of rupees have you, in account with me, in your hands? నిలువ వున్న సామాను యిక్కడికి తీసుకుని రా Bring the *remainder* of those things here. It is commonly written నిలవ.

నివాడా *sub.* నివాడా। నివాడాలు. A revenue term, signifying the *settlement* of the revenue or revenue accounts. నివాడా చెయ్యడం To *make* the *settlement*.

నివాసం *sub.* నివాసపు। నివాసములు. Place of residence. మా నివాసం బందరులో My *place* of *residence* is at Masulipatam or Bundar.

నిశ్చయం *sub.* నిశ్చయపు। నిశ్చయములు. Agreement. vide నిర్ణయం.

నిషేక ముహూర్తం *sub.* నిషేక ముహూర్తపు। నిషేక ముహూర్తములు. Consummation of marriage; completion. అతనికి పెళ్ళి అయిన

మూడు సంవత్సరములకు నిషేక ముహూర్తం అయినది *Consummation* took place after he had been married three years.

నిస్సత్తువ *sub.* నిస్సత్తువు। నిస్సత్తువులు. Weakness; inability. యీ మందు తింటే నిస్సత్తువ వచ్చినది The effects produced by this medicine is *weakness.* మునుపు నాకు మహా నిస్సత్తువ వుండెను। యిప్పుడు గుణంగా వున్నది I used formerly to be subject to great *debility*, but have now got strong again.

నీ

నీ *pro.* Nominative Case, Personal Pronoun. Thy. నీది Thine.

నీచం *sub.* నీచవు। నీచములు. Lowness; without character. అతని పని అంతా నీచంకింద వచ్చినది His business has ended in great *meanness.* అతని యింటికి నేను వెళ్ళితే నన్ను చాలా నీచపుమాటలు ఆడినాడు When I went to his house, he gave me nothing but *low words.* నీచం పెట్టడం or నీచ పరచడం To *despise.* నావద్ద చాలా అబద్ధాలు ఆడినందున అతణ్ని నేను చాలా నీచపెట్టినాను As he told me a great number of lies, I *entertained* a great *contempt* for him. నీచత్వం Item.

నీచుడు *sub.* నీచుని। నీచులు. A low character; a man of a bad reputation. అతను కోమటి అయివుండి శూద్రకూడు తిన్నందున నీచుడైనాడు Being a banian and having eaten victuals with a *sudra*, he is become a fellow without character.

నీటు *sub.* నీటు। నీటులు. Vanity; pride of dress. నీటు మనిషి A *dressy man*; a *coxcomb.* నీటు గల *Coxcomical*; *foppish.*

నీడ *sub.* నీడ। నీడలు. Shade; shelter from the sun. చెట్టు నీడ The *shade* of a tree.

నీతి *sub.* నీతి। నీతులు. Conscience; uprightness. అతనికి మంచి నీతి వున్నది That man has a good *conscience.* నీతి గలవాడు He is a man of *conscientiousness.* నీతి మాటలు Moral discourses.

నీరు *sub.* నీటి। నీళ్లు. Water. It is commonly used in the plural

number. నాకు దాహానకు నీళ్లు యిప్పించు Give me *water*, to quench my thirst. యేటికి క్రొత్తనీరు వచ్చినది or తగిలినది A body of fresh *water* has come into the river. N. B. When water is mentioned in a large quantity, it is put in the singular number and when in small quantities in the plural. నీళ్ళ బుగ్గ A *water bubble*. నీటి వడి A *torrent*. నీళ్ళ జల A *spring* of water.

నీరుల్లి ***sub.*** నీరుల్లి. (No plural.) Onions. బజారులోకి విస్తరించి నీరుల్లి అమ్మ వచ్చినది A great quantity of *onions* came into the bazaar for sale. నీరుల్లి గడ్డలు or పాయలు *Onion* plants. vide వుల్లిపాయ.

నీలగడం *v. n.* నీలుగుతూ। నీలిగి. To strut; to walk proudly; to die. యుద్ధంలో నీలగడం To die in battle.

నీలం ***sub.*** నీలపు। నీలములు or నీలాలు. A sapphire. అతని చెవులను వున్న నీలాలు వేశిన పోగులజోడు మహా కాంతిగా వున్నది The ***sapphires*** in his ear-rings are very bright.

నీలి ***adj.*** Blue. నీలిరంగు. A blue colour. నీలి పాగా A ***blue*** turban. నీలి మందు *Indigo*. నీలి చెట్టు The *indigo plant*.

నీవు *pro.* నీ। మీరు. Thou. నీవు యేమి చేసినావు? What hast ***thou*** done? నీ పుస్తకం *Thy* book. మీరు యెక్కడికి వెళ్ళుతారు? Where are *you* going? నీది *Thine*. మీది *Yours*. ఆ తోట నీది గాని అతనిది కాదు That garden is ***thine*** and not his.

నీళ్ళాడడం *v. a.* నీళ్ళాడుతూ। నీళ్ళాడి. To be in labour; in child-birth or in travail. ఆ చిన్నది నీళ్ళాడి వక కుమారుణ్ని కన్నది That young woman has been ***brought to bed*** and has got a son.

ను

నుదురు ***sub.*** నుదుటి। నుదుళ్లు. The forehead. నుదుటిమీద పచ్చబొట్టు పొడిచినారు They have marked the ***forehead*** with the

green mark.

నున్నని *adj.* Smooth. నున్నని చెక్కిలి A *smooth* cheek.

నున్నూ *conj.* And. It is always coupled to some words in writing. ఆతనూ నేనున్నూ He *and* I. యీవేళా రేపున్నూ To-day *and* to-morrow. The word is properly only written న్నూ.

నునుపు *sub.* నునుపు। నునుపులు. Smoothness. బల్ల నునుపు The *smoothness* of a table. గోడ నునుపు The *smoothness* of a wall. నునుపు చెయ్యడం To *make smooth.* నున్నన Item.

నుంచి *pre.* From; since. నేను అక్కడినుంచి నిన్న వచ్చినాను I came here yesterday *from* thence. యిక్కడినుంచి *From* hence. అక్కడి నుంచి *Thence* or *from* thence. చానా దినముల నుంచి *From* a long period back.

నుయ్యి *sub.* నూతి। నూతులు. A well. ఆ నూతిలో నీళ్ళు యేమీ లేవు That *well* has got no water in it. గాడి నుయ్యి A *well* with a channel to it, made for conveying water into a garden or for cattle to drink out of. వరల నుయ్యి A pot *well.* యిటిక నుయ్యి A brick *well.* రాతినుయ్యి A stone *well.*

నురుగు *sub.* నురుగు। నురుగులు. Froth; foam. పాల నురుగు The *froth* of milk. గుర్రపు నురుగు The *foam* from a horse. నీటి నురుగు The *foam* produced by water.

నులక *sub.* నులక। నులకలు. The name of a small kind of rope or thick string with which the poorer sorts of Indians lace or rather string their bedsteads. In this state they are, what Europeans in India commonly call, *country cots.* మంచపు నులక *Cot string.*

నువ్వు *sub.* నువ్వు। నువ్వులు. The oil plant. నువ్వులు is the usual term given to *oil seeds.* నువ్వుచేను The *oil crop* or *plantation.* నువ్వుల గానుగ An *oil mill.* N. B. The oil mills are turned by a bullock, the man who feeds the mill sitting on the bar close to the pivot, managing the bullock and feeding the mill at the same time.

నుసుము *sub.* నుసుము। నుసుములు. The eye fly; a small almost imperceptible insect, extremely troublesome in the hot weather in India, commonly attacking the eyes in great numbers. They only appear in the day time.

నూ

నూక *sub.* నూక। నూకలు. The name given to grain, when half ground. It is generally termed *rolong* by Europeans in India. గోధుమ నూక Wheat *rolong.* బియ్యపు నూక Rice *rolong.* పెసర నూక *Pessera* or green gram *rolong*; and so, of other grains.

నూనె *sub.* నూనె। నూనెలు. Oil, in the state when prepared for use. కొబ్బరి నూనె Cocoanut *oil.* జీడి నూనె The *marking-nut* oil. ఆవ నూనె *Oil* of mustard.

నూరడం *v. a.* నూరుతూ। నూరి. To bruise; to grind down into a mash. కత్తి నూరడం To *grind* a knife or sword. చింతపండు నూరడం To *grind* tamarind into a mash. ఔషధం నూరడం To *grind* or *mix* medicines. ఆవాలు నూరడం To *grind* mustard seeds, in a mash.

నూర్చడం *v. a.* నూరుస్తూ। నూర్చి. To thrash. In India thrashing is performed by bullocks in the open air. A spot is cleared from dirt and hardened, in the field where the grain ripens; the grain is thrown upon it in loose heaps and bullocks are turned in upon it and kept in a constant motion treading it under foot till the grain is completely freed from the stalk. N. B. The bullocks are generally muzzled, though contrary to the Hindoo shasters. కుప్పలు నూర్చడం Thrash out the heaps.

నూరు *adj.* One hundred. నూరుమంది One *hundred* men. పది నూర్లు Ten *hundreds.* నూటి పరియంతం నేను లెక్క చెప్పతాను

I can reckon as far as *one hundred*. ఎనమన్నూరు వరహాలు Eight *hundred* pagodas.

నూర్పు *sub.* నూర్పు। నూర్పులు. A thrashing. ఆ వూరి కుప్పలు అన్నీ నూర్పులు అయినవి The *thrashing* of the whole of the heaps of that village is completed. The word నూర్పిడి is more generally used.

నూలు *sub.* నూలు। నూళ్ళు. Thread; generally speaking, thread in it's raw state. దూది వడికితే నూలు అవుతుంది। నూలు పేనితే దారం అవుతుంది If you spin the cotton, you get *thread*, which *thread* is twisted to make *sewing thread*. ఆ బారచాపుల నూలు మంచిదికాదు The *thread* in that long cloth is not good. సన్న నూలు Fine *thread*. ముతక నూలు Coarse *thread*. నూలు కండె An oblong ball of thread.

నె

నెట్టడం *v. a.* నెట్టుతూ। నెట్టి. To push or thrust violently.

నెత్తి *sub.* నెత్తి। నెత్తులు. The head. నెత్తికాయ Item. ఆ సామాను వాడి నెత్తిమీద పెట్టు Put those things on his *head*. యీ కుర్చీ నీ నెత్తిని పెట్టుకో Put this chair upon your *head*.

నెత్తురు *sub.* నెత్తురు। నెత్తుర్లు. Blood. నెత్తురు కారడం *Blood* to *flow* or *run*; to *bleed*. అతని చిగుళ్ళవెంట నెత్తురు పడుతున్నది His gums *bleed*.

నెనరు *sub.* నెనరు। నెనర్లు. Affection; attachment. ఆమెకు చిన్న వాళ్ళయందున మిక్కిలి నెనరు వున్నది She discovers a great *affection* for her children.

నెపము *sub.* నెపము। నెపములు. Blame; accusation; imputation of fault. అతను నామీద లేని పోని నెపం వేశినాడు He brought up frivolous *accusations* against me. నెపం పెట్టుకోవడం To use *pretences*. అతను సంకటంగా వున్నానన్న నెపం పెట్టుకుని రెండుమూడు దినములనుంచి రాకుండా వున్నాడు Having used the *pretence* of

sickness, he has stayed away for two or three days.

నెమరు *sub.* నెమరు। నెమరులు. A ruminating or chewing of the cud. నెమరు వెయ్యడం To *ruminate*. పశువులు మేత మేశినవి గనక యిప్పుడు నెమరు వేస్తూ వున్నవి The cattle having done feeding are now *chewing* the cud. నెమరుకు తేవడం To *ruminate* or *muse*. అతను ఆమాట బాగా నెమరుకు తెచ్చుకున్నాడు He *ruminated* a good deal *upon* that *subject*.

నెమలి *sub.* నెమలి। నెమళ్లు. A peacock. నెవలి is usually the name given to it. నెమలి పిట్ట Item. మొగ నెమలి A *peacock*: that is the *male*. ఆడ నెమలి A *pea-hen*. నెమలి కుంచ A *peacock's tail*. నేల నెమలి The *ground peacock*. This is the bird, gentlemen in India call the *florikin*. It is of the same species as the *bustard*, about as big as a half grown fowl in the body with a long neck and long legs and a large beautiful eye.

నెయ్యడం *v. a.* నేస్తూ। నేసి. To weave. బట్ట నెయ్యడం To *weave* cloth. మంచం నెయ్యడం To *lace* a cot. తివాశీ నెయ్యడం To *weave* or *make* a *carpet*. పెంకు నెయ్యడం To *tile*. గడ్డి నెయ్యడం To *thatch*. తాటి ఆకు నెయ్యడం To *cover* a *house* with *palmyra leaves*. సాలెపురుగు నెయ్యడం To *weave*, as a spider.

నెయ్యి *sub.* నేతి। నేతులు. Ghee; the grand desideratum of India. It is made by boiling down butter and after laying it by, is mixed with their victuals and frequently taken in a pure state.

నెరియడం *v. n.* నెరుస్తూ। నెరిశి. To grow grey. తల నెరియడం Item. అతను యాభై సంవత్సరములవాడు అయినాడు గనక తలా, గడ్డమున్ను నెరిశినవి Having got to the age of fifty, his head and beard have *grown grey*.

నెరుపు *sub.* నెరుపు। నెరుపులు. The greyness of age. అతని తల నెరుపు మహా వింతగా వున్నది All people speak of that man's *grey* head.

నెల *sub.* నెల। నెలలు. A month. నెలకు ముప్పై రోజులు There are

thirty days to the *month*. నెల నెల Monthly. ప్రతి నెల Every month. నెల పది రోజులు A month and ten days. నెల is the general name for the moon. నెల పొడుపు The new *moon*.

నెలవరి *sub.* నెలవరి। నెలవరు. A well informed, clever person. In some senses, also, it means a person having acquaintance. యీ వూరికి నెలవరిని కాను I am a *stranger* in this town.

నెలవు *sub.* నెలవు। నెలవులు. Information; acquaintance; experience. యీ పనిలో నాకు నెలవు లేదు I have no *experience* in this business. ఆయనతో నాకు నెలవు లేదు I have no *acquaintance* with him. ఆ మార్గం నాకు నెలవులేదు I have no *knowledge* of that road.

నే

నేడు *sub.* నేటి. (No plural.) To day; this day. నేటి దినం or నేటి రోజు Item. నేటిదినం నాటికి తిరిగి వస్తాను I shall come back *this day* again: that is, on the return of this day. This is a mode of speech. నేటి వారం Item.

నేత *sub.* నేత। నేతలు. A weaving; a texture; a woof. ఆ బట్ట నేత మహా బాగా వున్నది The *texture* of that cloth is very good. నేతగాడు A weaver: that is, one who weaves cloth. He may be of any caste.

నేను *pro.* నా। మేము. I. నేను వస్తాను *I* shall come. నా యిల్లు *My* house. మా వూరు *Our* town. నేనే *Myself* or *I* myself. నాది Mine. నేనే యీ పని చేశినాను It was I *myself* did this business.

నేబు *sub.* నేబు। నేబులు. A dub. నేబు in some places is understood to mean *two dubs*.

నేర్పడం *v. a.* నేర్పుతూ। నేర్పి. To teach; to instruct. ఆ చిన్న వాడికి విద్య నేర్పుతూ వున్నాను I am *teaching* that boy a language.

నేర్పరి *sub.* నేర్పరి। నేర్పరులు. A well instructed, skilful person.

నేరం *sub.* నేరపు। నేరములు. Crime; offence. గొప్ప నేరం A great *offence.* కొద్ది నేరం A small *offence.* నేరం చెయ్యడం To *commit* a *crime.* నేర పెట్టడం To *accuse* of *crime.* నేర పెట్టించడం To be *accused* of *crime.* నేరపు మాటలు ఆడడం To use *criminal words.* నేరం పుచ్చుకోవడం To *levy* a *fine.* వాడలో వేసే నేరం The *ballast* of a *ship.*

నేరస్థుడు *sub.* నేరస్థుడి। నేరస్థులు. A criminal; a culprit; an offender. జిల్లా కోర్టులు నిర్ణయం అయిన తర్వాత దేశములో నేరస్థులు మహా కొద్దిగా బయిలు వెళ్ళుతున్నారు Since the establishment of the *Zillah* or District Courts, there have been fewer *offenders* in the country.

నేర్పించడం *v. a.* నేర్పిస్తూ। నేర్పించి. To cause one to learn or to teach.

నేర్చుకోవడం *v. a.* నేర్చుకుంటూ। నేర్చుకుని. To learn. అతను చదువుల పంతుల దగ్గర తెనుగు నేర్చుకుంటూ వున్నాడు He is *learning* Telugu from his preceptor.

నేర్పు *sub.* నేర్పు। నేర్పులు. Instruction; teaching; information. అతనికి చిత్తర్వు పనిలో మంచి నేర్పు వున్నది He possesses great *knowledge* in drawing.

నేల *sub.* నేల। నేలలు. Earth; soil; ground. ఆ నేలను పండ్లచెట్లు బాగా అవుతవి Fruit trees thrive very well in that *soil.* నేల నెమలి పిట్ట The ground peacock or *florikin.*

నొ

నొక్కడం *v. a.* నొక్కుతూ। నొక్కి. To press down or in; to compress. నన్ను తలుపుసందున పెట్టి నొక్కినాడు He *squeezed* me *in* between the door. అతని చెవిపోగు పడకుండా దగ్గర నొక్కు *Squeeze down* his ear-ring, so that it may not fall off.

నొక్కు *sub.* నొక్కు। నొక్కులు. A dent or pressure. ముడుకులు

నొక్కులు పోయినవి My hand rings have got *dents* in them.

నొప్పి *sub.* నొప్పి। నొప్పులు. Pain; ache. తల నొప్పి The head ache. కడుపు నొప్పి The belly ache. ప్రసవపు నొప్పులు Childbirth or labour pains. నొప్పి చెయ్యడం To hurt or give pain. నొప్పి పట్టడం To receive or feel pain. నొప్పులు పడడం To be in labour or travail.

నో

నోరు *sub.* నోటి। నోళ్లు. The mouth: that is, the inside of it. అతని నోరు పెద్దది గనక విస్తారం అన్నం పట్టుతుంది Having a large *mouth*, he can take a large swallow of victuals. వాకి నోరు A wide mouth.

నౌ

నౌకరి *sub.* నౌకరీ। నౌకరీలు. Service. నౌకరి చెయ్యడం To serve. రెండు సంవత్సరములు ఆ దొర దగ్గర నౌకరి చేశాను I *have served* that gentleman, two years. నౌకరి వుండడం To *take service*. యీ వేళ ప్రొద్దున పటాలంలో శిపాయీ నౌకరీ వున్నాను I *took service* this morning, as a sepoy in the battalion. నౌకరి వుంచడం To *entertain* in the *service*. నౌకరి మానుకోవడం To take a *discharge* from *service*. నౌకరి తీసివెయ్యడం To *dismiss* from *service*.

నౌకరు *sub.* నౌకరు। నౌకర్లు. A servant. అతను అనేక దినములనుంచి మా నౌకరు He has been my *servant*, for a considerable period.

ప

పక్క *sub.* పక్క। పక్కలు. A side; a bedding. యీ పక్క This *side*. ఆ పక్క That *side*. అన్ని పక్కలు All *sides*. పక్క

మీద పడుకోవడం To *sleep* upon a *bed*. నా పక్కలో పండుకుంటావా? Will you come and *sleep along* with *me*?

పక్కు *sub.* పక్కు। పక్కులు. A scab. పక్కు కట్టడం To form a *scab*. ఆ కురుపు పక్కుకట్టినది గనక త్వరగానే కుదురుతున్నది A *scab* having formed upon that sore, it will soon heal. పక్కు వూడడం The *scab* to fall off.

పగ *sub.* పగ। పగలు. Enmity; hostility; variance. అతనికీ నాకూ చాలా దినములనుంచి పగ వున్నది An *enmity* has subsisted betweee him and me, for a long period past. పగ వాడు An *enemy*. పగ పట్టడం To take or feel *enmity*. అతను పామును కఱ్ఱ పుచ్చుకుని కొట్టపోతే తప్పించుకుని పగపట్టినది Having taken a stick to kill a snake and failing to do so, the snake retained *enmity*. N. B. The Indians suppose a snake retains enmity and strives to revenge, at a convenient opportunity, any unsuccessful attempt to kill it. పగ చెయ్యడం To make *enmity*.

పగడం *sub.* పగడపు। పగడాలు. Coral; more properly, the coral when shaped into beads. అతడి మెడ తావళంలో చాలా గొప్ప పగడాలు వుండి వున్నవి That man wears a necklace of very large *coral beads*.

పగలగొట్టడం *v. a.* పగలగొట్టుతూ। పగలగొట్టి. To break. ఆ పెట్టె నేను పగల గొట్టినాను I have *broken* that box.

పగలడం *v. n.* పగులుతూ। పగిలి. To break; to shatter; to fall to pieces. శిరాబుడ్డి చెయ్యిజారి కిందపడి పగిలినది The ink bottle slipped out of my hand and *broke*. అతను పోట్లాడినందున తల పగిలినది He has been fighting and got a *broken* head.

పగలు *sub.* పగటి। పగళ్లు. Day time; the day. పగలు యిక్కడ వుండి రాత్రి లేచి వెళ్లుతాము I shall remain here during the *day* and go away in the evening. యీ రాత్రి వుండి రేపు పగటి వేళ యింటికి వెళ్లు Stay here to night and go home in the *morning*.

పగిలిన *adj.* Broken; fractured. పగిలిన తునకలు *Fractured* pieces. పగిలిన సామాను *Broken* things.

పచ్చ *adj.* Green. For this reason పచ్చ is the name given to the *emerald*. పచ్చ రంగు *Green* colour. ఆ యింట్లోను కొన్ని పచ్చ కురిచీలు వున్నవి In that house, there are some *green* chairs. పచ్చ పొడవడం To mark with *green*. N. B. It is the practice of Hindoo women and sometimes of men, to puncture the skin and introduce a mixture made of the juice of the margosa leaf, some oil and turmeric. It is the same practice, as is by some other nations, termed *tattooing*.

పచ్చ గన్నెరు పువ్వు *sub.* పచ్చగన్నెరుపువ్వు। పచ్చగన్నెరుపువ్వులు. A flower. Some of them are yellow and some white and well flavoured.

పచ్చడం *sub.* పచ్చడపు।పచ్చడములు. The name given to a particular kind of cloth, generally twenty four cubits long and two cubits broad. The word is called *patch* by Europeans and means *two* pieces.

పచ్చి *adj.* Fresh; new: raw; unboiled. పచ్చికఱ్ఱ *New* wood. పచ్చి కాయలు *Fresh* fruits. పచ్చికంద తింటాడు He eats *raw cundah* or a kind of degenerate yam. పచ్చి మాంసం *Raw* meat. పచ్చి ఆకు A *green* or *fresh* leaf. పచ్చి is also the adopted meaning for a bird. Figuratively పచ్చి దగా means, deceit.

పటకా *sub.* పటకా। పటకాలు. A *sash* commonly worn by all Indians.

పటకారు *sub.* పటకారు। పటకాళ్లు. Pincers. కమ్మరవాడి పటకారు A black-smith's *pincers*. The proper word is పటుకారు.

పట్టడం *v. a.* పట్టుతూ। పట్టి. To hold; to gripe. యీ కాగిదం చివర పట్టు *Lay hold* of the end of this paper. చేతులు పట్టు, కొన్ని రూపాయీలు యిస్తున్నాను *Hold forth* your hands and I will give you some rupees.

పటం *sub.* పటపు। పటాలు. The name of *a picture*, when finished

and mounted. పటం is also the name for a *map*.

పట్నం *sub.* పట్నపు। పట్నములు. A City; principal town; the capital of a country. అతను పట్నం వెళ్ళినాడు He is gone to the *capital*.

పటిక *sub.* పటిక।పటికలు. *Alum.* It is also used to express sugar candy, from its resemblance in shape and colour. పటిక బెల్లం or పటిక పంచదార *Sugar candy.*

పట్టు *sub.* పట్టు। పట్లు. Silk. పట్టు బట్టలు *Silk* clothes. పట్టు తునక A piece of *silk.* పట్టు means, also, a *grip*.. జెట్టి పట్లు The *grip* of a wrestler. పట్టు in another sense means an *application* or *putting upon.* సున్నపు పట్టు An *application* of chunam. N. B. This is the common application of the Indians to bruises and pain. The word means an *application* of any thing else. యింటి పట్టు A *place* of *residence*.

పట్టుకోవడం *v. a.* పట్టుకుంటూ। పట్టుకుని. To seize; to take. ఆ దొంగ పారిపోతూ వుండగా పట్టుకున్నారు They *took* that thief, whilst he was running away. ఆ వూళ్ళోకి ఫితూరీళ్ళోర్లు వచ్చి మమ్మున పట్టుకున్నారు The plunderers came to that town and *seized* us there.

పట్టు పడడం *v. n.* పట్టుపడుతూ। పట్టుపడి. To be apprehended; to be seized. ఆ రాజు యింతమట్టుదాకా ఫితూరీలో వుండి పది దినముల కిందట పట్టుపడ్డాడు That Rajah, who has all this time been in rebellion, *was seized* about ten days ago.

పట్టె *sub.* పట్టె। పట్టెలు. A side, border or streak. మంచపు పట్టె One *side* of the bed frame. సున్నపు పట్టె A *streak* of chunam, such as the Hindoos rub on the out side of their houses. They are sometimes, alternately red and white. నవారు పట్టె *Lacing* for bed frames. తాటి పట్టె means the *fourth part* of a *palmyra tree*, cut length ways for buildings.

పడగ *sub.* పడగ। పడగలు. The name for the *hood*, of the hooded snake: that is, the expansion on each side of its head and

down the back of its neck, when the snake raises itself.

పడడం *v. n.* పడుతూ। పడి. To fall; to happen; to sink. చెట్టు మీదినుంచి పడడం To *fall down* from a tree. బోర్ల పడడం To *fall flat* down. సంకట పడడం To *fall* sick. ఖైదులో or సంకెళ్ళ పడడం To *get imprisoned* or be *put* in *irons*. కోప పడడం To *get* angry. సంతోష పడడం To *feel* glad or *be pleased*. విచార పడడం To *grieve*; to *lament*. కాకితాలున్ను, బట్టలున్ను ముడత పడడం Papers and clothes to rumple or *get into folds*. N. B. This verb is joined to the verbal infinitive of other verbs, to form the passive voice.

పడమర *sub.* పడమటి। పడమర. The west. సూర్యుడు పడమర అస్తమానం అవుతూ వుంటాడు The sun sets in the west.

పడవ *sub.* పడవ। పడవలు. A boat. ఓడ పడవ A ship's *boat*.

పడిగె *sub.* పడిగె। పడిగెలు. Borrowed clothes. పడిగె బట్టలు Item. It is a common practice, amongst people in India who are not very rich, but are desirous of appearing well dressed, to enter into bargains with the washers, to supply them with other people's dresses, for the use of which the wearers pay the washers from two to six rupees at the end of the year.

పడిశెము *sub.* పడిశెపు। పడిశాలు. A cold in the head. vide రొంప.

పడుకోవడం *v. n.* పడుకొంటూ। పడుకొని. To lay down; to recline. నేను మహా అలసట పడ్డందున పడుకొంటాను I am very tired and must *lay down*. పడుకోవడం means, also, to *go to sleep*.

పడుగు *sub.* పడుగు। పడుగులు. Length, as contrasted with breadth, in the measurement and weaving of cloth. పేక is the breadth. నూలు పడుగు Length of the thread in weaving. మంచం పడుగు Length in lacing a cot. So also for the breadth, when you use పేక.

పడుచు *adj.* Applied to women or to men. పడుచుది A *girl* or *young woman*. When applied to women it is

used as a substantive. అదుగో, పదిహేను సంవత్సరములుగల మంచి పడుచు వున్నది Behold that charming *girl,* who cannot be more than fifteen years of age! పడుచువాడు A *young man.* పడుచుతనం *Youth* or *time of youth.* అతను పడుచుతనంలో వున్నాడు He is in the period of his *youth.*

*పడుచుకోవడం *v. a.* పడుచుకుంటూ। పడుచుకుని. To go astray; to visit men. This word is applied only to women.

పతకం *sub.* పతకపు। పతకములు. The name given to an ornament worn by the Hindoos at the breast and suspended round the neck, by a string or chain. They are more or less expensive, according to the fancy and riches of the wearer.

పత్రం *sub.* పత్రపు। పత్రములు. A bond. పత్రం వ్రాయడం To *execute a bond.* పత్రం తల చించడం To *cancel* a *bond.*

పతివ్రత *sub.* పతివ్రత। పతివ్రతలు. A constant, chaste female. It is a Sanskrit compound meaning *devotion* to the *husband.* రాముడి భార్య పతివ్రత అని అనుకుంటారు People say that Ramdoo's wife is a *chaste, constant* woman.

పథ్యం *sub.* పథ్యపు। పథ్యాలు. Diet. పథ్యం పెట్టడం or పెట్టించడం To fix or prescribe a *diet.* పథ్యం చెయ్యడం To undergo a *regimen.* పథ్యం పుచ్చుకోవడం To resume *diet* under restrictions.

పదం *sub.* పదపు। పదాలు. A song. పదం పాడడం To sing a *song.*

పద్యం *sub.* పద్యపు। పద్యాలు. The *paddiums* or stanzas are the poetic descriptions of historical and religious events, written in a sort of medium language between Telugu and Sanskrit and that *ancient* Telugu for which there is no particular name. The best informed Indians tell you it is pure Telugu, they are written in, but this is from their not being written entirely in Sanskrit and having Telugu mixed in them. పద్యాలు పాడడం or చదవడం To

sing or recite *paddiums*. In reciting their *paddiums*, the Hindoos modulate the sentences into a kind of recitative, very agreeable to the ear.

పదార్థం *sub.* పదార్థపు । పదార్థములు. Ready money; personal property. This word is not considered correct, but it is adopted and understood by the people in this sense. అతని వద్దను విస్తరించి పదార్థం వున్నది He possesses considerable *personal property*. vide అర్థం.

పది *adj.* Ten. పది వందలు or పది నూర్లు *Ten* hundreds. పది మంది A *number* of people. N. B. This is a mode of speech.

పద్దు *sub.* పద్దు। పద్దులు. An entry in accounts. లెక్క పద్దులు Entries or particulars of an account.

పదును *sub.* పదును। పదునులు. Sharpness; glibness; quickness. కత్తిపదును The sharpness of a knife. వర్షం కురిసినందున దున్నడానకు భూమి మహా పదును యిచ్చి వున్నది In consequence of the rain, the ground has obtained a degree of *glibness* and aptness for the plough. పదును చెయ్యడం To sharpen. పదును చేసే రాయి A hone or whetstone.

పద్ధతి *sub.* పద్ధతి। పద్ధతులు. A manner; a way. పరగణా వ్యవహారం తమరు శెలవు యిచ్చిన పద్ధతి ప్రకారం జరిగించినాను I have conducted the business of the District, agreeable to the *manner* which you prescribed.

పన్నడం *v. n.* పన్నుతూ। పన్ని. To pretend or feign. చచ్చినానని పన్నినాడు He *feigned* to be dead.

పనసపండు *sub.* పనసపంటి। పనసపండ్లు. The jack fruit. This fruit grows to the size of a man's head and when ripe acquires an offensive smell. The inside parts into cloves or divisions, with a stone in each. The fruit strikes out from all parts of the tree and sometimes even from the roots.

పని *sub.* పని। పనులు. Business; work; an act. మంచి పని A good or praiseworthy act. చెడ్డ పని A bad or reprehensible act. పని చెయ్యడం To work or to do business. యీవేళ శానా పని చేశినాము We have *done* a great deal of *business* to-day. కూలివాళ్లు సగం పనిచేసి యింటికి వెళ్ళినారు The coolies have gone home, after doing only half their *work*. నీపని పట్టిస్తాను I will *take care* of you. Meant, when spoken in a threatening tone.

పన్నీరు *sub.* పన్నీటి। పన్నీరులు. Rose water. It is difficult to say how this word is compounded. The two last syllables imply *water*, but the first has a meaning unconnected with a rose, altho' the only meaning to be given to the word is *rose-water*. పన్నీరు చెట్టు A *rose* tree. పన్నీరు పువ్వు A *rose*. పన్నీరు చల్లడం To sprinkle *rose-water*. N. B. This is a practice on visits of ceremony in India.

పన్ను *sub.* పన్ను। పన్నులు. A tax. The general name for taxation. యింటి పన్ను House tax. బీటి పన్ను Tax on pasturage. సాలె పన్ను Tax on weavers.

పన్నెండు *adj.* Twelve; a dozen. పన్నెండుమంది బోయీలు *Twelve* palanquin boys. ఆ పనిమీద పన్నెండు మందిని వుంచినారు They kept a *dozen* fellows at that business.

పంకా *sub.* పంకా। పంకాలు. A fan. vide విసనకర్ర.

పంక్తి *sub.* పంక్తి। పంక్తులు. A line; a row, in a limited sense. యీ పుస్తకం మీదను నాలుగు పంక్తులు వ్రాశినాను I have written four *lines* in this book. భోజనాలకు పది పంక్తులను కూర్చున్నారు They are sitting in ten different *rows*, eating their victuals.

పంచగవ్యం *sub.* పంచగవ్యపు। పంచగవ్యాలు. The name given to a drink, which the Hindoos take on a superstitious idea of its expiating any sin committed by them, because cow's

urine forms the principal ingredient. The composition is made of cow's urine, cow's dung, cow's milk, ghee and *tyre* or sour milk or curd.

పంచడం *v. a.* పంచుతూ। పంచి. To divide; to share. పాళ్లు పంచడం To *divide* shares. పంచుకోవడం Item.

పంచదార *sub.* పంచదార। పంచదారలు. Sugar, generally; commonly, brown sugar. చీనా or పటిక పంచదార *Sugar candy*.

పంచపాళి *sub.* పంచపాళి। పంచపాళిలు. The name of the *gallery* in front of houses called a *verandah*, over which the roof extends to a certain distance, to keep off the sun.

పంచలోహాలు *sub.* పంచలోహాల. (No Singular.) The name of a metal, composed of five different ones, viz. gold, silver, copper, tin and lead.

పంచాంగం *sub.* పంచాంగపు। పంచాంగములు. This word is a Sanskrit compound to denote the Brahmin calculations of time. It is therefore synonymous with our word *Calendar*. పంచాంగం బ్రాహ్మడు *Panchangum* or *Calendar* Brahmin. పంచాంగం చెప్పడం To tell the calculations of the seasons.

పంచాయతీ *sub.* పంచాయతీ। పంచాయతీలు. An arbitration. vide తగవు.

పంచితం *sub.* పంచితపు। పంచితాలు. The name given to cow's urine, which the Indians use sometimes medicinally and most generally for cleansing the floors and walls of the inside of their houses, as a preventative against filth and vermin. ఇంట్లో పంచితాలు చల్లడం To sprinkle the house with cow's urine. It is also mixed with cow's milk, cow dung, thick buttermilk or *tyre* or curds and ghee and in this state taken superstitiously for the expiation of sin, the cow being

considered a sacred animal by the Hindoos. This composition is called పంచగవ్యం.

పంజరం **sub.** పంజరపు। పంజరములు. A bird cage. ఆ పిట్టను పంజరంలో వుంచు Keep that bird in a *cage.*

పంట **sub.** పంట। పంటలు. The produce or crop. ఆ చేను పంట బాగా పండినది The *produce* of that plantation has been properly ripened.

పంటె **sub.** పంటె। పంటెలు. A distaff.

పండడం **v. a.** పండుతూ। పండి. To ripen. ఆ చెట్టుకాయలు మహా బాగా పండినవి The fruit of that tree have *ripened* very favourably. పండడం Means, also, *to sleep.*

పండించడం **v. a.** పండిస్తూ। పండించి. To cultivate; to raise. ఆ కాపు నూరుపుట్ల ధాన్యం పండించినాడు That inhabitant has *brought* a hundred candies of grain *into cultivation.*

పండు **sub.** పంటి। పండ్లు. Fruit. The general name of all fruits, but chiefly of *ripe* fruits, from పండడం to *ripen.* పనస పండు Jack *fruit.* మామిడి పండు Mango *fruit.* పండుటాకు An *old leaf.*

పండుగ **sub.** పండుగ। పండుగలు. A holiday or feast. దసరాపండుగ The *Dassara feast.* పండుగ నిమిత్తం వెళ్ళి యింకా రాలేదు He is gone to a *feast* and is not yet returned.

పండుగొప్ప **sub.** పండుగొప్ప। పండుగొప్పలు. A species of codfish.

పంతము **sub.** పంతపు। పంతములు. A vow. పంతము వెయ్యడం To make a *vow.*

పంతులు **sub.** పంతులు। పంతుళ్ళు. The name assumed by most Brahmins, when they get into employ. It means something superior to the common people, something like our word *mister.* పంతులు is also the meaning among the Indians for a *school-master* or *preceptor.*

పంది **sub.** పంది। పందులు. A hog. అడివి పంది A *wild hog.* పంది పిల్ల A *pig.* పంది తొడ The quarter of a *hog.* వూరపంది A village

hog. పంది మూలగడం *Speaking*, as a *hog*. పంది గుర్రుమనడం To *grunt*, as a *hog*.

పందికొక్కు *sub.* పందికొక్కు। పందికొక్కులు A *pandikockoo* or as we generally call it *bandicoot.* This animal seems to be between the pig and the rat in appearance, having the head very like a pig and making a grunting noise like the pig. The body is like that of a rat.

పందిరి *sub.* పందిటి। పందిళ్ళు. This is the name of a covering made of leaves or other materials, to keep off the sun and serve as a shelter from the weather. Europeans call it *pandaal.*

పందెం *sub.* పందెపు। పందెములు. A stake or bet. The Indians love cock fighting. This amusement is chiefly followed by the weaver castes, who stake large sums on favourite game cocks. Brahmins and other castes bet at games of chance, such as *sogataala*, or at *cards*, and also at *chess.* పందెపు కోడి *A fighting cock.* పందెం వెయ్యడం To *lay* a *wager*. ఆటలో పందెం A *stake* at *play*. తన అన్న వూరినుంచి రేపు వస్తాడని పందెం వేశినాడు He *laid a wager*, that his elder brother would return from the village to-morrow.

పప్పు *sub.* పప్పు। పప్పులు. Gram or other grain, prepared by being first roasted, then bruised and the husk removed, in which state it is boiled up and eaten with rice by the Indians. Sometimes it is given dry to horses, or mixed with sugar, for childern, when it is called పప్పు బెల్లం.

పంపకం *sub.* పంపకపు। పంపకములు. Dismission. అతను మొన్నటి రోజున తన బంధువుల పంపకం నిమిత్తమై యింటికి వచ్చినాడు He came home the other day, on purpose to give *dismission* to some relations of his. ములాకాత్ అయిన తరవాత అతన్ని రెండుజాములప్పుడు పంపకం చేసినాను The visit being over, I gave him his *dismission* about noon.

పంపడం *v. a.* పంపుతూ। పంపి. To send; to despatch. కొన్ని మంచి నారింజపండ్లు నాకు పంపుమని చెప్పు Tell him to *send* me some good oranges. అతనికి వుత్తరం నిన్న పంపినాను I *despatched* a letter to him yesterday.

పంపరమాసపండు *sub.* పంపరమాస పంటి। పంపరమాస పండ్లు. The fruit which Europeans term the *pummelnose.* It is the same which, in the West Indies, is called the *shaddock.*

పంపించడం *v. a.* పంపిస్తూ। పంపించి. To send; to despatch. vide పంపడం.

పంపించుకోవడం *v. a.* పంపించుకుంటూ। పంపించుకుని. To engage to send.

ప్రకటం *sub.* ప్రకటపు। ప్రకటాలు. Proclamation; publication. ప్రకటం చెయ్యడం To publish; to proclaim. నీతో చెప్పినమాట అందరికీ ప్రకటం చేయించు Make whatever I have told you *public* to every one.

ప్రకారం *pre.* According. మీ ఆజ్ఞ ప్రకారం According to your order. ప్రకారంగా Accordingly. ఆ ప్రకారంగా నడుచుకో Act accordingly.

ప్రకాశం *sub.* ప్రకాశపు। ప్రకాశాలు. Reflection of light; glittering; a shining; a glass. సూర్య ప్రకాశం The splendour of the sun. నక్షత్ర ప్రకాశం Glittering of the stars. కీర్తి ప్రకాశం The splendour of fame. ఆ రాజు ప్రకాశం లోకములో మహా విస్తరించినది The *splendour* of that Rajah spread greatly amongst the people.

ప్రకాశించడం *v. n.* ప్రకాశిస్తూ। ప్రకాశించి. To shine; to glitter. ఆ వజ్రం మహా ప్రకాశిస్తూ వున్నది That diamond *shines* superiorly. ఆ యింట్లోను దీపాలు ప్రకాశిస్తూ వున్నవి The lights *shine* from that house also.

ప్రజ *sub.* ప్రజ। ప్రజలు. An inhabitant; a crowd of people. నిన్నటిదినం దేవుడి వుత్సవముకు విస్తరించి ప్రజ వచ్చినది A great *crowd* of people came yesterday, to see the ceremonies on

account of the idol. కాటకంచేత యీ దేశములో ప్రజలు మహా తక్కువ అయినారు The number of *people*, in consequence of the famine, is much reduced in this country.

ప్రత్యక్షం *sub.* ప్రత్యక్షపు । ప్రత్యక్షాలు. Presence. నాతో ప్రత్యక్షమందు వకలాగున్నూ, పరోక్షమందు వకలాగున్నూ అన్నాడు He spoke one way in my *presence*, and another way in my absence. ప్రత్యక్షంగా Being present. ఆ మాట నాతో ప్రత్యక్షంగా చెప్పలేదు He did not speak that word whilst I was *present*.

పొక్కడం *v. n.* పొక్కుతూ। పొక్కి. To blister; to excoriate. అతను జబ్బ నొప్పిచేసినందున సున్నంపట్టు వేస్తే పొక్కినది Feeling a pain in his arm, he has rubbed it with chunam, which has *blistered* it. కాలు పొక్కడం The feet to *blister*, from

walking. మాట పైట పొక్కడం To *reveal* words. నేల పొక్కడం is a term given to *ground*, when it gets *parched*.

పొక్కు *sub.* పొక్కు। పొక్కులు. A pimple or little pustule; a pock. అతనికి వంటినిండా గజ్జిపొక్కులు లేచినవి His body is full of *pimples*, owing to the itch. మశూచికపు పొక్కులు A *pock* or *pustule* raised by the small-pox.

పొగ **sub.** పొగ। పొగలు. Smoke. పొగ పెట్టడం To make the *smoke* to rise. పొగ రావడం *Smoke* to come. పొగ తాగడం To *smoke*: that is, to *perform* the act of *smoking*. అతను పొగ చుట్ట తాగుతాడు He is *smoking* a cheroot. పొగ రాజడం To *smoke*: that is, for wood or any other thing to *smoke*. యింట్లో పొగరాజుతూ వున్నది It *smokes* in the house.

పొగడడం *v. a.* పొగుడుతూ। పొగిడి. To flatter. ఆ మనిషి యెప్పుడు యిక్కడికి వచ్చినా పొగుడుతూ వుంటాడు That man, whenever he comes here, at all times *flatters*.

పొగడిక **sub.** పొగడిక। పొగడికలు. Flattery; false praise. అతని పొగడికలవల్ల నాకు యెక్కువ పరువురాదు Not withstanding all his *flattery*, I am not the richer for it.

పొగరు *sub.* పొగరు। పొగళ్లు. The beach; pride. సముద్రపు పొగరు The *sea beach*. అతను మహా పొగరుమోతు That man is full of *ostentation*.

పొగాకు **sub.** పొగాకు। పొగాకులు. Tobacco. The word పొగ చుట్ట is commonly called a *cheroot*. లంక పొగాకు *Lanka tobacco*, *ie.* tobacco grown on river beds or small islands in rivers. నాటు పొగాకు Common *tobacco*. గాటు పొగాకు Strong *tobacco*.

పొట్టి *adj.* Short; below size. పొట్టివాడు or మనిషి A *short* man. పొట్టిది A *short* woman. పొట్టి గుర్రం A *small* horse. పొట్టి యెద్దు A *small, stumpy* bullock. పొట్టి తనం *Shortness*, in opposition to height.

పొట్టు **sub.** పొట్టు। పొట్లు. The husk or pod of grain and of plants in general. కంది పొట్టు The *pod* of red gram. జొన్న

పొట్టు The *husk* of the *jonna* grain or maize.

పొడవడం *v. a.* పొడుస్తూ, పొడిచి. To stab; to pierce. నన్ను కత్తితో పొడిచినాడు He *stabbed* me with a knife. ఆ గేదె కుక్కను పొడిచినది That female buffalo *ran* her horns *into* a dog. పోటు పొడవడం The *flood* tide to *make*; to *give* a *blow*. నన్ను చెడ్డపోటు పొడిచినారు They *gave* me an ugly *blow*. ప్రొద్దు పొడవడం The *sun* to *rise*. నెల పొడవడం The *moon* to *rise*. గరి పొడవడం The *skin* to *shrink* with cold.

పొడి *sub.* పొడి, పొళ్ళు. The name of any powder, except gun powder. Generally speaking, it means *snuff*. పొగాకు పొడి also means *snuff*. పొడి చెయ్యడం To make *snuff*. పొడి పీల్చడం To take *snuff*: that is, to *snuff* it up. పొడి డబ్బి A *snuff box*. పొడి నేల *Dry* ground. పొడి బట్ట *Dry* cloth. పొడి సున్నం *Dry chunam.*

పొడుగు *sub.* పొడుగు, పొడుగులు. Height; length. పొడుగు మనిషి A *tall* man. పొడుగు చెట్లు *High* trees. పొడుగు దూలం A *long* beam. ఆ పంచపాళి మహా పొడుగు That verandah is extremely *long*.

పొద *sub.* పొద; పొదలు. A bush, such as ıs ınet with in woods and uncultivated lands.

పొదగడం *v. a.* పొదుగుతూ, పొదిగి. To cover; to bind. పెట్టెకు చర్మం పొదగడం To *cover* a trunk with leather. పుస్తకం పొదగడం To *bind* a book. కోడిగుడ్లు పొదగడం A hen to *sit* on eggs to hatch. రాగికి వెండి పొదగడం To *plate* copper with silver.

పొది *sub.* పొది, పొదులు. A quiver; the barber's leather case. అంబుల పొది A *quiver* of arrows. మంగల పొది A barber's *case* of knives, &c.

పొదుగు *sub.* పొదుగు, పొదుగులు. The udder of animals. ఆవు పొదుగు The *udder* of a cow. గొర్రె పొదుగు A sheep's *udder.*

పొంగడం *v. n.* పొంగుతూ, పొంగి. To run-over or to overflow. పాలు కుండలో పోసి కాగపెట్టితే పొంగినవి Having put a pot of

milk on the fire, it has *boiled over.* యేటికి నీరు అధికమై పొంగినది A superfluity of water has come into the river and *overflowed* it. సంతోషంచాత పొంగడం To be *over-powered* with pleasure.

పొంగు *sub.* పొంగు। పొంగులు. The act of boiling over or over-flowing. పొంగు means also, the *measles.* పొంగు చూపడం To *have* the *measles.*

పొందడం *v. n.* పొందుతూ। పొంది. To obtain; to procure; to acquire. లాభం పొందడం To *acquire* profit. నష్టమును పొందడం To *suffer* loss.

పొయ్యడం *v. a.* పోస్తూ। పోసి. To pour out or upon. చెట్లకు నీళ్ళు పోసినారు. They have *watered* the trees. ఆ కొట్లో నిండాధాన్యం పోసినారు They have *filled* that storehouse with grain.

పొయ్యి *sub.* పొయ్యి। పొయిలు. A fireplace, for cooking; a hearth; an oven. పొయ్యి అలకడం To clean the *fireplace.*

ప్రొద్దు *sub.* ప్రొద్దు। ప్రొద్దులు. Morning time; day'light. ప్రొద్దున వచ్చినాడు He came in the *morning*: that is, after day'light. ప్రొద్దుటి వేళ Time of *morning.* ప్రొద్దున్నే రా Come in *the morning.* ప్రొద్దున్నే seems to have a termination, which refers to the pronoun reciprocal: that is, the very time of morning. ప్రొద్దు పొడవడం The *morning* to dawn.

పొర *sub.* పొర। పొరలు. A fold or plait; secret animosity or duplicity. ఉల్లి పొరలు The *coats* or *folds* of an onion. బట్ట పొరలు *Plaits* in cloth. కాకితపు పొరలు *Folds* in paper. నామీందున పొర వుంచవద్దు Do not bear me any *animosity.* పొరబడడం To be *incorrect* or in *error.* లెక్కలో పొరపడ్డది An *error* has *occurred* in that account. ఆమాట పొరబడి చెప్పినాను I said that word *inadvertently.* పుస్తకపు పొర The *leaf* of a book: that is, of the cadjan book.

పొర్లడం *v. a.* పొర్లుతూ। పొర్లి. To roll over and over; to run down like water. నీళ్ళు మెరకనుంచి పల్లానకు పొర్లినవి The

water *flowed* from the high ground into the low. పొర్లడం also means, a *connection* between the sexes.

పొరుగు *sub.* పొరుగు। పొరుగులు. A neighbour. యిరుగు పొరుగులు The *place* in the *neighbourhood*; your *neighbours* all round.

పొలం *sub.* పొలపు। పొలాలు. A field or ground for cultivation. యీ సంవత్సరం యీ పొలాలలో యేమి పైరు వేస్తారు ? What cultivation do you make in these *fields*, this year? బీటి పొలం A grass *field*. మెరక పొలం A *field* of high ground. పల్లపు పొలం A *field* of low ground.

పొల్లు *sub.* పొల్లు। పొల్లులు. The name given to the stalks of a crop, which grow up without producing any grain. పొల్లు means also the *mark* on letters, to shew the long syllable or the *stress* to be laid on them. పొల్లు మాటలు *Silly* words.

పొసగడం *v. n.* పొసుగుతూ। పొసిగి. To happen; to undertake. అతనికి వూరికి ప్రయాణం పొసిగినది He has *undertaken* a journey into the country.

పో

పోక *sub.* పోక। పోకలు. The name given to what is usually called the *betel nut*. The *betel leaf* always chewn with it, grows on a separate tree, more of the nature of a creeper. పోక చెట్టు The *betel nut* tree.

పోకిరి *sub.* పోకిరి। పోకిర్లు. A dissipated character; a debauchee. పోకిరి తనం *Dissoluteness*; *irregularity*. అతను పోకిరితనంచాత పరువు పోగొట్టుకున్నాడు Owing to his *dissipation*, he has suffered in his character.

పోగు *sub.* పోగు। పోగులు. A heap; an ear-ring. రాళ్ళపోగు A *heap* of stones. చెవి పోగు An *ear-ring*. దారపు పోగు A *single thread*. పోగు పెట్టడం To *heap*; to *pile up*. ఆ సామాను అంతా

వక జాగాను పోగుపెట్టు *Heap up* all those things in one place. పోగు కావడం To *assemble*; to *convene*. పదిమంది పోగైనారు A number of people have *gathered together*. పదిమంది is a general mode of expression, not to be taken literally.

పోగొట్టడం *v. a.* పోగొట్టుతూ। పోగొట్టి. To lose; to deprive of. అతను నా పుస్తకం పోగొట్టినాడు He has *lost* my book.

పోగొట్టుకోవడం *v. n.* పోగొట్టుకుంటూ। పోగొట్టుకుని. To lose; to be deprived of. నేను తోవలో పది వరహాలసొమ్ము పోగొట్టుకున్నాను I have *lost* ten pagodas in the road. నా వంట్లోవున్న రోగం వైద్యుడు అక్కరలేకుండా పోగొట్టుకున్నాను I have *got rid of* my sickness, without the aid of a doctor.

పోట్లాట **sub.** పోట్లాట। పోట్లాటలు. A quarrel; a battle; a fight. అతను దండులో పోట్లాటలో దెబ్బతగిలి పడ్డాడు గాని చావలేదు He got wounded in *the field in action*, but was not killed. పోట్లాట వెయ్యడం To set on to *fight*. అతను తన కుక్కను నా కుక్కమీద పోట్లాట వేశినాడు He set his dog on to *fight* mine.

పోట్లాడడం *v. a.* పోట్లాడుతూ। పోట్లాడి. To fight; to quarrel; to dispute; to contend. ఆ అన్నతమ్ములు యిద్దరూ పాలు పంచుకునే నిమిత్తం పోట్లాడినారు Those two brothers have *quarrelled* about the division of their shares. ఒక కుక్కవచ్చి మన పిల్లితో పోట్లాడినది A dog came and *fought with* our cat. యిద్దరు మనుషులు కత్తులతో పోట్లాడినందున వకడు నరుకుతగిలి చచ్చినాడు Two people *fought* with swords and one of them received a wound of which he died.

పోట్లాడించడం *v. a.* పోట్లాడిస్తూ। పోట్లాడించి. To set on to fight.

పోటు **sub.** పోటు। పోట్లు. The flood tide; a *blow*; a *pain* in the body. యీవేళ పది ఘంటలకు పోటు పొడవవచ్చును The *flood tide* should begin to *make* about ten o'clock to-day. యేటినిండా యిప్పుడు పోటు వచ్చినది It is *high water* or *full tide* just now in the river. నా వంటినిండా పోట్లు పొడుస్తూవున్నవి I *feel* severe shooting *pains* in my body. వాడు పిన్ని

వకపోటు పొడిచినాడు That man has *given* this man a *blow*. బల్లెపు పోటు The *piercing* of a spear.

పోత *sub.* పోత। పోతలు. A mould or cast. పోతచెంబు A *cast chemboo* or brass vessel: that is, *cast* in a *mould*.

పోతు *sub.* పోతు। పోతులు. A male buffalo; also, the term for the male gender in some species of other beasts, as well as of birds. మేకపోతు A *he* goat. గొర్రెపోతు A *ram*. దున్న పోతు A *cultivation buffalo* or a *he* buffalo. పోతు is applied contemptuously in the following sense. తాగుపోతు A *drunkard* or drunken *fellow*. దయ్యాలపోతు A *conjurer* or *necromancer*.

పోనివ్వకపోవడం *v. a.* పోనివ్వకపోతూ। పోనివ్వకపోయి. Not to allow to go; to detain. అతని దగ్గరకు నన్ను పోనివ్వక పోయినాడు He did *not suffer* me or *allow* me *to go* near him.

పోనివ్వడం *v. a.* పోనిస్తూ। పోనిచ్చి. To allow to go or depart. అతణ్ని యింటికి పోనిచ్చినాను I *let* him *go home*.

పోరాటం *sub.* పోరాటపు। పోరాటాలు. Enmity; quarrel. vide పగ.

పోరు *sub.* పోరు। పోరులు. Enmity. vide supra.

పోలడం *v. a.* పోలుతూ। పోలి. To resemble. అతడు నన్ను పోలినాడు He *resembles* me.

పోలిక *sub.* పోలిక। పోలికలు. Likeness; resembling. ఆ మనిషి నా తమ్ముడి పోలిక That man has the *likeness* of my younger brother.

పోవడం *v. n.* పోతూ। పోయి. To go; to go off; to proceed. వాడు యెక్కడికి పోయినాడు? Where is he *gone* to? వెంకట్రాజు పది రోజాలనుంచి అక్కంచాత మహా శ్రమపడి రాత్రి పోయినాడు Venkatraju having been extremely sick for these ten days past, *went off* last night: that is, he died. N. B. This verb joined to the substantive infinitive of other verbs is made to form the negative verbs, such as చెయ్యకపోవడం Not to do. వ్రాయకపోవడం Not to write.

పోషకుడు *sub.* పోషకుని। పోషకులు. A protector; a guardian. అతను

నాకు పోషకుడు He is my *protector*.

పోషణ **sub.** పోషణ। పోషణలు. Support; maintenance. పోషణలేక చిక్కినాను I have fallen away in flesh for want of ***maintenance.***

పోషించడం *v. a.* పోషిస్తూ। పోషించి. To maintain; to support; to bring up. చిన్ననాటనుంచీ మమ్మున పోషించినాడు He has ***supported*** us from the time of our youth. నన్ను పోషించడానికి యెవరూ దిక్కులేరు, పోషించేభారం మీదే You must ***support*** me, for I have no other protection, the whole weight of my ***support*** rests upon you.

ప్రోసిక్యూటరు **sub.** ప్రోసిక్యూటరు। ప్రోసిక్యూటర్లు. *Prosecutor*; term in the courts.

ఫ

ఫకీరు **sub.** ఫకీరు। ఫకీర్లు. A fakir. These are an order of religious mendicants of the Mahomedan persuasion, whose manners and character are two well known to need explanation.

ఫయిసలా **sub.** ఫయిసలా। ఫయిసలాలు. Clearance; adjustment.

ఫరమాయిషు **sub.** ఫరమాయిషు। ఫరమాయిషులు. Order; direction. ఫరమాయిషు చెయ్యడం To *give orders* or to ***commission.*** బారచాపులు తెప్పించుమని ఫరమాయిషు చేశినాడు He ***commissioned*** me to bring some long cloths.

ఫరమాయించడం *v. a.* ఫరమాయిస్తూ। ఫరమాయించి. To give orders or cause orders to be given.

ఫరారీకావడం *v. n.* ఫరారీ అవుతూ। ఫరారీ అయి. To absent yourself; to abscond; to desert. అయిదుగురు శిపాయీలు పటాలంలోనుంచి ఫరారీ అయినారు Five sepoys have ***deserted*** from the battalion. ఫరారీ అయిన మనిషి A ***deserter*** or one who has ***absconded.***

ఫరాసు *sub.* ఫరాసు। ఫరాసులు. A French man or the French. ఫ్రాంసువాడు Item.

ఫలం *sub.* ఫలపు। ఫలాలు. Profit; advantage. ఫల సాయం Item. ఫలమును పొందడం To reap *profit.* ఫలసాయం రావడం To derive *profit.* ఆ వ్యవసాయంవలన నాకు యేమీ ఫలసాయం రాలేదు I have *derived* no *profit* whatever from that cultivation. ఫలం also means, *fruit.* కమలా ఫలం *Orange.*

ఫలానా *adv.* Such; in particular. ఫలానా మనిషి *Such* a man. ఫలానా ఫలానా *Such* and *such* or *each* in particular. నీతో చెప్పిన ఫలానా ఫలానా వాండ్లకు సొమ్ము యిచ్చినావా? Did you give the money to *each particular* person as I told you?

ఫా

ఫాయిదా *sub.* ఫాయిదా। ఫాయిదాలు. A revenue term signifying *profit* or *advantage.*

ఫారిఖత్తు *sub.* ఫారిఖత్తు। ఫారిఖత్తులు. A revenue term signifying an *acquittal.*

ఫాల్గుణం *sub.* ఫాల్గుణపు। ఫాల్గుణాలు. The name of a Telugu month nearly answering to our month of *March.*

ఫి

ఫితవా *sub.* ఫితవా। ఫితవాలు. The Mahomedan *Decree* in Court.

ఫితూరీ *sub.* ఫితూరీ। ఫితూరీలు. Disturbance; trouble; rebellion. ఫితూరీఖోరు or ఫితూరీదారు A *plunderer* or a *rebel.* ఫితూరీ చెయ్యడం To commit *disturbance.* ఫితూరీఖోర్లు ఆ వూళ్లోకివచ్చి ఫితూరీచేశి నా సొమ్ము దోచుకున్నారు The *plunderers* having entered that village, *committed disturbances* there and *plundered* my property.

ఫిరంగిచెక్క *sub.* ఫిరంగిచెక్క। ఫిరంగిచెక్కలు. The China root; a

medicine originally brought from China.

ఫిరంగీ ***sub.*** ఫిరంగీ। ఫిరంగీలు. A cannon. ఫిరంగీ వెయ్యడం To fire a ***cannon*** or ***gun.*** వాడ వచ్చినది గనక కోటలో ఫిరంగీలు వేశినారు A ship having arrived, they ***fired*** the ***guns*** in the fort for her. ఫిరంగీ గుండు A ***cannon ball.*** ఫిరంగీ వత్తి The ***match.***

ఫిరియాదు ***sub.*** ఫిరియాదు। ఫిరియాదులు. A complaint; accusation. ఫిరియాదు చెయ్యడం or కొవడం To make ***complaint.*** అతను నామీద ఫిరియాదు అయినాడు He has ***complained*** against me. అతను నేను సొమ్ము దొంగిలినానని ఫిరియాదు చేసినాడు He has ***accused*** me of stealing money. ఫిరియాదుదారుడు A ***complainant.***

ఫీ

ఫీజు ***sub.*** ఫీజు. Fees; the allowed percentage to pleaders on the regulated amount of causes decided in court.

బ

బజంత్రీ ***sub.*** బజంత్రీ। బజంత్రీలు. A musical performer. బజంత్రీల మేళం A set or band of ***musical*** performers. These generally consist of six people: that is, one pair of large ***cymbals,*** the ***sonnaye*** or pipe, the ***suttee,*** the ***doaloo,*** the ***veeranum*** and the ***narraga.*** They are employed at the pagoda or at marriages and ceremonies.

బజ్జినస్సు ***sub.*** బజ్జినస్సు। బజ్జినస్సులు. Detail; particulars.

బట్ట ***sub.*** బట్ట। బట్టలు. Linen cloth: generally speaking, that manufactured in India. సన్నపు బట్ట ***Fine cloth.*** ముతక బట్ట ***Coarse cloth.*** బట్ట నెయ్యడం To ***weave cloth.*** బట్టకుంబీ చెయ్యడం To ***bleach cloth.*** N. B. The word బట్టలు is also generally used for ***wearing clothes.*** బట్టలు తొడగడం To dress ***clothes.***

తెల్ల బట్టలు Clean *clothes.* నా బట్టలు అన్ని చాకలివాడికి వుతక వేశినాను I have given all my *clothes,* to the wash. N. B. There is no proper word in Telugu for our word to *wear out,* as applied to *clothes.* బట్ట తల *Bald*-headed. బట్ట యెద్దు or గుర్రం A *roan coloured* bullock or horse.

బట్టి **sub.** బట్టి। బట్టిలు. A water-channel. vide కాలువ.

బడాయీ **sub.** బడాయీ। బడాయీలు. Pride; haughtiness; arrogance. బడాయీ ఖోరు A *proud* or *scornful* man. బడాయీ మనిషి Item. బడాయీ గల *Proud; haughty.*

బద్ద **sub.** బద్ద। బద్దలు. A piece; a fragment or shaft. కాయ బద్దలు *Pieces* of fruit: that is, cut in readiness for dressing. కర్ర బద్ద A *piece* of wood. బద్దలు కొట్టడం To *cut* or *break* into *pieces.* అతను కర్రపుచ్చుకుని లాంతరు బద్దలు కొట్టినాడు He took a stick and *broke* the lantern into *pieces.* వింటిబద్ద A *bow,* in archery. పోక బద్ద *Betel nut.*

బదిలీ **sub.** బదిలీ। బదిలీలు. A change of situation; a removal to another place. బదిలీ చెయ్యడం To *remove* or *change.* అతన్ని ఆ వుద్యోగంలోనుంచి బదిలీ చేశినారు They have *removed* him from that employment: that is, they have *put* some body else *in his place.*

బదులు **sub.** బదులు। బదుళ్ళు. A debt; a loan; an exchange. బదులు చెయ్యడం or పుచ్చుకోవడం To *borrow.* బదులు యివ్వడం To *lend.*

బధకం **sub.** బధకపు। బధకాలు. Laziness; indulgence; lassitude. బధకుడు An *indolent, lazy* man. బధకం కలవాడు Item.

బధకించడం **v. a.** బధకిస్తా। బధకించి. To idle; to trifle. అతను పని చెయ్యక బధకించినాడు He neglected his business and *idled* his time.

బనాతు **sub.** బనాతు। బనాతులు. The name given to broad cloth in general.

బంక **sub.** బంక। బంకలు. Gum.

బంగారపిచ్చిక **sub.** బంగారపిచ్చిక। బంగారపిచ్చికలు. The name of a

small yellowish bird, that builds very curious hanging nests. This bird is taught to dive into a well after a ring which it seizes before the ring sinks to the bottom and brings out in its bill. Properly బంగారు పిచ్చిక.

బంగారం **sub.** బంగారపు। బంగారాలు. Gold. బంగారం కరగడం To melt *gold.* బంగారపు నగలు *Golden joys* or jewels. బంగారంతో చేసిన *Made* of *gold.* మేలిమి బంగారం *Pure gold.* కోరా బంగారం *Adulterated gold.*

బండ **sub.** బండ। బండలు. A stone, in common: not applied to precious stones.

బండారం **sub.** బండారపు। బండారాలు. An estate; a property. అతని దగ్గర మహా బండారం వున్నది That man has got a very ample *estate.* అతడు మా తమ్ముడితోటి పోట్లాడినాడట, యిప్పుడు బైటికి రమ్మనుమను తన బండారం అగపరుస్తాను That man has fought with my younger brother, for which reason call him out here and I shall soon see *what* he *is made* of.

బండి **sub.** బండి। బండ్లు. A wheel; also, a cart or a conveyance. It is as often used for the *wheel,* as for the *body* of it. చకడా బండ్లు The *wheels* of a cart. రథపు బండ్లు The *wheels* of the Swamy coach or chariot used in temples. ఎద్దు బండి A bullock *cart.* గుర్రపు బండి A one-horse *carriage* or *bandy.* రెండు గుర్రాల బండి A two-horse *bandy* or *carriage.*

బంతి **sub.** బంతి। బంతులు. A ball. బంతి ఆడడం To play at *ball.* That played with by the Indians is stuffed with piece of gunny or hemp and covered with thin leather. బంతి చెట్టు is the name of a *bush* that yields a flower like the *stock.* పూల బంతి A *bunch* of flowers. ఎద్ల బంతి is the name given to *strings* of bullocks, employed to thrash the grain.

బందివాను **sub.** బందివాను। బందివానులు. A prisoner.

బందు **sub.** బందు। బందులు. A hinge. తలుపు బందులు. The *hinges* of a door. పెట్టె బందులు The *hinges* of a box. బందు is the

name of a large ravenous bird, commonly called the *adjutant*.

బంధువుడు ***sub.*** బంధువుడి। బంధువులు. A relation or connection by alliance. బంధువురాలు A female *connection* or *relation*. యీవేళ పండుగ గనక మా బంధువులు అంతా మా యింటికి వచ్చినారు This being a feast day, the whole of my *relations* are come to my house. బంధుత్వం Relationship.

బ్రతకడం ***v. a.*** బ్రతుకుతూ। బ్రతికి. To exist; to live; to subsist. యీ రోగంలో అతను బ్రతకడం మహా కష్టం It will go hard with him to *survive* this illness.

బ్రతుకు ***sub.*** బ్రతుకు। బ్రతుకులు. A living; existence; support. చావు బ్రతుకులు దేవుని ఆధీనం *Existence* and death are in the power of God.

బ్రహ్మదేవుడు ***sub.*** బ్రహ్మదేవుని। బ్రహ్మదేవులు. The name given to one of the deities of the Hindoos, understood by them to possess the creative power.

బరకడం ***v. a.*** బరుకుతూ। బరికి. To scratch. గోకర్నుబరకడం To scratch himself.

బరతరఫు ***sub.*** బరతరఫు। బరతరఫులు. Dismissal; discharge from service. బరతరఫు చెయ్యడం To *dismiss*. కుంఫిణీ నౌకర్లను నానా మందిని బరతరఫు చేశినారు They have *discharged* a great many people from the Company's service.

బరమా ***sub.*** బరమా। బరమాలు. An auger. This differs from the European tool in having a bow to turn it by, the string of which is twisted twice round the *bit* of the *auger*, the bow being held and moved with one hand and the auger directed with the other hand.

బరాతం ***sub.*** బరాతపు। బరాతాలు. A revenue term signifying *an order* for *money*. ఫూరిమీది బరాతం *An order* for *money* on a village. బరాతం వ్రాయడం To write *an order* for *money*.

బడి ***sub.*** బడి। బడ్లు. A school. చిన్నవాళ్ళు బడిలోకి వెళ్ళినారు The

boys have all gone to *school.* బరి పెద్ద The head boy of the *school.* It is the custom in the Indian schools, when one boy becomes perfect in his lessons, to make him repeat them and teach them to the other boys. బరి also means a *person's side;* also, a *boundary* or *line* of *distinction.* బరి also, means a *naked* or *bare back.* బరి గుర్రం A horse, *without covering.* బరివళ్ళు The body *bared.* బడి Item.

బరిడెపురుగు *sub.* బరిడెపురుగు, బరిడెపురుగులు. The name of the nauseous insect, commonly termed *cock'roach.* బరిగొపురుగు Item.

బరిశె *sub.* బరిశె, బరిశెలు. The name of a spear, generally used for state, slender and terminating in a grooved head and thin point, made of one piece of tempered iron, ornamented with tassels. బరిసె Item.

బరువు *sub.* బరువు, బరువులు. A load; a weight; a burden. బరువు మొయ్యడం To carry a *load.* ఒంటెపిట్టలు గొప్ప బరువు మోస్తవి The camels carry a great *weight.*

బల్ల *sub.* బల్ల, బల్లలు. A plank; a board; a table. మేజా బల్ల A *table,* partly derived from the Hindustani. ఆ బల్లమీది వస్తువులు తీసుకొని రా Bring me the things from that *table.* బల్ల సొరుగు A *table drawer.* కడుపులో బల్ల is the name given to the *pressure* in the *stomach,* from extreme costiveness.

బలపం *sub.* బలపము, బలపాలు. The name of the stone with which the Indian boys write on their tablets, which are black, the mark made by this stone becoming white.

బలం *sub.* బలము, బలాలు. Strength; might; force; hence, it also means, an army. అందరికంటె అతనికి బలం యెక్కువ His *strength* is superior to that of all the others. పగవాళ్ళ దండు వస్తుందిగాని మనకు బలం యెక్కువవున్నది గనక త్వరగా కొట్టి వెయ్య వచ్చును The enemy's *army* is coming, but, as we have a superior force, they must soon be beaten back. బలంగా *Stoutly; vigorously.* బలమైన *Stout; hearty; valiant.*

చదరంగపు బలం *Chess-men.*

బలవంతం **sub.** బలవంతపు। బలవంతాలు. Constraint; force; compulsion; oppression. బలవంతం చెయ్యడం To *oppress;* to *constrain.* నన్ను వూరికే రమ్మనుమని బలవంతం చేసినాడు He sent to call me away in a vexatious manner and greatly *oppressed me.*

బలహీనం **sub.** బలహీనపు। బలహీనాలు. Weakness; want of strength. బలహీనపు మనిషి A *weak* man.

బలి **sub.** బలి। బలులు. A sacrifice; an offering. These are of various kinds, some of grain and some of meat, all practised according to the Hindoo rites. యీ వూరి గ్రామ దేవతకు బలి నిమిత్తమై నాలుగు గొర్రెలను తీసుకుని వచ్చినారు They have brought four sheep, as a *sacrifice* to the idol of this village. బలి యివ్వడం To perform a *sacrifice.*

బల్లి **sub.** బల్లి। బల్లులు. A lizard. మాల బల్లి The pariah *lizard.* This is a distinction or nick-name given to such lizards as are uncommonly black.

బలియడం **v. a.** బలుస్తా। బలిసి. To strengthen; to get stout; to fatten. అతనికి తిండిపుష్టి బాగా వున్నందున మహా బలిసినాడు He has *grown* very *fat* and *stout* from extraordinary good living.

బలువు **adj.** Heavy; weighty. బలువుపల్లకీ A *heavy* palanquin.

బల్లెం **sub.** బల్లెపు। బల్లెములు or బల్లాలు. A spear. పంది బల్లెం A hog-*spear.* బల్లెంతో పొడవడం To strike with a *spear.* This kind of spear has a head or blade, sometimes a foot and a half in length and six or seven inches in breadth, extremely sharp. It is held firmly by the shaft, when the beast is struck and not delivered.

బస **sub.** బస। బసలు. Temporary lodging; not in your own house. బస యిల్లు The house in which you *lodge.* బస చెయ్యడం or చేసుకోవడం To *lodge.* బస కుదర్చడం To furnish *lodgings.* అద్దె బస A let or hired *lodgings.* ఆ వూరిలో వక కోమటి అద్దె బస

కుదిర్చినాడు గనక అక్కడనే దిగినాను There being *hired lodgings* furnished at a banian's in that village, I took up my *lodging* there.

బస్తా ***sub.*** బస్తా। బస్తాలు. A bale. బస్తాలు కట్టడం To *bale* goods. This is a term used in the Commercial Department.

బస్తీ ***sub.*** బస్తీ। బస్తీలు. The name for any large populous town. ఆ పట్నము మునుపు పాడుగావున్నది గాని యిప్పుడు బస్తీ అయినది That *town* was lately in a ruinous state, but is now become a *populus city.*

బహానా ***sub.*** బహానా। బహానాలు. Pretence.

బహు *adj.* Many; much; a great number. బహుమంది A *great number* of people. బహు మూత్రం A *diabetes.* బహు సంతోషం *Much* pleasure. బహుమానం A *present.* బహు వచనం The *Plural Number* in Grammar.

బహుళం ***sub.*** బహుళపు। బహుళాలు. The decrease of the moon. A term given to the last fifteen days of the Telugu month, considered the period when the *moon* is in its *decrease.*

బా

బాకా ***sub.*** బాకా। బాకాలు. A large trumpet, such as they use at feasts, consequently, sufficiently harsh and noisy.

బాకీ ***sub.*** బాకీ। బాకీలు. Balance due or debt. బాకీ వుండడం To owe or be in debt. అతను నాకు శానా రూపాయీలు బాకీ వున్నాడు He *owes* me a large sum of money. బాకీదారుడు A ***debtor.*** బాకీ తీరడం A *debt* or ***balance*** to clear itself. బాకీ తీర్చడం To clear a *debt.*

బాకు ***sub.*** బాకు। బాకులు. A dagger or what is generally called *creese.* The *baakoo* has a curved and fluted blade and makes an uneven and therefore the more fatal wound.

బాగా *adv.* Healthy; prosperously; properly. అతను బాగా వున్నాడు He is *well.* యీమాట నాకు బాగా తెలిసినదికాదు I do not *properly* comprehend this word. అతని పని బాగా జరుగుతూ వున్నది His affairs are *getting on very well.*

బాగు *adv.* Well; properly; rightly. ఆలాగుచేస్తే బాగు If you do so, *well and good.* బాగు వోగులు *Good* and *bad.* బాగు చెయ్యడం To *make right*; to *repair.* యిల్లు బాగుచెయ్యడం To *repair* a house or *set* it to *rights.* మేజాబల్ల కాలు విరిగిపోయినందున బాగు చెయ్యడానకు పంపించినాను The leg of the table being broke. I have sent it to be *repaired.* మహా బాగు *Very well.* మహా బాగు, అట్లాగు చేస్తాను *Very well,* I will do so.

బాజా *sub.* బాజా, బాజాలు. Music or musical performance. బాజాగీజా The general term for the *music* brought to nautches or to feasts. బాజా వాయించడం To *perform* on *musical instruments.*

బాజారు *sub.* బాజారు, బాజార్లు. A market; better known by the name of *bazaar.* బాజారు ఖబరు *Bazaar* news. This is supposed synonymous with fabricated rumour or false report or the lie of the day.

బాడిగె *sub.* బాడిగె, బాడిగెలు. A rent. vide అద్దె.

బాడితె *sub.* బాడితె, బాడితెలు. An axe. The proper word is బాడిసె.

బాణం *sub.* బాణపు, బాణాలు. An arrow. బాణా కర్ర means a heavy *bar* or *stick* of wood, used to exercise the arms by the Indians.

బాణసంచా *sub.* బాణసంచా, బాణసంచాలు. A firework, the different kinds of which have each their particular name.

బాతిసీ *sub.* బాతిసీ, బాతిసీలు. A spy. అతను పట్నములో సంగతులు తనకు తెలుస్తూ వుండేగలందులకు బాతిసీలను వుంచినాడు He has placed *spies* in the town, to get information of what is happening there.

బాదడం *v. a.* బాదుతూ। బాది. To flog; to beat; to chastise. చాకలవాడు బండమీద బట్టలు బాదుతున్నాడు The washerman beats the clothes on a stone. పిల్లను బాదడం To chastise a child.

బాదంకాయ ***sub.*** బాదంకాయ। బాదంకాయలు. An almond.

బాన ***sub.*** బాన। బానలు. This is a large thick earthen pot of an oval shape, in which washermen parboil the clothes they have to wash. These pots are fixed on country cots, to float travellers across small rivers, during the rainy season.

బానిస ***sub.*** బానిస। బానిసలు. A female slave.

బాబతు ***adj.*** Respecting; regarding. లెక్క బాపతు ***Regarding*** an account.

బాబు ***sub.*** బాబు। బాబులు. Father. This term is used in the same way as అయ్య to imply respect or by way of address to a superior, in the course of conversation. అవును బాబు Yes, sir or yes, father. లేదు బాబు Not so, sir. vide తండ్రి or అయ్య.

బ్రాహ్మణుడు ***sub.*** బ్రాహ్మణుని। బ్రాహ్మణులు. A Brahmin.

బార ***sub.*** బార। బారలు. Generally called *fathom.* It is considered a measurement of six feet or the full extent of the stretched out arms. అతనితోట యాభైబారల పొడుగూ, యిరవై బారల వెడల్పూ వున్నది That man's garden is fifty ***fathoms*** long and twenty ***fathoms*** broad.

బారచాపు ***sub.*** బారచాపు। బారచాపులు. The name of what we term ***long cloth.***

బారు ***sub.*** బారు। బార్లు. A load or charge of a gun. బారు చెయ్యడం To load or charge. తుపాకులూ, ఫిరంగీలూ బారుచేసి సిద్ధముగా వుంచినారు They have ***loaded*** the musketry and cannon and have them all in readiness. చతురంగ బలాలను బారు తీర్చడం To ***prepare*** the troops or ***draw out*** the line for

action. చెట్లు బారుగా వెయ్యడం To *plant* trees in a *line* or *row*. బారు జవానులు A term applied to sepoys. బారు also means, *liberality*.

బాల్యం *sub.* బాల్యపు। బాల్యాలు. Infancy.

బావ *sub.* బావ। బావలు. A brother-in-law.

బి

బిగించడం *v. a.* బిగిస్తా। బిగించి. To cause to tighten or make fast. మంచపు నవారు బిగించడం To cause the strings of the cot *to be tightened.* ఆ మూట బిగించి కట్టు *Tighten* and *tie* that parcel: that is, let it be *bound tight.*

బిగియడం *v. a.* బిగిస్తా। బిగిసి. To tighten; to make fast; to shew pride. అతను పిలిచినకొద్ది బిగుస్తాడు If you call him ever *so* much he keeps *tight* or fast: that is, proud in contempt.

బిగ్గరా *adv.* Loud. బిగ్గరా మాట్లాడడం To speak loud; to vociferate.

బిగువు *sub.* బిగువు। బిగువులు. Tightness. బిగువుగా *Tightly* or in a *tight manner.* బిగువైన *Tight.* అంగరఖా వంటికి మహా బిగువు The jacket is extremely *tight* to the body. బిగువుగా వుండడం To be *tight;* to be *proud* or *supercilious.*

బిచ్చము *sub.* బిచ్చపు। బిచ్చాలు. Alms, got by begging. బిచ్చం యెత్తుకోవడం To *beg* or to *receive alms.* బిచ్చం పెట్టడం To *give alms.* బిచ్చపు వాడు A *beggar.* యీ వూళ్లో చానామంది బిచ్చపువాళ్లు వున్నారు This town has got a great many *beggars.*

బిడ్డ *sub.* బిడ్డ। బిడ్డలు. A child; an offspring: that is, a person's child. నా బిడ్డ My *child.* ఆవిడకు యెందరు బిడ్డలు వున్నారు? How many *children* has she got? N. B. This word బిడ్డ is only applicable *to child,* in the sense of a person's offspring and not to *child,* as referrible to age. బిడ్డ తల్లి A *mother,* whilst she gives milk.

బిడాయించడం *v. a.* బిడాయిస్తూ। బిడాయించి. To enclose. యీ వుత్తరంలో మీకు పదివేల రూపాయీల హుండీ బిడాయించి పంపించినాను I have *enclosed* and herewith transmit you a bill for ten thousand rupees.

బిడారు *sub.* బిడారు। బిడార్లు. The name given to any number of bullocks, proceeding together, loaded with grain. It is also the name given to loads of grain, when placed in heaps. బజారుకు విస్తరించి గోధుమల బిడార్లు తీసుకుని వచ్చినారు They have brought a great number of *bullock loads* of wheat to the bazaar.

బింకె *sub.* బింకె। బింకెలు. A brass pot.

బియ్యం *sub.* బియ్యపు। బియ్యాలు. Rice. సన్న బియ్యం Fine *rice.* ముతక బియ్యం Coarse *rice.* వుప్పుడు బియ్యం Cargo *rice* or boiled *rice.* పచ్చిబియ్యం Fresh or raw *rice*: that is, the *rice* produced from the crops of the season. అచ్చు బియ్యం Clean, unmixed *rice.* చే బియ్యం Half-beat *rice.* దంపుడు బియ్యం Full-beat *rice.* N.B. The former is generally kept for exportation, the other or full-beaten rice is made use of for home-consumption. పెట్టు or వాశన బియ్యం *Fine rice,* eaten with ghee and sugar. వెదురు బియ్యం A name given to the *seeds* of the bamboo, which the Indians in the jungles boil and eat in lieu of *rice.* In this manner the word బియ్యం is used for the *seeds* of other grains, capable of being eaten like *rice.*

బిరడా *sub.* బిరడా। బిరడాలు. The name of the *peg,* on which the string is tied, in a musical instrument. It is also the name of the *peg,* put into the wooden bottles, used by the Indians. Also in leather-vessels.

బిరడావళి *sub.* బిరడావళి। బిరడావళ్ళు. The name given to the *head* of a *letter,* in the style of eastern addresses, in which titles are commonly inserted. ఆ వుత్తరంలోను అతనికి వ్రాసే మర్యాద చొప్పున బిరడావళి వ్రాయి Let the *head* or *title* to

that letter contain every thing, which he is by custom entitled to.

బిరుదు *sub.* బిరుదు। బిరుదులు. A title, such as the zemindars are possessed of, as derived from ancient authorities of their Kings or from the time of the Mogul Government. బిరుదు is also the name given to those *marks* of *merit*, bestowed by Rajahs on their servants, in the shape of *Gold hand rings* and sometimes *rings* on the *leg*.

బిలమక్తా *sub.* బిలమక్తా। బిలమక్తాలు. This is a revenue term signifying a *fixed quit rent.*

బిళ్ళ *sub.* బిళ్ళ। బిళ్ళలు. The name given to the *flat tiles*, placed under the round tiles and also, for the *round tile* itself. బిళ్ళ is also a peon's *badge.* పెంకు బిళ్ళ A name given to the *round tiles* or *pantiles.* పలాస్త్రీ బిళ్ళ The *flat tile.* బంట్రోతులు వేసుకునే బిళ్ళ A *peon's badge.* They are commonly round, made of silver or brass and the name of the master or the office of the peon, written on them. బిళ్ళ means also a *bump* or *swelling*, in any part of the body.

బీ

బీటిక *sub.* బీటిక। బీటికలు. A crack. బీటిక వాయడం To *crack.* ఆ అద్దం రెండుమూడు చోట్ల బీటిక వాశినది That looking glass is *cracked*, in two or three different places.

బీడు *sub.* బీటి। బీళ్ళు. Pasture land.

బీద *adj.* Poor; needy. బీదవాడు A *poor* man. బీదరిలడం To grow *poor.* బీదతనం *Poverty.* అతను బీదతనంచాత చిక్కివున్నాడు He is quite thin in consequence of his *poverty.*

బీర *sub.* బీర। బీరలు. The name of a *plant*, that produces a *vegetable* very much used in India, of a long shape and

grooved. బీరకాయ the *beerakaye* or the sharp-angled cucumber.

బు

బుక్కా *sub.* బుక్కా। బుక్కాలు. The name given to certain *aromatic roots* of an agreeable flavour that are reduced to a *powder* of a whitish colour, which, at marriages or feasts and entertainments amongst the Indians, is thrown at each other and particularly at the nautch girls. బుక్కావాడు The *person* who *makes* and disposes of the *powder*.

బుగ్గ *sub.* బుగ్గ। బుగ్గలు. The cheek; also, a water bubble. నీటి బుగ్గ A *water bubble.* బుగ్గ means also a *body* of *water,* suddenly forced up as in the digging of a well.

బుజ్జగించడం *v. a.* బుజ్జగిస్తూ। బుజ్జగించి. To caress; to fondle; to pacify. ఆ చిన్న వాణ్ణి యేడవకుండా బుజ్జగించు *Fondle* that child and keep it from crying. ఆ ఆడది విచారంగా వున్నందున నేను బుజ్జగించి, సమ్మతిచేశినాను That woman being in great tribulation, by soothing words I *pacified* her.

బుజం *sub.* బుజపు। బుజాలు. The shoulder. ఆ బోయీలకు బుజం కలిశినది కాదు Those palanquin boys' *shoulders* do not agree.

బుట్ట *sub.* బుట్టి। బుట్టలు. Any small basket. తోటమాలి బుట్టలో పండ్లు తెచ్చినాడు The gardener has brought some fruit in a *basket.* N. B. They are small and round.

బుడ్డి *sub.* బుడ్డి। బుడ్లు. An *earthen pot* with a small mouth to it, generally used by gardeners. బుడ్డి చెంబు A *small* round *brass pot.* శిరా బుడ్డి An *ink-bottle* generally made of brass, used by the Hindoos.

బుడిబుక్కలవాడు *sub.* బుడిబుక్కలవాని। బుడిబుక్కలవాళ్ళు. A kind of *fortune-tellers,* who dress themselves fantastically and carry a small noisy drum in their hands, which is agitated

and makes a constant noise, to imitate the sound of which this word has been framed.

బుధవారం *sub.* బుధవారపు। బుధవారాలు. The day we call Wednesday.

బుద్ధి *sub.* బుద్ధి। బుద్ధులు. Sense; reflexion. యీలాగంటి పనులు చెయ్యడానికి నీకు బుద్ధిలేదా? Have you no *sense*, that you should do such an act as this? బుద్ధితప్పి నేను యీ నేరం చేశినాను I lost my *senses* and did this crime. బుద్ధిమంతుడు A *sensible* man. బుద్ధికల *Sensible; clever.* బుద్ధిలేనివాడు or బుద్ధిహీనుడు A *stupid* fellow. బుద్ధిహీనత *Stupidity.* బుద్ధిచెప్పడం To *admonish.*

బుంగ *sub.* బుంగ। బుంగలు. The name of a *basket* of a *long shape,* in which fruit is commonly transported for sale from one country to another.

బుర్ర *sub.* బుర్ర। బుర్రలు. A nut or shell. It is generally applied to the *nut* of a *fruit* such as the *cocoanut,* after the meat or inside is scooped out. కొబ్బరికాయ బుర్ర The *shell* of a *cocoanut.* సొరకాయ బుర్ర The *empty shell* of a very large species of water melon or pumpkin, which, being dried, is used in rivers when the rains swell them by people who support themselves on them and swim into the middle of the stream to seize on timbers.

బురకా *sub.* బురకా। బురకాలు. A covering. పాలకీ బురకా A palanquin *covering* or *boorka.*

బురద *sub.* బురద। బురదలు. Mud; mire. నీళ్ళు, బురదా *Mud* and water. బురద నేల *Muddy ground.*

బురుజు *sub.* బురుజు। బురుజులు. An outwork in a fort; a *bastion.*

బులాకీ *sub.* బులాకీ। బులాకీలు. An *ornament* of women, fixed by a small pin through the gristly part *of the nose,* immediately between the two nostrils.

బువ్వ *sub.* బువ్వ। బువ్వలు. Victuals. This word is proper Telugu,

but is now used only by common people or when speaking to children.

బూ

బూచి *sub.* బూచి, బూచులు. The term given to the *demon,* called upon by nurses in India to frighten children. It is meant for *the devil.*

బూజు *sub.* బూజు, బూజులు. Mildew. బూజు పట్టడం To *get mildewed.* శిరా బూజుపట్టినది The ink has *got mildewed.*

బూడిద *sub.* బూడిదె, బూడిదెలు. Ashes. కర్ర బూడిద The *ashes* of wood. అతన్ని దహనంచేశిన తరువాత అతని బూడిద కృష్ణలో కల్పినారు After burning that man's body, they mingled his *ashes* with the waters of the river Kistnah.

బూతు *sub.* బూతు, బూతులు. Abuse or bad language. అతను నన్ను బూతులు తిట్టినాడు He *abused* me by giving me *bad language.*

బూర *sub.* బూర, బూరలు. A blowing horn, which is of different sizes, some made of horn and some brass. బూర వూదడం To *blow* or *wind* a *horn.*

బె

బెణకడం *v. a.* బెణుకుతూ, బెణికి. To sprain. అతను నడుస్తూవుండగా కాలుజారి బెణికినది As he was going along, his foot slipt and got *sprained.*

బెత్త *sub.* బెత్త, బెత్తలు. The name given to the *thing measured* by the *palm,* in contradistinction from the measurement itself, which is called బెత్తెడు.

బెత్తం *sub.* బెత్తము, బెత్తాలు. A rattan, commonly used in India to inflict punishment with. The bottoms of chairs are

twisted with them. బెత్తం అల్లడం or నెయ్యడం To *rattan.* బెత్తపు చాప A *rattan* mat.

బెత్తిక *sub.* బెత్తిక। బెత్తికలు. A word applied to the *flakes* of *chunam,* which sometimes fall off a wall or ceiling.

బెత్తెడు *sub.* బెత్తెడు। బెత్తెళ్ళు. A measurement of *four fingers* or *four inches* called a *hand* or a *palm* in English.

బెదరడం *v. n.* బెదురుతూ। బెదిరి. To start ; to fear ; also applied to a person's nose suddenly bleeding. గుర్రం బెదరడం A horse to be *frightened* and *start.* అతను నామీద కోపం చేసి నందున నేను మహా బెదిరినాను He was angry with me, at which I was very much *frightened.* ముక్కు బెదరడం The *nose to bleed.*

బెదిరించడం *v. a.* బెదిరిస్తూ। బెదిరించి. To frighten ; to alarm. అతను నన్ను కొట్టుతానని బెదిరించినాడు He *frightened* me by saying he would beat me.

బెదురు *sub.* బెదురు। బెదుళ్లు. Fear ; alarm. ఆ గుర్రముకు మహా బెదురు వున్నది That horse seems to be under great *alarm.*

బెల్లం *sub.* బెల్లపు। బెల్లాలు. The name for a coarse kind of sugar manufactured in India, almost black, very clammy and little better than molasses brought to a state of consistence. It is commonly known by the name of *jaggery.*

బే

బేడ *sub.* బేడ। బేడలు. Is a term in *money,* meaning *one eighth* or the *half* of a *quarter,* calculated by the rate at which the pagoda or rupee exchanges in the bazaar. బేడ డబులు *One eighth,* in dubs. బేడ also means, a description of *gold beads,* worn in women's necklaces.

బేరం *sub.* బేరపు। బేరాలు. A cheapening ; a lessening of the price. బేరం చెయ్యడం To *cheapen ;* to *bid* for a thing. ఆ దొడ్డుకు

అతను పదిరూపాయీలు చెప్పితే నేను యెన్మిది రూపాయీలకు బేరంచేశి పుచ్చుకున్నాను That man having asked ten rupees for his bullock, I *cheapened* him down and only gave him eight.

బేరీజు **sub.** బేరీజు। బేరీజులు. A revenue term, signifying the ***total*** of an account. It is also understood for the ***amount*** of *revenue* in a district. లెక్క బేరీజు *Total* of an account. తాలూకా బేరీజు The *total revenue* of a district.

బేసరి **sub.** బేసరి। బేసర్లు. The name of a *gold ornament* in the shape of a broach worn by women in India, fixed on the right side of the nose and kept close to the flesh, generally in the resemblance of a flower.

బై

బైట *adv.* Out; outside. బైట వెళ్ళడం or బైటికి వెళ్ళడం To go *outside*. నీవు బైట వుండు, నేను యిక్కడ వుంటాను You stay *outside*, whilst I remain here.

బైరాగి **sub.** బైరాగి। బైరాగులు. A *byraggy*: a term given to a religious association of mendicants of the Hindoo persuasion whose principal residence is at *Benares* or *Kasi*, from whence they emerge into every part of India, in various garbs or rather without a garb, as most of them appear nearly in a state of nature.

బైరి **sub.** బైరి। బైరులు. The name of a large hawk, very fierce and trained to fly at very large birds, but particularly at the ***heron***. They ***rake*** their game or prey.

బైలు **sub.** బైటి। బైళ్ళు. The name of any open place, outside of a town. బైటి వైపు *Outside*. బైటి యిల్లు A house ***outside***.

బొ

బొక్క *sub.* బొక్క, బొక్కలు. A hole. బొక్క చెయ్యడం To *make a hole.* బొక్క తవ్వడం To *dig* a *hole* or to *burrow.* బొక్క పూడ్చడం To *fill up* a *hole.*

బొక్కడం *v. a.* బొక్కుతాను, బొక్కి. To gorge; to swallow without chewing; to gulp.

బొక్కెన *sub.* బొక్కెన, బొక్కెనలు. The name of the *water buckets* used in India, to draw water up from deep wells by means of bullocks. They are made of leather, brass or iron.

బొగ్గు *sub.* బొగ్గు, బొగ్గులు. Charcoal.

బొచ్చు *sub.* బొచ్చు, బొచ్చులు. Hairiness; wool. అతనికి ఒంటినిండా మహా బొచ్చు వున్నది That man's body is very *hairy.* గొంగళ్ళు గొర్రెబొచ్చుతో చేస్తారు *Blankets* are made of the wool of sheep.

బొజ్జ *sub.* బొజ్జ, బొజ్జలు. A big belly or pot-belly. బొజ్జ కలవాడు A *pot-bellied* man.

బొటనవేలు *sub.* బొటనవేలి, బొటనవేళ్ళు. The thumb. This word is also written బొటమన వేలు.

బొటిమె *sub.* బొటిమె, బొటిమెలు. A pimple. vide చమట కాయ. మొటిమ Item.

బొట్టు *sub.* బొట్టు, బొట్లు. The name of the *mark* on the *fore-heads* of the Hindoos. Some have them punctured into the flesh with a needle and an infusion applied, which leaves a dark green mark. That in men is long, up the fore-head from betwixt the eyebrows, that of women, a small dot as big as a pea exactly between the eyebrows. బొట్టు is also the name of the *coloured marks,* some red, some yellow or brown, daily painted on the fore-head by

Hindoos. నీళ్ళ బొట్టు A *drop of water*. తాళి బొట్టు means the *necklace*, commonly of gold, put round the bride's neck at *marriages*, as we put on a ring, at our marriages, on the finger.

బొడ్డు *sub*. బొడ్డు। బొడ్లు. The navel.

బొత్తిగా *adv*. Entirely; completely. అతను యీ సంగతి బొత్తిగా ఎఱుగడు He is *entirely* ignorant of this circumstance.

బొది *sub*. బొది। బొదులు. The name of the *places* in a *river* or *creek*, dug out of the bank, where country vessels are fastened and get repaired, in the manner of a *dock*.

బొంకడం *v. n.* బొంకుతూ। బొంకి. To speak false; to deceive; to pervert the truth. అతను అక్కడికి వెళ్ళిన్ని వెళ్ళలేదని బొంకినాడు Although he was known to have gone there, he *falsely maintained* that he had not.

బొంకు *sub*. బొంకు। బొంకులు. A falsity. vide అబద్ధం.

బొంగరం *sub*. బొంగరపు। బొంగరాలు. A top, much the same as those used in our schools in England.

బొంగు *sub*. బొంగు। బొంగులు. The general name given to the *long thick bamboos*, cut in the hills and brought to towns for sale, to serve for tent poles or for palanquins or roofs of houses. పాలకీ బొంగు A palanquin *bamboo*. డేరా బొంగు A tent *bamboo*. వెదురు బొంగు A bamboo *pole*. బొంగు పోవడం To be *hoarse*, used in a figurative sense.

బొండ *sub*. బొండ। బొండలు. On apprehending a thief, his hands are put into *pieces* of *wood* tied down upon them, which they call a *bonda*. The Indians had also the practice of fixing the feet in *wood*, in the manner of our stocks, which they also call *bonda*.

బొంత *sub*. బొంత। బొంతలు. The name of the *quilted jackets* worn by the Hindoos in rainy and cold weather; also, the name of the jackets made of broad cloth. సాంయూల

బొంతలు Sepoys' *jackets*. బొంత అరటికాయ A *plantain* of a *long shape*.

బొంది **sub.** బొంది। బొందులు. The body. vide శరీరం.

బొబ్బ **sub.** బొబ్బ। బొబ్బలు. A noise or disturbance, as applied to loud words. బొబ్బ is also the name of a *blister*. బొబ్బలు పెట్టడం To *make a noise; to raise the voice*. బొబ్బ లేచడం A *blister* to *rise*.

బొమ్మ **sub.** బొమ్మ। బొమ్మలు. An image, such as are made by the *moochy* people, as *toys*. బొమ్మ is also a *picture*, in which figures constitute the subject.

బొమికె **sub.** బొమికె। బొమికెలు. A bone. vide ఎముక.

బొఱ్ఱ **sub.** బొఱ్ఱ। బొఱ్ఱలు. Pot-belly. vide బొజ్జ.

బొరిగె **sub.** బొరిగె। బొరిగెలు. A hoe, used for cutting grass for horses in India. vide కోల.

బొల్లి **sub.** బొల్లి। బొల్లులు. The leprosy. The appearances of this disorder are not unfrequent in India, but with little other consequence than that of disfiguring the person diseased.

బో

బోగంది **sub.** బోగందాని। బోగంవాళ్ళు. A dancing woman. Properly speaking, a woman of pleasure, from the Sanskrit word భోగం signifying *pleasure*. బోగం వాడు A *dancing man*. బోగంవాళ్ళు యీరాత్రి ఆడడానికి వస్తారు The *dancing girls* are coming to dance to night.

బోడి **sub.** బోడి। బోళ్లు. Baldness. బోడితల A *naked head* or *when bare*, after the hair has been shaved off.

బోధ **sub.** బోధ। బోధలు. Intelligence; communication. బోధ పడడం or కావడం To be *represented*; to be *communicated* or *made intelligible*. మీరు చెప్పిన సంగతి యిప్పట్లా నాకు బోధ

పడ్డది All the *circumstances* which you have stated, I *understand*: that is, they have become *intelligible* to me. బోధపరచడం or చెయ్యడం To *represent; to render intelligent.* అతను చేసినపని మంచిదికాదని నానావిధాల బోధ పరిచినాను I *stated* to him in a variety of ways, how bad his conduct had been.

బోను *sub.* బోను। బోనులు. A rat-trap or one in which the *bandicoot* (as we term it) is commonly caught. పెద్ద బోను A large *trap,* which is sometimes used for catching tigers. బోను వుంచడం To *set* a *trap.* బోనులో పడడం To be *caught* in a *trap.* నిన్నటిరాత్రి వక పెద్దయెలుక బోనులో పడ్డది Last night, a very large rat was *caught* in the *trap.*

బోయీ *sub.* బోయీ। బోయీలు. A *boey,* commonly called a *palanquin boy.*

బోర్లపడడం *v. a.* బోర్లపడుతూ। బోర్లపడి. To turn over. అతను మంచం మీదను బోర్లపడి నిద్ర పోయినాడు He *turned over* in his bed and fell fast asleep.

బోర్లించడం *v. a.* బోర్లిస్తూ। బోర్లించి. To turn down or to turn over. ఆ గిన్నె బోర్లించు *Turn* that cup *over.*

బోసి *adj.* Toothless. బోసివాడు A *toothless* man.

భ

భగవంతుడు *sub.* భగవంతుని. (No plural.) The name given to the *supreme being,* who, according to the Hindoos, is comprehended in the three divine powers called ***Brahma, Siva*** and ***Vishnu.***

భత్యం ***sub.*** **భత్యపు। భత్యాలు. Generally known by the name of *batta* in India. It is an *allowance* granted to troops above their stated pay, when employed on service. భత్యం is also the name for *allowance* given to persons or**

coolies, to defray *expenses* likely to be incurred on extraordinary occasions.

భద్రం **sub.** భద్రపు; భద్రాలు. Carefulness; attention. భద్రం చెయ్యడం To *take care*; to be *attentive*. vide జాగ్రత.

భంగం **sub.** భంగపు; భంగాలు. Deceit. భంగ పడడం To be *deceived*. అతను అబద్ధాలు చెప్పినందుచాత నేను భంగపడ్డాను I was *deceived* by the falsehood which he told me. భంగపర్చడం To *deceive*.

భంగించడం **v. a.** భంగిస్తూ; భంగించి. To deceive. అతను యీ పనిలో నన్ను భంగించినాడు He has *deceived* me in this business.

భయం **sub.** భయపు; భయాలు. Fear; alarm; dread. భయపడడం To be *afraid*; to *fear*. భయపెట్టడం To *terrify*; to *frighten*. నేను అక్కడికి వెళ్ళను, నాకు మహా భయంగా వుంటుంది I will not go there, I am too much *afraid*. భయంకరం *Dreadfulness; frightfulness; terribleness.* భయంకరమైన *Dreadful*; *frightful*. భయంకరంగా *Frightfully* or *frightful-like*. నాకు చీకట్లో వెళ్ళడం మహా భయంకరంగా వుంటుంది To me, going in the dark has something *frightful* in it.

భరతపిట్ట **sub.** భరత పిట్ట; భరత పిట్టలు. A species of degenerate *larks* that never rise, nor have they any compass or variety of note. The proper word is బరతు పిట్ట.

భర్తి **sub.** భర్తి; భర్తిలు. Fullness. vide నిండా.

భరిణె **sub.** భరిణె; భరిణెలు. The name of a small *round case* or *box* generally kept by women for holding any small trinkets and jewellery. Properly బరిణె.

భా

భాగం **sub.** భాగపు; భాగాలు. A share; a portion. vide పాలు.

భాగ్యం **sub.** భాగ్యపు; భాగ్యాలు. Riches; wealth; fortune. భాగ్యవంతుడు A *rich man*; a man of a *large fortune*.

భాగవతం **sub.** భాగవతపు; భాగవతాలు. This is the title of a

Sanskrit book, translated into Telugu *paddiums*, containing a history of *Lord Sri Krishna*. Out of this book various religious events are extracted, which are framed into the subjects of so many theatrical representations. The goldsmiths and brahmins and *jungom* people and a few dancing people act these plays. They are performed with dancing, recitative songs and music and are the favourite amusement of all ranks of people in India. They are acted only by men, unless where dancing women can be got, sufficiently instructed.

భాగవతుడు ***sub.*** భాగవతుడి। భాగవతులు. A performer of plays. భాగవతుల మేళం A set of *theatrical performers*.

భాగారం ***sub.*** భాగారపు। భాగారాలు. Subtraction in arithmetic. భాగారించడం To *subtract*. ఆ లెక్క పద్దు భాగారించి చెప్పు Make a *subtraction* from the item of that account and tell me what is the remainder. ఆరింట్లో నాలుగు భాగారిస్తే రెండు వుంటవి If you *subtract* four from six, two will remain.

భాట ***sub.*** భాటు। భాటలు. A road. భాటసార్లు A *traveller*. vide దారి. This word should be written బాట.

భాద్రపదం ***sub.*** భాద్రపదపు। భాద్రపదాలు. One of the Telugu months, nearly answering to *September*.

భార్య ***sub.*** భార్య। భార్యలు. A wife. vide పెళ్లాము.

భావ ***sub.*** భావ। భావలు. A brother-in-law. Properly బావ.

భావి ***sub.*** భావి। భావులు. A well. The proper word is బావి.

భాష ***sub.*** భాష। భాషలు. The Sanskrit for *language*. తెనుగుభాష The Telugu language. భాష also means a provincial dialect and is also applied to a sort of by-speech, adopted by several castes or associations in India, to make their words understood only amongst themselves. These modes of speech are named సాభాష or పుల్లభాష or కాభాష and so on. The words *sa*, *poolla* and *kaa* are added to

each syllable, when they speak, in order to obscure the sound. The banians, silversmiths and some other meaner castes than these, have a distinct mode of speech amongst them called by the name of each trade, such as కంసాల భాష The Goldsmith's *speech.* కోమటి భాష The banian's *speech.*

భూ

భూకంపం *sub.* భూకంపపు। భూకంపాలు. An earthquake. భూకంపం చాత ఆ వూళ్లో శానా యిళ్ళు బోర్లపడ్డవి A number of houses have tumbled down due to the *earthquake* in that village.

భూమి *sub.* భూమి। భూములు. The ground. భూమిదున్నడం To cultivate the *ground.* రాతి భూమి Stony *ground.* చవటి భూమి Rank or salt *ground.* పల్లపు భూమి Low *ground.* మెరకభూమి High *ground.* భూమి also means the *whole earth* or the *universe.* యీలాగంటి మనిషిని భూమిలో యెక్కడా చూడలేదు I never saw such a fellow as this in all the *universe.*

